తిరుపతి వేంకట కవులు

పాండవోద్యోగము

కాకినాడ, 1927.

Record no. 29

Tirupati Vēṅkaṭa Kavulu

Pāṇḍavōdyōgamu

Kākināḍa, 1927.

Record no. 29

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

తిరుపతి వేంకట కవులు

పాండవోద్యోగము / శ్రీ తిరుపతి వేంకటేశ్వరులు. - 2 . కూర్పు. - కాకినాడ: కమలా ముద్రాక్షరశాల, 1927.

(1) iii, (1), 87, (1) p. : ports. ;20 cm.

Record no. 29

Tirupati Vēṅkaṭa Kavulu

Pāṇḍavōdyōgamu / Śrī Tirupati Vēṅkaṭēśvarulu. - 2 . kūrpu. - Kākināḍa: Kamalā Mudrākṣaraśāla, 1927.

iii, (1), 87 p., (1) leaf of plates 20 cm.

Record no. 29

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

Pandavodyogam.

A TELUGU DRAMA.

TIRUPATI VENKATESWARA KAVULU.

Satavadhanees, &c., &c.,

Price Rs. 1 - 0 - 0.

శ్రీమత్పరదేవతాయైనమః.



పాండవోద్యోగము.


శ్రీతిరుపతివేంకటేశ్వరులచే
రచియింపఁబడి



సి. హెచ్. కైలాసరావు బ్రదర్స్ వారి
కమలాముద్రాక్షరశాలయందు ముద్రింపించి
ప్రచురింపఁబడియె.

రెండవకూర్పు 1,000 దీనివెల రు 1-0-0.

కాకినాడ, 1927.



తిరుపతి వేంకటేశ్వరులు

శతావధానులు.

ఉపోద్ఘాతము.

ఈనాటకమునఁ జర్చింపవలసిన ముఖ్యాంశములన్నియు వెనుకటి ముద్రణపుఁ బీఠికయందే విపులముగాఁ జర్చింపఁబడినవి. కావున నిపుడు చర్చింపవలసిన విశేషములు లేవు. వెనుకటి ముద్రణమునందలి ప్రమాదములలోఁ జాలవఱకీ క్రింద [illegible] చూపుచున్నాఁడను. అన్నింటి, దాటు, బంధు, కలత్ర, గోడ, పోటిక్కా, నాటు, నేత, పదఁపడి, ఎల్లరకుంభువి, లోనగు పదములయందలి స్వల్పలోపములును, ఏతత్సజాతీయములగు లోపములును జదువరులే సవరించుకొనఁ బ్రార్థితులు.

చెళ్లపిళ్ల వేఙ్కటశాస్త్రి,

శతావధాని.

ఉపోద్ఘాతము

చదువరులారా !

ఈయుద్యోగనాటకము విజయమునుండి వెడలించినదనియు నిందలి 1, 5, 6 అంకములు పునస్సృష్టియనియు 8 అంకములు వెనుకటికన్నఁ గొన్ని యావశ్యకములను జేర్చికొన్నవనియు నన్ని నాటకములఁదుంబలెఁ దగుపాటిమార్పులే తప్ప నిందేకపత్నీవ్రతులు బహుపత్నీవ్రతులుగను వీరు వారుగను మార్చిన నూతనాంశములు లేవనియును దామే గుఱుతింపఁగలరు. అభిమన్యుని వివాహానంతర గాథనెత్తుకొని ప్రథమ దినయుద్ధ ప్రారంభమువఱ కిందు భారతోద్యోగ మిముడ్పఁబడినదనుట, పేరువల్లనే తెలియనగు. యుద్ధప్రారంభతిథి నిర్ణయ విషయమును గూర్చి విజయపీఠికలో విస్తరించి చర్చించి యున్నారము, తుదకు నమావాస్యాపక్షమును ఖండించి దశమీపక్షము సిద్ధాంతీకరించియుంటిమి. కాని మరల దశమీపక్షమునకు నొకింత బాధించు నంశములు నేఁటికి రెండుమాత్రము కనుపట్టుచున్నవి.

శ్లో॥ సప్తమా చ్చాపి దివ సా, దమావాస్యా భవిష్యతి,
సంగ్రామో యుజ్యతాం తస్యాం, తా మహు శ్శక్రదైవతాం

పై సంగతి యమావాస్యవారి కుపకరింపకున్నను మాకపకృతి నొనరించుటకు సిద్ధముగనున్నది. ఉండుగాక యీవిరోధమిట్లు వారించుకోఁదగు నేమో యోజింపుఁడు, ఇది భారతసంశయము. దీని నల్పబుద్ధు లగుమాబోటు లొకరిద్దఱుమాత్రమే నిర్ణయింప నశక్తులనుట స్వభావోక్తి, కాన మీ రెల్లరును సహాయులై తోఁచిన యంశములను దెలుపఁబ్రార్థితులు, శ్రీకృష్ణుఁడు కర్ణునితో "నేఁక సుమారువారముదినములలో యుద్ధ" మనియు "నాఁడమావాస్య"యనియుఁ జెప్పినది ధ్రువమే కాని నాఁడదిజరుగలేదనుకోఁ గూడదా! "అనుకొనుట కాధారమున్నదా!" యనిన విజయపీఠికలో నమావాస్యకుంగల బాధకములన్నియు నాధారములేయని వేఱుగఁ జెప్పవలయునా ! మఱియు నికఁ రెండవ యంశము.

శ్లో॥ తతస్తే సుమహాత్మానో, న్యవసన్ పాండునందనాః
శౌచం నిర్వర్తయిష్యంతో, మాసమాత్రం బహిః పురాత్
వ్యా॥ అంత్యాదిశేప్రాప్తస్యాఽశౌచస్యద్వాదశాహేనని ర్వృత్తిరితి, అతః
ఛద్మయుద్ధదోషనిర్హరణేన మాసమాత్రం శౌచసంపాదనోక్తిర్యుజ్యతే,

ఇది యుభయపక్షములకును అంతోయింతో బాధకముగనే యున్నది ఇట వ్యాఖ్యానము న్యాయముగాలేదు, వ్యాఖ్యాతరీతి విజయపీఠికలోఁ దెల్పియేయుంటిమి అల్పబుద్ధుల మగుమన మీమహాభారత సంశయములను నిర్ణయింప నేనేరమో

లేక భ్రాంతిపురుష ధర్మమని సర్వజ్ఞులగు శ్రీశంకరాదులెల్లరును నొప్పి దాని నవస్థాంతరములయందుం దార్త్త్యయందుఁగూడ సమ్మతించి యుంటచే "వ్యాసోనారాయణోహరిః" అను శ్రీకృష్ణద్వైపాయనులుగూడ నిందుల కించుక యవకాశ మొసఁగి భ్రాంతిసత్త నంగీకరించుట సూచించిరో! లేక యిటీవలి నవనాగరికు లనుకొను నట్లీభారతామ్నాయము బహుకర్తృకమో! కాక యిందుఁ బ్రక్షిప్తములే కలవో నిర్ణయించుట కడుదుస్తరమైయున్నను నిందు మొదటి సంగతియే యుక్తమను కొనినచోఁ గడు సుచితము. "తద్వ్యక్తమత్వవయం" అను మురారి వచనమేమనకు శరణమగుఁ గాక. సంస్కృతాంధ్రభారతములకు భేదము గల్గుటకుహేతువు నన్నయ్యభట్టు, దీనిరచనలో నారాయణభట్టుసహాయ మపేక్షించి యుంటచేతను నారాయణభట్టు కర్ణాటభాషాభిజ్ఞుఁడగుటచేతను నాభాషయందలి పూర్వుల నిందుఁ జేర్పించెనని తోఁచుచున్నది. కథాకల్పనలు కన్నడ గ్రంథములలో విశేషించి యుండును. ఆపూర్వులు ద్రౌపదీస్వయంవరాది ఘట్టముల నున్నట్లు విజయపీఠిక తెల్పును. దానికేమి భిన్నకర్తృకగ్రంథములు భిన్నాభిప్రాయములు గలవగుఁగాక, ఏకకర్తృకమని మనపూర్వు లనుకొనుచున్న సంస్కృతభారతముగూడ నిట్టి విరోధములకుఁ దావీయ గలయునా! చూడుఁడు.

ధృతరాష్ట్ర ఉవాచ॥ రాజపుత్రైః పరివృత, స్తథామాత్యైశ్చ సంజయ!,
ఉపారోప్య రథే కర్ణం, నిర్యాతో మధుసూదనః,
కిమబ్రవీ దమేయాత్మా; రాధేయాం పరవీరహా
కాని సాంత్వాని గోవింద, స్సూతపుత్రే ప్రయుక్తవాన్
ఉద్యన్మేఘస్వనః కాలే, కృష్ణః కర్ణ మథాబ్రవీత్
మృదువా యదివా తీక్ష్ణం, తన్మమాచక్ష్వ సంజయ.

ఇట్లుండఁగదా! యుద్ధప్రారంభమునకుఁ బూర్వమే ధృతరాష్ట్రుఁడు కర్ణుఁడు పాండవుఁడను నంశము నెఱిఁగియున్న నీయంశమును కొడుకునకుఁ జెప్పి యుద్ధోద్యోగమునుండి మరల్పకుండునా! యని సంశయము బాధించుచున్నది. దీనిని ద్రోణపర్వములోని

శ్లో॥ వ్యాయుధం బాహువధీ చైవం, కర్ణః కుంత్యా వచ స్స్మరన్
ధనుషోఽగ్రేణ తం కర్ణ, స్స్వభిమృశ్య పరామృశత్.

ఈశ్లోకమును మఱికొన్ని శ్లోకములును బలపఱచుచున్నవి. ఇందులకేదో తెలుఁగు సమాధానమున్నను నది యంత తృప్తికరముకాదు. తఱచు వైకర్తన పదముచే ధృతరాష్ట్రుఁడు కర్ణుని వ్యవహరించుటగూడ నీయంశమునే బలపఱచుచున్నది. శ్రీకృష్ణుఁడు విశ్వరూప ప్రదర్శన మొనరించి తాను పరమాత్ముఁ డను

నంశమును దెల్పుటచేతనైన యుద్ధమునకు వెనుదీయని దుర్యోధనుఁడు కర్ణుని సాయము లేకున్నను యుద్ధము మానువాఁడు గాఁడని సమాధానము చెప్పికొనఁగుఁ గాని యిదిమాకేగాక లోకులకుఁగూడ నంత తృప్తికరమగు నుత్తరము కాదనుకొనియెదము. మఱియు నర్జునుని రణసాధనములు మాత్రమే దివ్యములని సుప్రసిద్ధము, మఱికొందఱివిగూడనున్నను యావత్సాధనములుగూడ దివ్యములైనట్లు వినము, అట్టిచో నభిమన్యు ప్రభృతుల రణసాధనములేకాక ద్రౌపదేయులవియుఁ దక్కిన పార్థులవియుం గూడ దివ్యములైనట్లు లీశ్లోకములు చెప్పుచున్నవి.

సౌభద్రాదీన్ ద్రౌపదేయాన్ కుమారాన్,
వహన్త్యశ్వా దేవదత్తా బృహన్తః
మాద్రీసుతం నకులం త్వాజమీఢం,
మహేంద్రదత్తా హరయో వాజిముఖ్యాః.

ఆ యీయంశములన్ జర్చించినచో మిగుల విస్తరించి వ్రాయవలసియుండునని ప్రకృతమింతతో విరమించుచున్నారము. ఏమైనను దశమీ పక్షమే యిప్పటికి బలవత్తరమని మాయభిప్రాయము.

నేటికి దైవానుగ్రహమువలనఁ బాండవవిజయమున నున్న పొరపాట్లు సాధ్యమైనంతవఱకు సవరించి ముఖ్యాంశములు చేర్చి రెండు నాటకములుగాఁ బ్రకటించితిమి మఱియును సరస్వతిలోఁ బ్రకటింపఁబడిన బాలరామాయణాదులలోఁ బ్రమాదవశమునఁ బడిన హెచ్చుతగ్గులను గూడ రెండవకూర్పున నిట్లే సవరింపవలసియున్నది, అచిరమ్మునన సవరింతుము. ఇందు సాధ్యమైనంతవఱకు ముఖ్యములగు తప్పులు శుద్ధపత్రమున దిద్దఁబడియున్నవి, స్వల్పములు పేక్షింపఁబడియె. విజయమున 'కృష్ణాజయిష్ణు' అనుపాఠము 'కృష్ణునిజిష్ణు' అని దిద్దికోఁదగు (11 వ పుట 4 వ పంక్తి) మఱియు నశ్వమేధమున "తే॥ గీ॥ వీరచిత్రాంగద విచిత్రవీర్యులకు" అనుపద్యమిట్లు మార్చి చదువఁదగు. (57 వ పుట చూడుము)

తే॥ గీ॥ వీర! వీరార్చిత! విచిత్రవీర్యునకువి, వాహ మొనరించితివి కష్టపడిజయించి
అతఁడు నేఁటికిఁబ్రత్యుపకృతిగ నిట్లు, లాచరించెను నావంటియధముకతన.

అని దిద్దఁదగు—ఇఁకఁ బ్రకృతమగు నీయుద్యోగమున—భావము, తరఫు, అనుపదము లన్యదేశ్యములైనను సమ్మతించి యౌచిత్యమునకై యపేక్షపడి ప్రయోగించినవిగా రసవిదులెఱుఁగుదురుగాక. తక్కిన లోపములు దయాళువులగు మీరే దిద్దికొనఁ బ్రార్థింపఁబడుచున్నారు.

ఇట్లు,
తిరుపతి వేంకటేశ్వరులు.

ఇందువచ్చు పాత్రలు.

1. వ అంకము.

1 సూత్రధారుఁడు
2 మారిషుఁడు
3 అర్జునుఁడు
4 దుర్యోధనుఁడు
5 శ్రీకృష్ణుఁడు

2. వ అంకము.

1 కృష్ణుఁడు
2 పంచపాండవులు
3 ద్రౌపది

3. వ అంకము.

1 వృద్ధపురోహితుఁడు
2 ద్వివేది
3 ధృతరాష్ట్రుఁడు
4 భీష్ముఁడు
5 నారదాదులు
6 శ్రీకృష్ణుఁడు
7 ద్రోణుఁడు
8 కర్ణుఁడు
9 దుర్యోధనుఁడు
10 అశ్వత్థామ
11 వికర్ణుఁడు
12 గాంధారి
13 జమదగ్ని
14 జాబాలి
15 విదురుఁడు
16 కృపాచార్యులు
17 దుశ్శాసనుఁడు
18 సాత్యకి

4. వ అంకము.

1 శ్రీకృష్ణుఁడు
2 కుంతి
3 కర్ణుఁడు

5. వ అంకము.

1 పంచపాండవులు
2 శ్రీకృష్ణుఁడు
3 ఉలూకుఁడు
4 రుక్మి
5 పురుషుఁడు
6 ఫణిహారి

6. వ అంకము.

1 కృష్ణుఁడు
2 పంచపాండవులు
3 భీష్ముఁడు
4 ద్రోణుఁడు
5 కర్ణుఁడు
6 యుయుత్సుఁడు

శ్రీమత్పరదేవతాయైనమః

—:0:—

పాండవోద్యోగము

నాటకము.

—:0:—

(నాంది)

శా. ధర్మజ్ఞుం డతిభీముఁ డర్జునయుతోద్ధాముండు పాపప్రభా
మర్దోద్భిత్తియమానమానినిజనామప్రాభవుం డాప్తశ్యా
చ్ఛశ్రీదాయకుఁడు విశ్వరూపధరుఁడుచ్చైశ్శ్రీవదాన్యుండు స
త్కర్మార్థజ్ఞుఁడు పార్థసారథి యశఃకల్యాణముల్ గూర్చుతన్.

సూత్రధారుఁడు॥ (నాంద్యంతమునఁ బ్రవేశించి) మారిషా! ఇటురమ్ము.

మారిషుఁడు॥ (ప్రవేశించి) ఇదిగో! వచ్చితి నేమి యాజ్ఞ?

సూత్ర॥ పాత్రంబుల నన్నిఁటి నాయత్తపఱిచితివి కదా?

మారి॥ చిత్తము, సర్వము సంసిద్ధముగనే యున్నది గాని మన పాత్రములయం దొక్కరుఁడు మాత్రము మన ప్రతిపక్షిపంచనకు బోఁబడి మనలను వ్యాజించి యాతిగ.

సూత్ర—(తత్తరపాటుతో) ఎవరతఁడు?

మారి—అన్యుఁడు కాఁడు. తమ మేనమామయే.

సూత్ర—(కోపముతో తనలో) ఓసీ! ప్రతిపక్షీ! ఎంతపని చేసితివి!

ఉ॥ మున్ను సుయోధనుండు నృపముఖ్యుని ధర్మజు భాగినేయుఁ గూ
డ న్నతిఁబోవుశల్యునిఁ గదంగి యుక్తితో నొకయుక్తిపన్ని తాఁ
గ్రన్ననఁ దన్నుఁ జేర్చికొనుకైవడి నాదగు మేనమామ న
త్యున్నతు నాఁచికొంటివె నతుల్ ప్రచరించి హితుం బొనర్చుచున్.

(యోజించి తలపంకించి) కానిమ్ము నీ కతండు సమయము వచ్చినప్పు డతని ల్యాయమాసుండై పుట్టతుద కవకృతియే యొనర్చునట్లు నానేర్పుకల్మిని సంఘటిం

చెదఁ గాక. (ప్రకాశము) మారిషా! అతఁడు లేకున్నను మన నాటకప్రయోగము కొఱఁతపడదు, అతనిభూమికను ధరింపఁదగువారు మఱికొందఱు గలరు. ఏమైనను అతనివంటివాఁడు సాహాయ్యముగా మనకు లభించుట దుర్లభము. పోఁగాక, గతించినదాని కేమి సేయఁ గలము? ఏకాలమున కేది యెట్లు జరుగునో యెవరికిఁ దెలియును. సర్వమును కాలమే సంఘటించుచుండును.

మారి—చిత్తము! తాము వచించినట్లు కాలము ప్రతిక్షణమునందును నేదో మార్పు గల్గించుచునే యుండును; చూడుఁడు.

ఉ॥ భీమధనంజయప్రభృతి లభీమము లయ్యెను; బువ్వపల్లవస్థ
మముఁ బాసి యుండె సహదేవనుజంబు వనంబులోన ; వ్యా
యామభరమ్మునన్ ద్రుపదజాయుత తాప్యరుఖుతంబు నిండె; సం
గ్రామదినంబులున్ వచ్చెఁ గాలజధర్మము దాటలేమి కేల్.

సూత్ర—అవును, నీవు చెప్పినవన్నియు శరత్కాలజన్యంబు లగుచున్నవి. కాలము సర్వకారణ మని యార్య లెల్లరును నేకవాక్యతగా నొప్పుకొనిన విషయము.

ఉ॥ కాలవశంబునన్ దిరుగఁగాదె! దివాకరుఁడున్ ద్విజవైరియున్,
గాలవశంబుచేతనె జగంబు జనించు, రహించు, గ్రుంగు; నీ
కాలమె కల్మిలేములకుఁ గారణ; మెన్నిటు లెన్ని చూచినన్
గాలము దాటువాఁ డిల నొకండును లేఁడు కుశీలవాగ్రణీ.

కానిమ్ము "గతం న శోచామి కృతం స్మరామి" కావునఁ బ్రకృత మనుసరింపుదము. (యోజించి) నేఁడు సామాజికులం దన్మపత్తమునకుఁ బోయినను మనము ప్రయోగింపవలసిన నాటకము పాండవోద్యోగ మని తనవర్తనచే సూచించి యున్నాఁడు. కాని యీనాటక చక్రమును ద్రిప్పగలవాఁడు నా బావమఱఁది మురళీదాసు. అతనిని నీవు పోయి వెంటఁబెట్టుకొని రమ్ము. నే నింతలో నీనాటకకర్తలగు తిరుపతివేంకటేశ్వరులగురువగు శ్రీచర్ల బ్రహ్మ పండితాఖండలుని సంస్మరించి తత్ప్రసాదంబు వడసి వచ్చెదను.

మారి—చిత్తము (నిష్క్రమించును.)

సూత్ర.—(అంజలి ఘటించి)

శా॥ కాశీపండితుఁడై కృపాళుఁడయి ప్రఖ్యాతిప్రభావాఢ్యుఁడై
యాశీర్వాదముమాత్ర శిష్యులను విద్యావంతులన్ జేయువా
గ్వైశద్యమ్మునఁ బొల్చు చర్లకులజున్ బ్రహ్మయ్యశాస్త్రిన్ గళా
రాశిన్ శ్రీకడియమ్ముద్దవాసు మది నారాధింతు నశ్రాంతమున్.

(నిష్క్రమించును) (ప్రస్తావన)

(అంత నర్జునుఁడు ప్రవేశించును)

అర్జు—(తనలో)

చ॥ ద్రుపదుని పంపునన్ జనెఁ బురోహితుఁ; డాధృతరాష్ట్రమాతి బల్
కపటి వినండు సంధి చెడఁగాఁ గమకించెడిఁగాని; తప్ప దా
లవుఁ; బని సర్వమున్ గడపులావు గలండు యశోదపట్టి; యా
శ్రితజనకోటిఁ బ్రోవఁగ వహించెద సర్వము నిర్వహించెదన్.

(పరిక్రమించి యెదుటఁ జూచి)

మ॥ అదిగో! ద్వారక; యాలమంద యదిగో! నందంబుఁ గోశాలు; న
య్యదియే కోట, యదేయగడ్త; యవె రథ్యల్; వారలే యాదవుల్
యదుసింహుండు వసించు మేడ యదిగో! నాలానదంతావళా
శ్వ్యదయంబై వరమందు రాంతరతురంగోచ్చండమై పర్వెడున్.

(ప్రవేశము నటించి ఆశ్చర్యముతో) ఏమి ! యీవిచిత్రము

క॥ మనకన్న మున్నె దుర్యోధనుఁ డిటకు వచ్చెఁ గృష్ణుఁ దనవానిఁగఁ గ్రొ
న్ననఁ జేసికొని చనన్ దన, మనమందుఁ దలంపఁబోలు మందుండకటా!

వాసుదేవుండు పాండవపక్షపాతి! కాదు కాదు. ధర్మపక్షపాతి యని యెంతైన నితఁ డెఱుఁగఁడు కాఁబోలు. (నిరూపించి)

మ॥ అరవిందాక్షుఁడు శేషశాయి జగదేకారాధ్యుఁ డంభోధిజా
వరుఁ డార్తావనుఁ డంగనాగణుఁడు శ్రీవత్సాంకుఁ డేమో! నిరం
తరనిద్రాదుర్యుఁడు నిద్రఁ జెందెడిఁ దవల్; తచ్ఛిష్యపుంబ్రక్కన
న్మురనాథుం డదె యాడుచుండెఁ దలపుల్ గుల్కంగఁ బీఠమ్మునన్.

(యథోక్తముగా శ్రీకృష్ణదుర్యోధనులు ప్రవేశింతురు.)

కృష్ణ—(కపటనిద్ర నటించుచుఁ దనలో)

క॥ రాఁడాయె నర్జునుఁడు; కటకట, వాడవతసంబు వచ్చె రమ్మని యనికిన్
దోడుగ నతఁ గోరఁగ నో, మోడంగా వలసివచ్చు నొక్కింత యిటన్.

అర్జు—(భక్తితో తనలో)

మ॥ జలజాతాసన ముఖ్యదైవతశిరస్సంలగ్నకోటీరసం
క్తుల కవ్వానిపదాబ్జపీఠి కడు నిగ్గుల్ గూర్చుఁ దత్సన్నిధి
స్థలిఁ గూర్చుండి భవంబుఁ బావనముగాఁ జేవారఁ గావించి నా
తొలిజన్మమ్మునఁ గూడుపాపములు నాందోళింపఁగాఁ జేసెదన్.

(కృష్ణునిపాదముల ప్రక్కనిల్చుండును.)

దుర్యో— (అర్జునుఁ జెఱిపాఱఁ జూచి తనలో)

ఉ॥ ఏఁటికి కేగుదెంచుపని యేర్పడ సర్వము గుర్తెఱింగి రాఁ
గాఁ నతఁ డోర్వఁ గృష్ణునకుఁ గవ్వడి కేకశరీర మందు రీ
దానవవైరి వీనియెడఁ దా నవమానము చూపు టెట్లు? నా
పై నెనరూను టెట్లు? కడు బందుగుఁ డీతని కాతఁ డెమ్మెయిన్.

బంధుత్వమున కేమి! కొద్ది గొప్ప నాకును నది లేకపోలేదు! లేకపోవుఁగాక నేను ముందుగాఁ దన్ను దర్శింపవచ్చితిని. దానిం బట్టి యీయాతఁడు నన్ను మానించినచో లోకులు " పక్షపాతి " యని తన్నుఁ గర్హింతురని సంశయము దక బోఁడు. కానిమ్ము సకలమ్మును నిప్పుడే తేలఁగలదు.

కృష్ణు—(తనలో)

క॥ నాయనుగుంజెలి వాడగు, కాయము నాజీవగతి కవ్వడి నన్నున్.
పాయమ్ము గోర వచ్చెన్, నాయంతస్తాప ముడిగె నను ముద మెనసెన్.

నిదురమత్తు నటించుచు నర్జునాభిముఖుఁడుగా లేచి కౌఁగలించుకొని ప్రీతితో)

ఉ॥ ఎక్కడనుండి రాక యిట? కెల్లరునున్ సుఖులే కదా! మునో
భాక్కులు నీదునన్నలును భవ్యమనస్కులు నీదుతమ్ములున్
జక్కఁగ నున్నవారె? భుజశాలి వృకోదరుఁ డగ్రజాజ్ఞకున్
దక్కఁగ నిల్చి శాంతగతిఁ దాను జరించునె తెల్పు మర్జునా?

(ప్రక్కకుఁ దిరిగి దుర్యోధనుం గాంచి గౌరవముతో)

శా॥ బావా! యెప్పుడు వచ్చి తీవు? సుఖులే భ్రాతల్ సుతుల్ చుట్టముల్?
నీవాల్లభ్యముఁ పట్టు కర్ణుఁడును మన్నీలున్ సుఖోపేతులే?
మీవంశోన్నతిఁ గోరు భీష్ముఁడును మీమేల్గోరు ద్రోణాదిభూ
దేవుల్ క్షేమముతో నెసంగుదురె? నీతేజంబు హెచ్చించుచున్.

క॥ నీవచ్చినపనిఁ దెల్పుము, బావవుఁడవు గమ్ము నాకు; నఖిలావనిపా
లావనిమౌళిమణీసం భావితచరణుఁడవు నీవు వచ్చుట యసదే.

దుర్యో—(తనలో) ఇతఁ డర్జునుని సంభావించురీతి యొకవిధముగను నన్ను గౌరవించువైఖరి మఱియొకతెరంగుగను గన్పట్టుచున్నది. కానిమ్ము లోకాచారము గాన నేను వచ్చినపని దెల్పెదను. (ప్రకాశముగా) నేను వచ్చి చాల సేపైనది.

ఉ॥ కౌరవపాండవుల్ పెనఁగుకాలము చేరువయయ్యె; మాకు న
వ్వారికిఁ గూడ నొక్కఁడగుబంధుసముద్రుఁడ వీవు గాన, నీ
చేరిక మాకు నిర్వురకు చేయము గూర్చెడిదౌట, పాయకున్
గోరఁగ నేగుదెంచితిమి గోపకులైకశిరోవిభూషణా.

క॥ ఇరువురకు సముఁడ వగుని, న్నరసితి నేఁ బ్రథమమునం దటుగానన్
సరసిజలోచన! నాకున్, గరమనుకూలుఁడవు గమ్ము కయ్యమ్మునెడన్.

కృష్ణు—కురుకంఠీరవా! నీవుచెప్పినది మిగుల యుక్తియుక్తముగ నున్నది. సర్వవిధముల మీకిరువురకు నేను సాయము చేయఁ దగినవాఁడనే. ఇఁక ముందు వెనుకలం గూర్చి విచారింపుదము.

ఉ॥ ముందుగ వచ్చితీవు మును ముందుగ నర్జును నేను జూచితిన్
బందుగు లన్నయట్లె మఱి పాయక నిల్పె సహాయ మిర్వురున్
జెందుట పాడి; మీకు నరుఁ జేసెద సైన్యవిభాగ; మందు మీ
కుం దగువానిఁ గైకొనుఁడు; కోరుట బాలుని కొప్పు మున్నుగాన్.

దుర్యో— (తనలో) ఇతఁ డేదో కుయుక్తి పన్నినను గొంత సాయము చేయక తీరినది కాదు. కానిమ్ము నాకంతే చాలును.

ఉ॥ నాకు గదాగురుండు భువనస్తవనీయపరాక్రముండు ను
శ్లోకుఁ డమాయికుండు రిపులోకభయంకరుఁ డస్త్రదక్షసం

ధారుణులుందు వారగుణధాముఁడు శ్రీబలరామదేవుఁడీ
పోకలవాఁడు గాఁడు వృథ పుచ్చఁడు మెచ్చఁడతండు పార్థులన్.

(ప్రకాశముగా) వాసుదేవా! నీయిచ్చవచ్చినట్లే కానిమ్ము.

కృష్ణ— ధనంజయా! నీయభిప్రాయ మేమి?

అర్జు— సకలధర్మస్వరూపుఁడ వగునీకొఱకులు చెప్ప వలసిన దేముండును?

దుర్యో—(నవ్వి) బావా! నీమాయాశక్తిని బాటుపడి యర్జునున కొందు భాగము గల్పించుటయే కాక కోరికొనుటలోఁ గూడ మొదట నతనికే యవకాశ మిచ్చియు "నీయభిప్రాయ మే" మని యడుగుచున్నావు. ఇంతకంటె నెవరి యభిప్రాయమైన నెట్లుండెడిని?

కృష్ణ—సుయోధనా! అట్లు కాదు.

క॥ నీవు స్వతంత్రుఁడ వీశుఁడు, నేవుఁడగ్రజుని చెప్పుచేతలకున్ లో
నై వర్తించెడి; నందుల, కైవేఱుగ నడుగ వలసె నది యట్లుండెన్.

ఇప్పుడీతని నడుగకయే మనకుఁ దోఁచినట్లు భాగము లేర్పరచి కోరుకొమ్మన నేదో యొకవిధమునఁ దనకుం బోలుతెలియంగునఁ గైకొని చనినమీఁద నయ్యది ధర్మజునికి నచ్చనియెడల "వాసుదేవుండు బంధుగుఁ డయ్యును మమ్మును వంచించె" నని యనవచ్చును. అట్టియెడ "యుష్మాటేకినిసీతమ్మునికిఁ జెప్పియే చేసితి" మని ప్రత్యుత్తర మిచ్చుటకవకాశ ముంచుకొనుటకై యిట్లు చేయ వలసి వచ్చినది. ఇది యిట్లుండుఁగాక. ప్రకృతము విచారించుకొందము.

తే॥ గీ॥ అన్న యొడలను నాకు దీటైన వారు
గోపకులు పదివేవు రకుంఠబలులు
గలరు నారాయణాఖ్యఁ జెన్నలరువారు;
వార లొకవైపు నే నొక్కవైపు మఱియు.

క॥ యుద్ధ మొనరింతు రి వార ల, బద్ధమ్మెందులకు? నేను బరమాప్తుఁడనై
యుద్ధమ్ము తోఁపఁ బోవక, బుద్ధికిఁ దోఁచిన సహాయమును బొనరింతున్.)

దుర్యో—(తనలో) ఔరా! కృష్ణుఁ డెంత మోసము చేయుచున్నాఁడు? నేన నంతయు నర్జునున కీయ దలఁచి యీప్రశ్నక పన్నినాఁడు. ఎంత వెఱ్ఱివాఁడైనను నిప్పట్లఁ దన్నుఁ గోరుకొనునా?

క॥ ఆయుధము పట్టఁడఁట! యని, చేయుండఁట! "కంచిగరుడసేవ" యితనిచే
నేయుపకృతి యుద్ధారికి, నేయెడ నగు! నిట్టివాని నెవ్వండు గోరున్.

(యోజించి) అయినను బరమాప్తుఁడగు శ్రీకృష్ణుని విడిచి యర్జునుం డితరము నపేక్షించునా? (తలపంకించి) అపేక్షించనియెడలఁ గృష్ణునికపటోపాయమెల్ల నాకే యుపయోగించుఁగాక!

అర్జు—బావా! కోరికొనవచ్చునుగాదు?

కృష్ణ—కోరికొనవచ్చును నేను జెప్పినమాటలు తుట్టతుదవఱకు వింటివి కాదు! ఇదిగో మరలఁ జెప్పుచున్నాఁడను.

ఉ॥ ఆయుధముల్ ధరింప, నని కగ్గముగా నొకపట్ల నూరకే
సాయము సేయువాఁడ; బెలుచ న్ననుఁ బిమ్మట నెగ్గు లాడినన్
దోయిలి యొగ్గుదున్; నిజము తొల్త వచించితిఁ గోరుకొమ్ము నీ
కేయది యిష్టమో; కడమ యీతనిపా లగుఁ బాండునందనా!

దుర్యో—(తనలో)

క॥ ఇట్టిదొకటి లేకుండిన, దట్టుఁ డితఁడు "వట్టిగొడ్డుతాక" ట్టిపుడీ
కట్టుంటఁ జేసి; నా కితఁ, డెట్టున్ దప్పండు నఁదు రెల్లరు నన్నున్.

అర్జు—ఇదిగోఁ గోరుకొనుచున్నాఁడను.

ఉ॥ నందకుమార! యుద్ధమున నారథమందు వసింపుమయ్య! మ
ధ్యందినభానుమండలవిధంబున నీదగుకల్మిఁ జేసి నా
స్యందన మొప్పుఁగాక! రిపుసంతతి తేజము దప్పుఁగాక! నీ
వెందును నాయుధమ్ము దరి కేగమి కొప్పదుఁగాక కేశవా!

దుర్యో—(సంతోషముతో తనలో) సర్వవిధములఁ గృష్ణునికపటోపాయము మనకే యుపకరించినది.

తే॥ గీ॥ రథమునందున్న చిత్రింపఁ బ్రతిమలువలె
వందు శివుఁడును విష్ణువు నజుఁడు నెల్ల
దేవతలు నుండవచ్చు; నాతీవి కృష్ణుఁ
డర్జున స్యందన విభూష యగునుగాక.

(ప్రకాశము) బావా! పరిశేషన్యాయమునఁ దక్కిన దానినే యేను గైకొంటిని. ఇఁక నేనరుగుదునా?

కృష్ణ—మంచిది పోయిరమ్ము.

దుర్యో—(నిష్క్రమించును)

కృష్ణ—(అర్జునుని వీపుపైఁ జరచి చిఱునవ్వుతో) బావా! ధనంజయా!

ఉ॥ "అలుసు నేయనే" యని యథార్థము బల్కితిఁ జుమ్మి యుట్టి గో
పాలుని నన్నుఁ గోరితివి! ఖండనపండితు లగ్నితేజు లు
త్తాలధనుర్ధరుల్ బహుళశతప్రమితుల్ యమసింహు లందఱిన్
బాలుగఁ గైకొనన్ గురునృపాలుఁడు బాలుఁడవైతి వక్కటా!

అర్జు—(ఆనందముతో) బావా! నీయుద్ధ మేటికిఁ గావలయు? నీవు నాయందుం
డుటయే పదివేలు.

ఉ॥ "ఈ నన్నది సృష్టి మానవుల కోయదుభూషణ! యాలజాతికిన్
దిన్నని సృష్టి" నీవడుగు దెంచి రథంబున నున్నఁ జాలు; నే
సున్నముఁ జేసెదన్ రిపులఁ జూపఱు లద్భుత మంద; సర్వలో
కోన్నత! నాకుఁ బేరొసఁగు మూరక చూచుచునుండు మచ్యుతా!

క॥ నీమూర్తింభావము ప్రఖ్యాతిన్ మాకొసఁగు; నీవ యని చేసినచో
శీతాంశు నెదుట చిక్కల భాతిన్ బాధ్యులకుఁ బేరు బయ లెక్కు నెటుల్?

క॥ పదివేల లెక్కయే మొక, పదికోటులు వీరులున్న భర మానీ కే
మెదురైతి రొ జయమున, నిదియె తెగిరా కోరితి నిజముగ నిను దేవా!

క॥ గోపాలుఁ డనినఁ దక్కువె, గోపాలుఁడవే నిజంబు గోపాలక! నీ
గోపాలకత్వ మొసఁగుక్, గోపాలక తాభరంబు గొబ్బున మాకున్.

కృష్ణ॥ (ప్రసన్నభావముతో) ధనంజయా! నీకు నాయందుఁ గలభక్తికింగడు
సంతసించితిని.

ఉ॥ ఊరక చూచుచుండు మను టొప్పితిఁ గాని భవద్విధస్థు నన్
బాలుఁగ జూచి నీరిపులు పక్కున నవ్వి యవాగరింతు రా
శూరకులంబు మెచ్చ రిపుసూదన తాధర మానునీకు నే
సారథినై యిఁకన్ విజయసారథినామమువన్ జరించెదన్.

అర్జు॥ (పట్టరానిసంతోషముతో) దేవా! లీలామానుషవిగ్రహా! నేను చిరకాలము
నుండి యేది మనంబున నభిలషించితినో అయ్యదియే నీవు ప్రసాదించితివి.

క॥ బందుగుఁడ నీకు నో, యదునందన! భక్తుండ నట్టి నన్నెటులైనన్
ముందఱనుఁ దెచ్చుభారమ్మ,నం! దేవర దేవఁడు సుకృతి నాకన్ననికన్

పూర్ణముగా ననుగ్రహింపఁ బడితిని.

ఉ॥ సారథి యంట! వేదముల సారము శౌరి; తదంఘ్రిభక్తి చె
న్నారెడు కిరీటి తా రథికుఁ డౌనఁట! చిందము విల్లుఁ గేరుచున్
వారువముల్ మొదల్ దివిజవర్గ మొసంగినవంట! యస్త్రని
స్తారగురుల్ శివాదులఁట! సంగరమం దెవఁడాఁగఁ జాలెడిన్

బావా! అన్న నీరాకకై వేచియుండును గావున సుపప్లావ్యంబున కరుగుదము
రమ్ము.

కృష్ణ—మంచిది పోవుదము. అర్జునా! మీకు యోధనుఁ డిప్పు డెక్కడికరిగెనో
యెఱుఁగుదువా?

అర్జు—బలదేవునిసందర్శనమున కని తలఁచెదను.

కృష్ణ—నీవనినట్లె! నీవు మాత్రము మాయన్నను సందర్శించి సహాయ మేల కోరవు?

అర్జు—నామనంబునఁ గలయథార్థము వచించెద నాలింపుము.

ఉ॥ ఈ వొకరుండవే జగములెల్ల జయించెద; నేనుఁ గూడ న
ట్లే విజయంబొనర్పఁ గల; నెందును పేర్గలవాఁడ వౌట నీ
కే విజయప్రశస్తి యగు నేమొ యటంచు మదిన్ దపింతు స
ద్భావము కల్మి నాయభిమతం బొడఁ గూర్చితి; కొండ నెక్కితిన్.

మ॥ బలరాముండు బలాభిరాముఁ డతనిన్ ప్రార్థించినన్ వచ్చుఁ బో
కలన న్నీవతె నుండు టొప్పఁ డతఁ డక్కంఠీరవం బెల్లమో
ఘులఁ జక్కాడు మృగావళిన్ బలె; యశోదుగ్ధాబ్ధి నింకొక్కప్రో
ల్వేలయించున్ దనపేర; నాకు జగతిన్ బేరెట్లు పెంపారెడిన్.

కృష్ణ—(నవ్వి) ధనంజయా! అతఁడు మన కెదుటిపక్షమున నిల్చినచో నప్పుడు
మాత్రము సంగరంబు భారము కాదా?

అర్జు—అగుఁగాక! మీయనుగ్రహ మున్నచో నేలోపము నురాదు.

కృష్ణ—(నవ్వి) నీధైర్యమునకు సంతసించితిని. ఇఁక నిజము వచించెద వినుము.

ఉ॥ వచ్చెడివాఁడు గాఁ డతఁడు వారికి మీకును గూడఁ దోడు; వి
వ్వచ్చుఁడ! యుష్మదాహవమహానుభావము మున్నె యెఱింగినాఁడ; నా
సచ్చరితుండు మీకుఁ దగ సంధి ప్రసంగిన సంతసించు, నా
యిచ్చయు నట్టిదే! మనన రెందఱిని యిచ్చయుఁ గూడ నిట్టిదే.

కావున మన మిఁక నిందులకై ప్రయత్నింతము రమ్ము. (నిష్క్రమింతురు.)

గద్య.

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వరులచే రచింపఁ
బడిన పాండవోద్యోగమునందుఁ
బ్రథమాంకము.

పాండవోద్యోగము.

ద్వితీయాంకము.

—:o:—

(పిదపఁ బాండవు లైదుగురును ద్రౌపదియుఁ గృష్ణుఁడును బ్రవేశించుచున్నారు)

కృష్ణ—దేవా! అజాతశత్రూ! యుధిష్ఠిర!

క॥ నాతరము కాక యున్నను, జేతులు జోడించుకొనుచుఁ జేసెద దాని
న్నీ తలఁపు దెలుపు మఖిలధ, రాతలపతిమౌళిరత్నరంజితచరణా!

ధర్మ—దేవా! వసుదేవనందన! నీయొనర్చు సంబోధనము భావికార్యసూచక మేమో గాని వానప్రస్థుఁడ నగునే నిప్పటి కందులకుఁ దగను.

ఉ॥ "తమ్మునిబిడ్డలంచు మదిఁ దల్పుము పుత్త్రులఁబోలెఁ గూడె రా
జ్యమ్మున మీకుఁ బా లొసఁగఁ డంధనృపాలుఁ" డటంచు మున్న నీ
సమ్ముఖమందు తెల్పెఁగద! సంజయుఁ డాకురురాజు బుద్ధిచి
త్తమ్మునఁ గన్నఁగానఁ డిఁకఁ దప్పదు యుద్ధము బంధునాశనుక్.

జయపరాజయంబులు దైవాధీనంబు లనియు నాదైవంబ వగునీవు మాయెడలఁ గలవనియు నెఱుఁగుదును. అయినను,

ఉ॥ ఆలును బిడ్డ లేడ్వ నృపు లాలమునం గడతేఱ కెల్లచు
ట్టాలును రూపుమాయ కకటా! యిలఁ దక్కెనె! దక్కనిత్తురే?
చాలును రాజ్యభాగము; ప్రజల్ సుఖియించిన నాకుఁ జాలు; నేఁ
జాలక కాదు చూవె! తినఁజాలను నెత్తురు కూడు మాధవా!

కృష్ణ—బావా! యీయసమయనిర్వేద మేల? క్షత్రియకుమారులకు నెత్తురుకూడు గాక జోలికూడు తినుట ధర్మమా? అయినను నీయభిమతంబేదియో నిర్వర్తించుటయే మాకుఁ బరమధర్మము కావున స్పష్టముగఁ దెలుపుము.

ద్రౌప—తెలుప వలసిన దేమున్నది? మొన్న సంజయుఁడు "నీకు వారు యుద్ధము చేయనిచో రాజ్యమీయరనియు నీవు యుద్ధము చేసి రాజ్యము గొనుటకన్న నంధకరాజ్యమందో వృష్ణిరాజ్యమందో బిచ్చమెత్తుకొని జీవించుట కొంత యుక్తమనియు బోధించెను గదా! అట్లు బిచ్చమెత్తుకొనుచు మధ్య మధ్య వనంబులకేఁగి వెనుకటివలెనే కందమూలంబు లారగించుచు ఋషులతో

ధర్మశాస్త్రంబులు ముచ్చటించుకొనుచు నుండవలసినదియే మీ బావగారి
యభిప్రాయము.

కృష్ణ—అమ్మా! ద్రుపదరాజపుత్రీ! చెప్పవలసినదంతయుఁ జెప్పనిమ్ము. (యుధిష్ఠి
రుదిక్కు) దేవా! యుధిష్ఠిర మహారాజ!

చ॥ సంజయుఁ డాయశారమున సారమెఱింగితి మాతఁ డెందు మీ
కుంజనుశాంతి, వారలకుఁ గోపము దెప్పెడి; మీకు బిచ్చపుం
గంజి రుచించు, వారలకుఁ గమ్మనిపాలు రుచించు; మీకునై
వింజము పుట్టె, వారికయి పృథ్వి జనించె నటంచుఁ దెల్పెడిన్.

ఔరా! యేమి యీతని ప్రియములును శూన్యహస్తములును!

క॥ మాకాయుష్యము మఱియున్, మాకారోగ్యంబు మఱియు మాకుధనంబున్
మీకు ఋణ మన్న తెఱఁగున, కీ కౌరవనాథుసంధి దృష్టాంత మగున్.

క॥ పాలీకున్నను దమకం, దాలోఁబడి తినుటకేని దయ నీయఁడ భూ
పాలుఁడు ధృతరాష్ట్రుఁడు స, చ్ఛీలుం డాతనికి నెవరు చెప్పెడివారల్.

ఈసంధి సర్వవిధముల "నీకంట నేను వేఱిలిడెదను కానోట నీవు వేరి లిడు
మన్నటులున్నది. ఇది యిటులున్నను నీమనంబు యుద్ధమునకు వెనుదీయు
చున్నది. అగుఁగాక నీనిశ్చయము వ్యక్తీకరింపుము.

ధర్మ—నీ నుడివిన దంతయు నిక్కమే; అయినను పితామహకుంభసంభవకృపా
చార్యప్రముఖులు వినుచుండఁ బేరోలగమునఁ బుత్రశతపరివృతుఁడగు
మా పెద్దతండ్రితోడ నీవుఁగూడ నొక్కసారి సంధివచనంబులు విన్నవించిన
విను నేమో యని తలఁచెదను. కావున నన్ను మన్నింపుము.

ఉ॥ ఇంతకు సంధిమాట విననీ వినకుండఁగనీ మనంబు ని
శ్చింత మగున్ జనంబు మన క్షేమము కోరుదు రెల్లవారు, నిం
దింతురు వారి నిశ్చయము, నిన్ను నుతింతురు, మాకుఁ గీర్తి; సా
మంతనృపాలు రందఱకు మావ్యవసాయము తేటతెల్ల మా.

కాన మమ్మీ యాపత్సముద్రము దాఁటింపఁ గర్ణధారుఁడవు కమ్ము.

ఉ॥ సంధి యొనర్చి మాభరతసంతతి నిల్పుము, లేద యేని గ
ర్వాంధుల ధార్తరాష్ట్రుల సహాయులతోఁ దునిమింపు మోజగ

ద్బాంధవ! రెండు కర్జములభారముఁ బెట్టితి మయ్యా! నీభుజ
స్కంధమునందుఁ; దారసిలుఁ గావుత మాకు యశంబొ, రాజ్యమో.

సకలధర్మస్వరూపుఁడవును సమస్తశాస్త్రవిశారదుఁడవు నగునీకు మాయుపదేశం
బనావశ్యకము. అయిన నొక్కవిశేషంబు వినుము.

గీ॥ సౌబలేయులు సంధి కిష్టపడరేని, అన్నదమ్ముల మేము నూటైదుగురము
పాడిమెయినిష్టపడరేని వారునూఱు, గురె సహోదరు; లేమైదుగురమెకృష్ణ.

కృష్ణ—అట్లుజరుగుటయే దుర్లభముగాని జరిగిన మంచిదియే కదా.

ఉ॥ మీరును మీరుఁ గీడ్వడుట మేలగునే ప్రజకైనఁ గాని దు
ర్వారులు ధార్తరాష్ట్రులు భవాదృశు లౌదురె ధర్మరాజ ? నీ
కోరికిఁ జేయఁగూడ దనఁగూడను గావునఁ బోవువాఁడ; నీ
కూరిమి నోరిమిం బ్రజలకున్ విదితం బొనరింతు నచ్చటన్.

ధర్మ—(ఆలోచించి) పాపాత్ములగు సుయోధనాదుల కడకు నిన్నువంటివారిం
బనుచుట యపాయకరం బనియుఁ దలచెదను. త్రిలోకాధిపత్యంబేనియుఁ
బాండవులకు నీ సేమమువంటిది గాదు గదా!

కృష్ణ—(నవ్వుచు) బావా! అట్లెన్నఁడును సందేహింపకుము.

క॥ ఉక్కివు లగుకౌరవులం, దక్కిన యావరులుఁ గలిగినను బార్థివ! నా
ప్రక్కకు రానేరురె యొక, లెక్కయె నిక్కముగ నేనలిగినం జెప్పుమా?

గీ॥ న్యాయమార్గంబు కర్ణతిరియంబుఁ, గలుగువాఁడుగదా! యట్టిఖలునియెడల
సంధి గదురునె యనఁ నొక్కసందియుంబె, కానిమనమున నాకొంతుగలదె వెఱపు!

ధర్మ—నీ కొక్కరివలన వెఱపు లేదనుట సత్యమే. అయినను,

ఉ॥ దా [illegible] పట్ల నీదు దెసఁ దప్పుపనుల్ ప్రచరించు కౌరవ
వ్రాత్యుల రూపు మాపుపని పట్టినఁ బట్టఁగవచ్చుఁ గాన మీ
సాత్యకి వెంటబెట్టుకొని చన్మచటన్ గృతవర్మ కౌరవా
మాత్యుఁడె యయ్యు యాదవుఁడు మాధవ! నీకనుకూలుఁ డయ్యెడున్.

భీమ—(కన్గొనుఁజేయుచు) ఇంతకు సంధి యేమని?

ద్రౌప—(ఏకపక్కముగా) ఐదూళ్ళిచ్చినఁ జాలు నని యుంట!

భీమ—(తనలో) ఆహా! కాలవైపరీత్యము.

చ॥ అనుపమవిక్రమక్రమసహాయుల కంతటిపాండురాజనం
దనులకు నొక్కకూళ ధరణం బిమ్మచొప్పున నూరుసైదు ని
చ్చునట! కటా! యటులబ్రదుకం జూచుట రాచకొలంబు వారికిన్
ఘనతయె? మంత్రిరుద్ధభుజంగంబ వనీ! యిఁకేమి చేయుదున్.

(దుర్యోధనాదుల నెదుర నున్న వారివలె భావించుకొనుచుఁ బ్రకోపము)

ఓరీ! దుర్యోధనదుశ్శాసనపాతకులార!

ఉ॥ అగ్రజుఁ డంప్రఁగాక! నరకాసురమారకుఁ డేగుఁగాక! మీ
రుగ్రత మాని సంధి పడ నుందురుగాక! యిదంభదుర్మార్గులో
దగ్రగదాప్రహారములఁ దప్పదు మృత్యువు మీకు నమ్ముఁడీ
యగ్రజు సంధికి న్నృపతు లందఱిచావమియే ఫలంబగున్.

ద్రౌప—ఏమీ! దుర్మార్గులగు కౌరవులెదుటనుండి తలపట్టి యీడ్చి కట్టు పుట్టంబు లొలువఁ జూచుచుండియు నన్ను దిక్కుమాలినదానింగాఁ జేసిన పార్థ మధ్యమున కీయసహాయకోపము! ఔను! అసమర్థుల కందును బరోక్షమునందె ప్రగల్భోక్తులు మెండు.

భీమ—(ఎదుటఁ జూచి) ఏమీ యిచ్చట వారు లేరా! కోపాంధకారమునఁ గానక యిట్లంటిని. ద్రుపదరాజపుత్రీ! నిజము అసమర్థులమే! కాదేని,

మ॥ ఒకదుర్మార్గుఁడు కొప్పు పట్టికొని సర్వోర్వీపతుల్ జూడఁ దాఁ గొం
కక నీకట్టినపుట్ట మార్యసభలాగం జూడమే! దాని కూ
రక యున్నట్టి కతంబ యస్మదసమర్థత్వంబు వ్రాక్కువఁగా
సకి యింకేటికి మమ్ము దూఱెదవు వాచాశూరు లిప్పాండవుల్.

ధర్మ—క్షత్రియాధంపతులారా! శాంతింపుఁడు శాంతింపుఁడు! భవితవ్య మెన్నఁడును గాకపోదు.

భీమ—శాంతించి చిరకాలమైనది. (గద నేలంబడవైచుచున్నాఁడు.)

కృష్ణ—ఆర్య! ధర్మతనూజ! సంజయుని మాటలు వింటిని. నీనిశ్చయంబును వ్యక్తపఱచితివి. ఇంకఁ బయనమై హస్తినాపురంబునకుం బోయి నీయభిమతం బీడేర్పఁ బ్రయత్నించెదను కాని—

గీ॥ మోసకులు కౌరవులు నీతిమీఱు లనుచుఁ
దెలిసి ఘటియిల్లుటయు ననిశ్చయ మనుచుఁ

దెలిసి యుండియు నీబుద్ధి కలత పడియెఁ
బురదలోఁ బడ్డ యేనుఁగుఁ బోలె నధిప.

ఉ॥ మాయమరోదరంబున నమాయికుని న్నినుఁ గెల్చి కౌంతకుం
జేయఁగరానియంతపనిఁ జేసి యరణ్యములోని కంపియున్
బోయిగ నుండ నీక ఖలులై పలునెగ్గులు పన్నుచున్న యా
దాయలు చిత్తురంచు దయఁ దాల్చెద వెంతటి ధర్మరాజవో!

విక్రమరహితు లగురాజుల కాపదలు మెండనియు నిడుములు పడువాని కదృష్టము దూరమనియు నదృష్టహీనునకు భాగ్యంబు చేకూర దనియు వచించు పెద్దల నీతివాక్యములు స్మృతికిం దెచ్చుకొనుము.

గీ॥ శత్రుపక్షంబు నిరసించి సంగరంబు, సేయ మదిఁ బోన్పుమయ్య నిశ్చింత మీఱ
నేనుఁగులఁ జంపి జీవింపఁ బూనుఁ గాని, నీరసంపద దేపుడు కంఠీరవంబు.

గీ॥ మానహానికి సమ్మతింపరు మహాత్ము, లసువులైనను విడుచుట కనుమతింత్రు
బూది ముంగాలఁ దన్నుచుఁ బోవుఁ గాని, మంటచరికేగఁ జూచునే మనుజగణము?

ధర్మ—శాత్రవులు మిగుల బలసంపన్నులు. మనమా! యంతటి బలసహాయము లేని వారము. జయం బెవరికో మనకో తెలియుట దుర్లభము, దానం జేసి సుఖము వైకల్పికము. అని తలఁచి నిశ్చితసుఖంబగు సంధి సేయుటయే మనకుఁ గర్జంబు.

కృష్ణ—యుధిష్ఠిరా! నీబలపరాక్రమములను నీతమ్ముల తేజంబును నీ వెఱుఁగక మాటలాడుచున్నావు.

ఉ॥ నాల్గుపయోధులో యనఁగ నాలుగుదిక్కరులో యనంగ నీ
నల్గురు తమ్ములుం బ్రమథనాథసమానులు; యుద్ధరంగమం
దగ్గిన నెవ్వఁడోపఁగలఁ డయ్యా! భవత్పరిభావనహ్నికిం
గగ్గిన వృద్ధి యింక రిపుకాంతల బాష్పము లార్పఁ జూడుమా.

ఇదియు భవితవ్యమునకుం దగిన యుపదేశము గాని నీతలంపున కన్యథాకరణంబు కాదు.

ఉ॥ ఏనుఁ బోయి రావలయు హస్తినకు; న్నచ్చటి సంధిమాట యూ
ల్లైనను శత్రురాజుల బలాబలసంపద చూడవచ్చు నీ

మానస మందుఁగల్గు ననుమానముఁ దీర్పఁగవచ్చుఁ దత్సమా
ధానము మీవిధానమును తాతయు నొజ్జయు విందు రెల్లరున్.

భీమ—(విగ్గఱగా) ఓయీ! కురుపాండవసంధివిధాన ధౌరేయ! పాండవదూతా! జనార్దనా! మారాజుగారి తలఁపువేఱు నీతలఁపు వేఱుగ నున్నది.

ఉ॥ యుద్ధము యుద్ధమంచు మదియుబ్బఁగ నీకుఱు మానివై యసం
బద్ధములైన వాక్యములు పల్కుచు మందెవ రెట్లు లాడినన్
బుద్ధుఁడ నౌచు సంధిఁజెడఁ గొట్టక ధర్మతనూజుకార్యసం
సిద్ధి యొనర్చు యత్నమును నేమఱ నీకును నేను మున్నిటన్.

ప్రకృతిదుర్లలితుండును నాజన్మపాండవద్వేషియు నైశ్వర్యమదమత్తుండును గ్రూరపరాక్రముండును దురుద్యోగియు మానియు నగు సుయోధనుండు చెప్పుటకైనఁ దెగఁడు గాని తనమతంబు ఎవ్వలఁడు వాని నైజంబు నీ వెఱుంగనిది కాదు.

గీ॥ ఒక్కొకకులంబు నశియింప నొక్కఁడొకఁడు
పుట్టు వొందిరి పూర్వ మపూర్వనృపులు
ఖలులు నేఁటికి గాంధారికడుపునందు
జననమందిరి భరతవంశంబుఁ గాల్ప.

కానఁ బలురుపాయంబునం గాక తక్కిన చతురోపాయంబుల వాని జక్కఁ బఱపుము.

కృష్ణ—(నవ్వి) ఇవి భీమసేనుని మాటలేనా! (సమీపించి చేతితోఁ జఱచుచు)

గీ॥ నిదురవోచుంటివో! లేక బెదరిపల్కు, చుంటివో? కాక నీవు తొల్లింటి భీమ
సేనుఁడవె కావో! యెన్నఁడీచెవులువిననిఁ కనులుచూడనికాంతంబుఁ గానవచ్చె.

చ॥ "కురుపతి పెంకొడల్వ్రయ్యఁగఁ గొట్టెద బొమ్మ పగిల్చి వెచ్చనె
త్తురు కడుపారఁ గ్రోలి యనిఁ దుర్మద దుష్టుని దుస్ససేను భీ
కరగద చేత" నంచును బ్రగల్భము లాడితి వల్లకొల్వులో
మఱల నిదేల యీపిఱికిమానిసి పల్కులు మృష్టభోజనా!

ద్రౌప—భగినీవత్సలా! మాఱుమాట లాడవచ్చునుగాని యొకమాట నిలువేర్చుట దుర్లభము కదా!

కృష్ణ—ఔను! మానవతీ శిరోమణీ!

గీ॥ బరువుమోయఁగలేనిదుర్బలుఁడు సమయ, మరసియేకాంతమునుచోటికరుగు పగిది
నేఁటిదాఁకఁ బ్రగల్భపుమాటలాడి, బెదరుచున్నాఁడుపోరికై భీముఁడిపుడు.

ధర్మ—(తనలో) ఎట్టెట్టో చల్లారిన భీమకోపాగ్ని నీమహానుభావుండె రగులుకొల్పుచున్నాఁడు కాన నిటుచేయఁ గూడదని మందలించెను. (జనాంతికముగా) వాసుదేవా! మహానుభావా!

చ॥ పగ దిగమ్రింగి నావలని భక్తికతంబునఁ గాళ్లసంకెలల్
దగులుప లోపల న్వగచుచుంతివిధంబున నున్నవానితో
జగడము తెచ్చిపెట్టుకొని శౌర్యముఁ బోరికి నాయతంబు సే
యఁగ నిఁక నున్నదే! మనప్రయత్నము అన్నియు సాగనేర్చునే?

కృష్ణ—ఈభీమునకుఁ గోప మలంకారమగునట్లు శాంతము కానేరదు. కావునం గోపముపుట్టుటకయి యాప్రశంస తెచ్చితిని గాని యథార్థము గాదు.

ద్రౌప—(జనాంతికముగా) అన్నా! దీనశరణ్యా! పాంచాలీపరిభవక్లేశమనుభవించుటకుం బాలు పంచుకొను నార్యవృకోదరుని కోపాగ్నియే చల్లారిన ద్రౌపదియిఁక దిక్కుమాలినదే సుమీ.

భీమ—(ఎకసక్కెముగా) ఓయీ! కురుపాండవసంధివిధానధౌరేయ! పాండవదూతా! యదునందన! ఏమంటివి! "బెదరుచున్నాఁడు పోరికైభీముఁడిపుడు" అనియా! అవును పుట్టువుచేత నీకూరకులభూషణంబవు నీవునన్ననవలసినదే.

చ॥ పసితనమంద పాలారగవచ్చిన నాతినిఁ జంపినాఁడనో!
పసరముతోడఁ బోరి బలవంతులలోపలఁ గీర్తిఁ గొంటినో!
ముసలిది మేని చీరికలు మూసిన మానిని కోడిపోతినో!
మసలితినో! సదా పసులమాటున శౌర్యము నాకుఁ గల్గునే!

కృష్ణ—(తనలో) ఇదిగో! భీమమనక్షేత్రంబునం గ్రోధసస్యశ్రోధంబు మోసులెత్తుచున్నది. సమయానుకూలవచనరచనాదోహదంబున నప్రతిహతమై దిసలాక్రమించునట్లు కావించెద (ప్రకాశముగ) బావా! భీమసేన! ఉన్నమాటన్న నీకింత యులుకేల! బీరములాడియాడి సమయమునకు సంధికిం బుడిగొల్పెదు గద దూరముగాఁ బాఱవైచి కూర్చుంటివి కాన నట్లంటి.

భీమ—ఓయీ! పరాభిప్రాయానభిజ్ఞా! యుద్ధమునకే బెదరితినో! అన్నగారియానతికే బెదరితినో తెలిసికొనలేకపోతివి.

ఉ॥ అంబుధు లింకఁగాక ప్రళయాంతము వచ్చిన వచ్చుఁగాక లో
కంబులు సూర్యచంద్రులడఁగం దలక్రిందగుఁగాక గొప్పక
ష్టంబులు మూఁడుఁగాక పెనుసంపద పెంపఱుఁగాక యెట్టి కృ
త్యంబుల నెందునే నడుగుదాఁటరు పాండవు లన్నమాటకున్.

కృష్ణ—బావా! సుయోధనుని తొడలు విఱుఁగగొట్టిచంపెదననియు దుస్ససేనుని బొమ్మఁజీల్చి నెత్తురు ద్రాగెద ననియు నీవన్నమాటలు గావా!

భీమ—(బింకముతో) అవును నేనన్న మాటలే.

కృష్ణ—(చిఱునవ్వుతో) ఐనచో భీముఁడు దక్కఁ దక్కినపాండవులే యన్న మాట కడుగు దాఁటనివారు.

భీమ—(ఎక్కసక్కెముగ) ఓయీ! అన్నమాట కనఁగా నీ కర్థమే తెలియకపోయె.

గీ॥ గొల్లయిల్లాండ్రవంచించి కొంపకొంప, కరిగిపాల్వెన్న పెరుఁగు దొంగరికమునన
పొట్ట నిండించి జీవించినట్టి వెట్టి, గొల్లకికి నీకు విద్యలగోల యేల.

గీ॥ ధర్మతనయుండు నడచినదారిఁగాక, వేఱుత్రోవను జనుట మామతము కాదు
లేకయుండిన ద్రౌపదిశోక మార్ప, నీవు దిక్కైతి వన్న గోడేల మాకు.

అర్జు—(తనలో) హాస్యవ్యాపారము మర్యాదలను గూడ నతిక్రమించుచున్నదే (ప్రకాశముగా) ఆర్యా! భీమసేన! నేనును సుయోధనుండును రణసాహాయ్యంబు గోరి యేకకాలంబున బ్రార్థించినను గొండొకనెపంబుఁ గల్పించి మనయందలిపక్షపాతముచేత మనకు బాసటగా వచ్చిన యీమహానుభావునకు దుడుకు లాడి విరక్తునిం జేయుచున్నావు ఆతనిగోఁడే మనకు సర్వదా కావలసినది.

మ॥ చెలి చుట్టంబు మహానుభావుఁడు కృపాసింధుండు మాన్యుండు గా
క, లఘుత్వంబుఁ బ్రశంసకుం దగునె? నీకార్యంబు సాధింపఁగాఁ
గల నైపుణ్యము నీకుఁగల్గ ననునే కాకట్టు మేనత్తపు
త్త్రిలమంచింపక యేల మాడఁదగదే? రోసంబుఁ రాఁ బాడియే?

భీమ—అర్జునా! నీకుఁ దెలియదు మేలమాడుటకు దేశకాలపాత్రంబులు లేవా?

మ॥ బకునిం జంపితి రూపుమాపితి హిడింబాసోదరున్; దుష్టకీ
చకులం దున్మితి యొన్న నూర్గురను జరాసంధున్ జరాసంధు నే

నొకడం జంపితి నాకు భీమునకు వేఱొక్కండు తోడేల! యె
న్నక నన్నీగతిఁ బోలికిం దెవరుచున్నాఁడం చనం బాడియే?

ఉ॥ పుట్టినదాది పేరయిన పోటుతనంబు బొకయింత లేక రా
పట్టితనంబుతోడఁ గనుపట్టగ నీయక వేల్పువెలందులం
జెట్టకుఁ జేరఁ దీసి పలుచెట్టులు చేసినయొక్కగొల్లరా
చుట్టము ఱౌంగునే? భువనశూరు సమీర కుమారుబీరమున్.

నకు—(తనలో) అన్నగారేలొకో మన్ననకుం దగినవెన్నునిపై నెన్నఁడును లేని చిన్నతనంబుఁ జూపించుచున్నారు. (ప్రకాశముగా) ఆర్యా! జరుగఁబోవునది యొకటియు జరుగుచున్నది మఱొకటియు నగుచున్నది.

క॥ జనకుఁ డగు పాండుభూపతి, చనినప్పటినుండి యేదొసంగులు రాకుం
డ నిరత మీయన గాదే, మనలను గాపాడుచున్న మానిసి తలఁపన్.

అట్టివాఁడొక్కమాట యొకసక్కెమునకై యాడిన సహింపరాదా? కాక.

ఉ॥ గొల్లఁడు గొల్లఁడంచు వినఁగూడని పల్కులు నిల్లు దూఱఁగాఁ
జెల్లునె! యీపరాత్పరునిచెయ్వు లెఱింగియు కాదె యన్నయుం
దల్లియు నెప్పుడున్ గురుపదంబుగ నెంతురు దానినైన నీ
యుల్లములోపలం దలఁప వుత్తయమాయికకోపివక్కటా!

భీమ—తమ్ముఁడా! మద్రభూపాలప్రథమదౌహిత్రా! ఏల యీనిరర్థకవాక్యములు మీరందఱ అతని యడుగులకు మడుగు లొత్తిన నొత్తుదురుగాక.

గీ॥ చావకుండ నితఁడె సంరక్షణముఁ జేసె, నొక్కొ? యక్కతోడ లక్కయింట
గూడఁ దోడువేదమై డాసె నితఁడే, యడవు లడవులందుఁ దిరుగుచునపుడు.

సహ—ఆర్య! కనిష్ఠసోదరా! ఏలయీయప్రస్తుతప్రశంస! మున్నెన్నఁడును మన కుపకారము చేయకయే పోయెచ్చును. ప్రస్తుతమున—

ఉ॥ సాయము చేయ వచ్చెఁ గద! శౌరి, యతండొకమేలు మాడ న
న్యాయముగాఁ గుటుంబకలహంబునకుం దెగితివి భళి! నీ
కోయతనంబు బైటఁబడె గోడలకుం జెవులుండునయ్యరో!
దాయలు విన్న లోకువగదా! యని యైనను మిన్నకుండరే.

అదియునుంగాక యథార్థ మాలోచించిన—

ఉ॥ తాతయు నొజ్జయుం గురులుఁ దక్కినజోదులు చూచుచుండఁగాఁ
బాతకుఁ డీడఁబోక మనభార్యను బట్టి పరాభవింప నా
నాతికి మానరక్షణ మొనర్చిన యట్టి మహోపకారి ని
న్నీతఁడు శౌర్యహీనుఁ డని యీరసమాడిన లోప మున్నదే.

భీమ—ఛీ! ఛీ! కట్టువానిచేతఁ గూడ నింతలేసి మాట లనిపించుకొనుచున్న యీ దురభిమాన బ్రదుకేల ఇదిగో! ఈగదాదండమునం దల వ్రయ్యలు చేసికొనియెద (గదపుచ్చుకొని) ఓ గదాదండమా!

చ॥ వెలఁదినిఁ గొల్వులోఁ బరిభవింపఁగఁ జూచుచు నున్నకూళ చే
తుల నిపుఁ డార్చి నిక్కముగ దుర్యశముం గొని తెచ్చె నీకుఁ ద
త్ఫలముగ నేఁడు వానితలవ్రయ్యలు చేసి యశమ్ముఁ గొమ్ము నీ
తలఁపగు వీరపుంగవుని తావునకుం జని నీకు మ్రొక్కెదన్.

ద్రౌప—(భీముని చేయిపట్టుకొని) ఆర్యపుత్రా! శాంతింపుము శాంతింపుము. పగరఁ గెల్చుటయు లేక చచ్చుటయు నాఁడు చేయందగినవి కాని నేఁ డీవృథాప్రాణత్యాగమేల? "హాస్యంబునకు దేశకాలపాత్రంబులు లేవా!" యని మీ రుగ్గడించిన పలుకు మిగుల తప్పపలుకు; పాత్ర మెఱుంగక మేలమాడిన యాతప్పు శౌరిది కాని మీయది కాదు. నాథా! యీదీనురాలి నేమి చేసెదరు? నాపరాభవానలం బార్పువా రెవరు? నే నెవ్వ రుండ నాథ నగుదునా! మత్తైనవనగుదునా, చాలితిరేని మీరైదుగు రేకవాక్యంబున నక్కురుకులపాంసనులం జంపి యంగుటంబు మెండ శౌవలవంకు బగ్గుబగ్గున మండు మదీయపరాభవానలంబుఁ జల్లార్పుఁడు. లేదేని రణరంగంబునందైన వీరస్వర్గ మనుభవింపుఁడు; ఈయొక్కటి దుర్మరణంబు వలని ప్రయోజనం బేమి. ఓదేవా! అజాతశత్రూ! మున్నరణ్యంబునఁ జెలియలివానిదైన దలంపక నన్నుం జెఱఁగొన్న సైంధవునిం గట్టి తెప్పించినగతి నీవు [illegible] గట్టి తెప్పించుటకునైన నీతమ్మునకు సెలవిమ్ము.

[illegible]పాంచాలి! [illegible]

[illegible]ద్ధమున [illegible] కొనఁడు యుధిష్ఠిరుండు, మ
ర్త్యములు ద[illegible]చుఁ [illegible]భవమా!' యనిరయుక్త మీవుఁ శ

ష్టముగ నీగతిం బ్రదుకుకంటె సుఖం బగుఁ గాక మీఁద దుః
ఖమ్మగుఁ గాక చచ్చుటయె కర్జము మానికి మానినీమణీ.

ధర్మ॥ (భీముని సమీపించి) నాయనా! భీమసేనకుమార! నీవేల యీయాత్మహత్య కొడంబడెదవు! ఓవాసుదేవా! గోరులతోఁ దునుమదగినది గొడ్డలితోఁ దునుమునట్లు చేసితివిగదా! ఓపాంచాలరాజపుత్రి! భీమకోపానలంబుఁ బ్రజ్వలింపం జేయఁ గట్టెలు విఱిచి పెట్టినట్లు మాట్లాడుచుంటివిగదా! ఓసహదేవకుమార! ఒడలు నొచ్చిన నెన్నఁడును నోరులఁ జిన్నమెత్తుమాట యనని వాఁడవు గురువుల దెసనా యపచారము!

ఉ॥ జూదరియై కళత్రమును శోకముపాలొనరించి తల్లి దా
యాదులయింట నుండఁగ మహాటవిపాలయి తమ్ముఁ జుట్టలం
గాదిలి పెండ్లమున్ వెతలఁ గ్రాంచిన యీబరి యుండ మాని యిం
కేదియు లేని భీముపయి కేగెద వేల గదా ప్రహారమా!

కృష్ణ॥ (తనలో) వ్యవహారము ముదురుచున్నది కావున మరల భీమసేను చెప్పటియట్లు కావింపవలయు (జనాంతికముగా) ధర్మతనూభవా! ఏమిది నీకుఁ గూడ నీవెఱ్ఱి! ఊరక చూచుచుండుము. ఇంతలో వాయునందనునిం బ్రసన్నునిం జేసెద. (ప్రకాశముగా) బావా! భీమసేన! ఖేదమెఱుఁగని మీ పెద్దన్నగారి మదికిఁ గూడ ఖేదము కల్పించితివి. నీవే యిట్లు సాహసించితివేని—

ఉ॥ భీకరమై యగాధమయి భీష్మగురుప్రముఖోపలాకులం
బై కురురాట్చమూజలధి కడ్డముగాఁ జనఁగా భవచ్చమూ
నౌకను ద్రిప్పఁగాఁ దగిననావికుఁ డెవ్వఁడు! నీవు లేక యీ
శోకము తీఱు నే ద్రుపదసూతికి నిక్కము వాయునందనా

గీ॥ అన్నమాట లాలించి నీవన్నమాట, లబ్బురము దోఁపఁ జేయ నే నట్టులంటిఁ
గాని యెవ్వరు నీపరాక్రమ మెఱుఁగరు, సమయమిదె వచ్చు[illegible]ర్యమునకు
ఆదియునుం గాక చిన్నతనంబునుండి దురాత్ముల[illegible]
లంపులకు నీవతగియుంటివి.

ఉ॥ త్రాటం గట్టి నీటఁ ద్రోచిరి విషద[illegible] దా[illegible]
రాటంబుం బడి "రివు గిద్వదినఁ [illegible]ం బ[illegible]ం

"చాటంకం బసదా" నటంచుఁగద, యాహా! యట్టి శత్రుత్వమున్
ప్పాటం దోఁగితో! యిట్లు సంధియొనరింపన్నన్నుఁ జేరితివో!

భీము॥ (కోపముచాలించి) కృష్ణా! మాటిమాటికి నాచేత నేల పల్కించెదవు.

ఉ॥ ఇంతిని గొప్పఁబట్టికొని యీడ్వఁగఁ జూచితి నెందుచేతనో
వంత దురంతమైన వనవాసముఁ జేసితి నెందుచేతనో
శాంతిసహించి యొక్కనిదెసం గొలువుంటిని నెందుచేతనో
శాంతి వహించి యీపగిది సంధి కొడంబడుటందుచేతనే.

ఐనను సంధివచన ప్రస్తావంబున నాంబికేయునితో నిట్లనుము.

ఉ॥ పాండునృపాలకుండు జనవంద్యుఁడు నీయనుజుండు రాజ్య మా
తండె భరించె మున్నుఁ జనుఁదా కిపుడింటికిఁ బెద్దవయ్యు నం
ధుండవు గాన నీసుతులతో సరిగా ధరఁ బంచిపెట్టి పై
నుండుము నీకుమారుల మహోదయముల్ వినుచున్ సుఖంబుగన్.

అట్లు పంచిపెట్టుట కంగీకరింపవేని.

ఉ॥ ఆలములోన నీసుతులనందఱి నొక్కఁగదాభుజంగికిం
బాలొనరించి వచ్చిన నృపాలురు చూడఁగ నిచ్చువాఁడ నే
నూళులు తిండికిం బ్రతికియుండిన మీకును, "దాసి" యంచుఁ బాం
చాలిని నవ్వినట్టిదొరసానికి భానుమతీవధూటికిన్.

ద్రౌప॥ నాథా! కార్తికరాకాసుధాకరతరుణకిరణసమశీతలంబులగు నీచల్లనిమాటలచే నామనోవ్యథ తీఱినట్లేయున్నది.

భీము॥ ఓ పాండవగేహిని! పాంచాలరాజపుత్రి!

క॥ కొలఁది దినంబులలోఁ గురు, కులకాంతలకు తికత్రొటికొలుకులతోడన్
గులికెడు నీకనుఁగొలుకుల, గలిగి యానందబాష్పకణములు జాఱున్.

కృష్ణు॥ (తనలో) ఇప్పటికి మఱించి యాలాపం బూడఁ బెఱికి చెలరేఁగిన మత్స[illegible]ట్లు కొయ్యబడం జేరినది. (ప్రకాశము) ఓ అర్జున నకులు[illegible] చెప్పవలసినమాట లేమైన మున్నవా?

అర్జు॥ గీ॥ నడు[illegible]లసిన దంతె[illegible] ధర్మ
తనయు[illegible]గు మంటి[illegible]మూర్తి

వీంకఁగొఁద నేమి సంధిఁగావింప నొండెఁ
బోరుబొసఁగింప నొండె నీభారమయ్య.

ఐనను మహాజనసమాజంబగునహంకర్తృత్వంబున నానుడువుపలుకు లుపదేశంబని తలంపక యాకర్ణింపుము.

క॥ చిరభుక్తమైన నేల న, చిరానుభూత యగు ప్రేయసింబలె బలవ
త్తర మగు విధిచేఁ గాకెవ్వరు విడువం జూతురయ్య వసుదేవసుతా.

అందును భీష్మద్రోణ కృపాశ్వత్థామప్రముఖ నిఖిలమహారథికసమవష్టంభనద్విగుణీకృతాపకరివిక్రమగర్వుండును నయవినయవశీకృతసకలరాజచక్రతోష్టూయమాన సంపత్పర్వుండును దుశ్శాసనాది సహోదరశతకభుజాపరణసంభావిత సహజధైర్యప్రాసాదాసాదితరాధేయాభిధేయ సింహాసనాసీనుండును సహజదుశ్శీలకపటసదుపాయానుశరీవీకృతతాతుండును నగు సుయోధనుండేల విడుచును!

గీ॥ వాఁడియములు మోపినంతైన వసుధ యొసఁగఁ
డనుచు సూచించెఁగద సంజయుని మొగమున
పాలనక నిక్కమైదూళ్లె చాలుననిన
లబ్ధిలేదుగదా! యేల లాఘవంబు.

అది నాలోఁచిన తెఱంగది యిట్లుండ సభాముఖంబునఁ గులవృద్ధగు గాంగేయునితోడను గులాచార్యుం డగు కుంభసంభవునితోడను నామాటలుగా నిట్లనుము.

ఉ॥ సూతుని మైత్రిచేఁ బగకుఁ జొచ్చినగొంటు సుయోధనుండు మీ
రాతనిపట్లవా రగుట న్యాయము! గాండివధారి నయ్యు నే
భీతిలుచుంటి నేమనుచుఁ బెద్దలతో నని సేయువాఁడ నో
తాత! గురుండ! మీరయిన ధర్మముగాదని మందలింపరే!

అట్లు మందలింపఁ జాలరేని—

గీ॥ పౌత్రులే యొనరించిరి రపాయమనుచు, ధాత్రులే చే[illegible]మనుచు
వడఁదనోఁ దలపోయక యిండభయము, సద[illegible]మాపాయకము రే

కృష్ణు॥ శమదశాత్రవకులఘనాధరనకులా! నకుల![illegible]యభిప్రాయ మేమి!

నకు॥ జనార్దనా!

గీ॥ అడవిలోనున్నవేళ రాజ్యాశ మనకు, లేదు వారికి దుర్బుద్ధిలేదు నిజము
కష్టములకోర్చి మనకు భాగంబుగోరు, నప్పటికి వారికిట్టి దురాశపుట్టె.

చ॥ అహమిక చేత నట్లుకబురంపిన నంపిరిగాక యెన్న గో
గ్రహణమునాఁటఁ గోలె మది గర్వము దోఁగక పోరు పాండవ
ప్రహరణకేళిఁ గరంబు బొడలిపట్టుకు నాఁటినద్రోణుఁడుం బితా
మహుఁడును దక్కువారలును మాన్పుమ రేగతి సంధి సేతకున్.

పోరికిం గాలు ద్రవ్వుకుండుటకు మనబలంబు మాత్రము సామాన్యమే! ధర్మతనయుండును విల్లుపూని నిలిచిన నెదురువాఁడెవ్వఁడు? తక్కినపాండవులయు విరాటద్రుపదదృష్టద్యుమ్న కాశిపతి చేదిపతిప్రముఖు లగుమహారథులయుఁ జక్రరక్షకుఁడ వగు నీయొక్కయు బలపరాక్రమంబు లెఱుంగనివారే! ధర్మతనయుండు సంధికిం జోర నీఁడను గట్టితలంపు గలిగి యున్నంతవట్టును వారిట్టి ప్రగల్భంబులే పల్కుచుందు రఘునమ సంధినడపుచు యుద్ధమునకుఁగూడ రంధి నడపుచుండుము.

ఉ॥ పోరికి సిద్ధమై యడుగఁ బోయినవారము గాన వారు మా
దారికి రాకపోవుట విదారిత కౌరవకంఠరక్తధా
రారమణీయరక్తిమ మరాళకరాళపృథాకుమారసే
వారతి వీఁగియున్న కరవాలములం బనుపోఁగ నుండినన్.

(తెరలోఁబెద్దకలకలము తరువాత)

క॥ ఆసన్నంబయ్యెను మురశాసన! దేవా, ప్రయాణసమయం బిదె భే
రీసముద్ధత మగురవము ది, శాసము దాయంబు వగుల జయముగ మ్రోఁగెన్

కృష్ణు॥ ఇదిగో! వచ్చుచున్నాను. చిన్నబావా! సహదేవ! నీతలంపు వ్యక్తీక
రింపుము

సహ॥ క॥ అడిగితిరిగానఁ జెప్పెద, విడుమట ధర్మంబుగాని విషయము గానన్
మడిచెదఁ దప్పున్నను లో,విడుకొని నాపల్కులు క్షమియించుఁడు రటంచున్

ఉ॥ భీజతినంబు వచ్చెనని పెద్దలు నల్గురు కూడి చేసినం
గా దనరాదుగా కపుడు కౌరవనాథునితోడ వేడుకన్
జూదములాడి ధర్మతనయుండు సమస్తముఁగోలుపోవ భా
గోవము సేగతిం గలుగునో మనకచ్యుత నిర్ణయింపుమా.

పాంచాలీపరాభవంబుగా నాఁటికే యుండె మనరాజ్యంబు మన కిచ్చెనంటి రేని

మ॥ విహితంబే పృథివిం గలట్టిరకళోర్వీనాథులం జూడ ద్రౌ
పది కయ్యంధనృపాలకుండు పరిభావంబైన పైనిచ్చుటల్
గదయున్ గాండివమున్ ధరించువారలే కంజాక్షి యార్జించిన
ట్టిది నీ. నీ యని రోయ కక్కటికకూటిం జేర్చి నాసింతురే?

పోనీ! మాయాదురోదరంబునన్ గెలిచిన గెలుపు గెలుపు గాదంటి రేని

మ॥ అభిమానంబు గలట్టిరాజుల కసత్యాలాపముల్ కూడు నే?
ప్రభువుల్ గారె నలాదు! లీకరణిఁగాఁ బాటించిరే? గెల్తురే
యుభయుల్ జూదములం! బరాభవము రానోడొందువాఁడేల ధ
ర్మభయంబుం గొని గెల్చువారలది ధర్మంబంచు నగ్గించెదున్!

కావునఁ బాలుమాట తలపెట్టక బలపరాక్రమంబునకు ఫలంబుగా రణభేరి మ్రోగింపుఁడు.

మ॥ వీర యొక్కఁడేన నేటిమాట? బలవంతుం డెవ్వడో వాని దే
ధర; పోరన్ జయమో పరాజయమొ రాదా? గెల్చి రాజ్యంబులం
దలు మెచ్చన్ ధరయేలుకొంద మటు కాదా? చచ్చి స్వర్గంబునం
దిరుగన్ వచ్చును మంచిక్షత్రియుల కింతే యొండు లేదెచ్చటన్

కృష్ణు॥ (చేతితోఁ జఱచుచు) బావా! చిన్నవాఁడవైనను నామనసు వచ్చినయ
ట్లంటివి

సహ॥ వాసుదేవా! యీసంధికి సుయోధనుం డొడఁబడఁడేమోయని మాయన్నలును నీవును గడుఁజింతిలుచుంటిరిగాని యతఁ డంగీకరించుట కేవిధమైన సందేహమును లేదు. ధర్మవిదులైన మాయన్నలు యశంబు సంపాదింతురు గాక!

ఉ॥ అన్నలు ధర్మవర్తను లటన్నయశం బొకఁడున్నఁజాలు వా
రన్నరనాథుసంధికయి యాసపడింతురుగాక వారిలో
నెన్నటికేని యాలమది యే నొనరింపక తీర దట్లు కా
కున్నఁ బరాభవమ్ము దునునో? తలద్రౌపది యెత్తు నేర్చునో?

ద్రౌప॥ అన్నా! దీనశరణ్యా! యీయాఁడుకుయ్యికూడఁ గొంచెమాలింపుము. వేది మధ్యంబునంబుట్టి ద్రుపదరాజునకుం బట్టినై ధృష్టద్యుమ్నునకు సోదరినై

స్వయంవరంబున సకలరాజన్యచక్రంబులం జించి చెండాడిన మేటి దొరలైదుగురకుం గులసతినై విశేషంబుగా నీకుం జెలియలినైన యొక్కకులపాంసనుం డంటరానిసమయంబునం గొప్పవట్టికొని యీడ్చి కొల్వులోపలం గట్టుపుట్టంబు లూడ్చి పరాభవించిన నోర్చితి; పండ్రెండు వత్సరంబులు వనవాసంబును నొకయేడజ్ఞాతవాసంబును సలిపితి; ఇన్నియిడుములకోర్చి బ్రతికియున్నందుకు ఫలముగా నాకౌరవచండాలురచావు వినుట తప్పం దక్కిన కల్మిలేముల కాశించుదానం గాను; వేయేల! యిమ్మేటి మగలకుం బౌరుషంబు వచ్చుననికదా! నేటికిని దుశ్శాసనార్థచ్ఛిన్నంబులగు తలవెండ్రుకలు ముడువక కట్టుపుట్టంబువిడువక జీవించుచుంటి; ఇప్పటికిని నాప్రతికూలదైవంబు వదలి నానోములు ఫలింపకున్నవి.

కృష్ణు॥ అమ్మాయీ! యింకం జాలింపుము. నీమనోగతం బెఱుంగుదు.

గీ॥ మున్ను నీవు సహించినయన్ని నాళ్లు, సైప నక్కఱలేదు సంతాపభరము
వచ్చుచున్నది నిజము నీవతెసకురుక, శత్రులుగూడ నేడ్చు కాలము పురంధ్రి

(తెరలో) “ఆసన్నంబయ్యెను, మురశాసన” అను పద్యము మరలం జదువుదురు.

కృష్ణు॥ బావలారా! నాకందఱు సెలవిండు. ముహూర్తము దాయవచ్చినది.

(అందఱును గొంతదూరము సాగనంపుదురు.)

ధర్మ॥ (తనలో) కురుకులదేవతలారా! ఓపంచభూతములారా! నాయెడల దయయుంచి మావంశము నాశీర్వదింతురుగాక.

చ॥ పరమకృపాళు మాయుభయపక్షమువారికిం జుట్టముం జరా
చరమయమైనయీజగము సర్వముం బ్రోవంగ జాలువాని ధీ
వరు వసుదేవనందనుని వారలయొద్దకు సంధి సేయం గ్ర
మ్మర నిదె పంపుచుంటి బలిమాలుదు యుద్ధభరంబు మాన్పంగన్.

(ప్రకాశము)

గీ॥ తిమ్మియనం దిమ్మయగు నిది బ్రిమ్మయనంగ, బ్రిమ్మయేయగు నీవు, వేపలుకులేల
యిచ్చవచ్చినయట్లు చేయింపుమయ్య, యిరుతెగలలోనంగాని వారెవరు నీకు

(అందఱును నిష్క్రమింతురు.)

గద్య—ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వరులచే రచింపంబడిన
పాండవోద్యోగమునందు ద్వితీయాంకము.

పాండవోద్యోగము.

తృతీయాంకము.

—:O:—

(పిదప వృద్ధపురోహితుండు ప్రవేశించును.)

వృద్ధ॥ గాంధారీసహితుం డగు నాంబికేయునిచే సపరివారంబుగా మురారిం దనయింటికి యథావిధిగాం దోడుకొని రమ్మని నేనే నియోగింపంబడియు మధ్యముపుత్రుండగు త్రివేదిం బంపించితి. పెద్దవాడగు ద్వివేదిని రాజాగారంబుననే యుండ నియమించితిగదా! ఇంకం జంటివాడు చతుర్వేదియు నేనును మాయింటి కతిథులై చనుదెంచిన మునీంద్రులకుం దగిన యాతిథ్యముం గావించుచుంటిమి.

ఉ॥ ఎన్నఁడు రాని పెద్ద లిపు డింటికి వచ్చిరి వారి డించి నేం
జన్న కపింతు రాన్నృపతిసద్మములోనికిం; బెద్దవాడ నా
టన్నను బిల్వనంపి రకటా! యిపు డేమియొనర్చువాడం, గా
నున్నది కాకమానదు సుయోధనుం డేమియొనర్చునో తుదిన్.

గీ॥ సత్యవతి పెంచెనంట మున్ను జనని లేని, పిల్లవానిని మాతండ్రి నెల్లయాజి
నంబికాదేవి పెంచెనన్నట్లనొక్క; యీడువారము ధృతరాష్ట్రనృపతి నేను

కావునం జిన్ననాంటనుండియు నతనికి ముఖ్యమిత్రుండనై పౌరోహిత్యంబు పేరిసామ్రాజ్యమే యనుభవించితి. శ్రీకృష్ణునిరాక సంధికొఱకనియెఱింగి నాతో నేమేమో యాలోచించుటకే కాంబోలు వైయాసకి నాకుం గబురంపె; ఇంతకు గొఱుకరాని కొయ్యలు సుయోధనాదులు తండ్రిమాట వినరు. భరతకులంబునకేదియో చేటుమూడినది. ఛీ! ఇంతదిక్కుమాలినయాశకూడదు. పాపము పాండవులుబిచ్చగాండ్రవలె నైదూళ్లిచ్చినం జాలుననంగా నేల యీరాదు? సాక్షాత్పరాత్పరుండు కృష్ణుండు సంధిచేయవచ్చెనని యంగీకరించునేమో (పెదవివిఱిచి) అచ్చే! వీనికి గురువులేడు దైవములేడు వీని నింతనాంటనుండి యెఱుంగుదును

గీ॥ కర్ణుం డనుకర్ణధారుం డే కడకుం ద్రిప్పు
నాకడకుం బోవుం గురునాథుం డనుకలంబు
పలుంగు లాతనితమ్ము లాపదవపలుపు
లాదరికె లాగం జూచెద రనుకలంబు.

ఓరీ! శకునిగా! నీవే యీభరతకులనాశంబు దెలుపు తిత్తిరిశకునివి. ఓరాధాకుమారా! ఒడలికవచకుండలములుకూడఁ దెగఁగోసి యిచ్చిన మేటిదాతవు శరీరములే వేలుగాని నీవే సుయోధనుండవు సుయోధనుఁడే నీవు కావున

ఉ॥ ఈగతి వెన్కఁదీయక మహీంద్రశయానుఁడు పాండుపుత్రభూ
భాగము సంధిపేరిటి నెపంబున నిన్నడుగంగ వచ్చెఁ జూ
(ఆలోచించి) అయ్యో! ఎంత నొప్పిసైతిని నిన్నది యొక్కటియు కోరఁదగనిది,
భాగము మాటటుంచుము సెబా సవమానము సేయకుండఁగా
నేగతి వచ్చెనో యటులనే చన నిచ్చినఁ జాలుఁ గృష్ణునిన్.

(ఆకాశమువంకకుఁ జెవియొగ్గి తనలో) ఏవరోతలుపుదగ్గఱ బిగ్గఱగా నఱచుచున్నట్లున్నారు (ప్రకాశముగా) ఎవరయ్యా! అఱవఁబోకుఁడు మార్గాయాసంబునం బడలి జడదారులు కునుకుచున్నారు. (మరలనాకసమువంకఁ జెవియొగ్గి తనలో) ద్వివేదిమాటవలె నున్నదే! (ప్రకాశముగా) నాయనా! ద్వివేది! పెరటితలుపు దారిని రమ్ము. ఈగుమ్మము తెఱచుటకు వీలులేదు.

ద్వివేది॥ (పెరటితలుపుదారిని బ్రవేశించి) తండ్రీ! నమస్కారము.

వృద్ధు॥ సుఖీభవ (ఆశీర్వదించి) నాయనా! మురారిని యథావిధి పురస్సరంబుగా మన త్రివేది మాసలిరాచనగరికిం దోడికొనివచ్చెనా! అచటివిశేషము లేమి?

ద్వివేది॥ ఇప్పటి కేవియును లేవు.

చ॥ విదురునితో నెదుర్కొని త్రివేది యొనర్చిన యర్ఘ్యపాద్యసం
పదఁ గొని వారితోఁ గలసి పట్టణకాంతలు చల్లుసేసలె
ల్లఁ దనశిరంబునం బడ విలాసముగాఁ జనుదెంచెఁ గామినీ
ముదముఁడు శౌరి మత్తగజమందగతిన్ ధృతరాష్ట్రునింటికిన్.

వృద్ధు॥ తరువాతఁ దరువాత.

ద్వివేది॥ మత్సమర్పిత చందన తాంబూలాదులు కరంబునం దాఁకి సర్వశృంగారితం బగుబంగారుగద్దె మీఁద గూర్చుండి చుట్టుం బరివేష్టించి యున్న తాసనంబుల నున్న మనవారలతో వచితప్రసంగంబు గావించుచుఁ గొంత తడవుండి——

క॥ విదురాదులయింటికిఁ జని, యెదఁ గా కనిలేచి యంధనృపదంపతులం
జదురున వీడ్కొని కుంతీ, సదనమునకుఁ జనియె విదురసహితుం డగుచున్.

వృద్ధు॥ కన్నకొడుకులు కానలపాలై గుందుచుండ దాయాదులయింటం గుడుచుచు నడలుచున్న కుంతి కన్నుల కిదియే మొదటిపండువు. తరువాతఁ దరువాత.

ద్వివేది॥ తరువాత దుర్యోధనుమందిరంబునకుం బోయి యచట "విందారగించు" మని యెంత వేఁడినను బగఱయింటఁ గుడుచుట తగదని తగినసమాధానంబు చెప్పి విదురునింట భుజించుటకుం జనియె, నేనును మరలి వచ్చితిని.

వృద్ధు॥ శ్రీకృష్ణుఁ డేగునప్పటికి రారా జేమిచేయుచున్నాఁడు?

ద్వివేది॥ కర్ణశకుని సైంధవ ప్రముఖులతోఁ గొల్వు దీర్చియున్నాఁడు

వృద్ధు॥ (పెదవివిఱిచి) కావుననే శ్రీకృష్ణుఁడు కౌరవరాజు నవాదరించినాఁడు. అదిగాక మొదటినుండియు బలరామునకు సుయోధనునియందును శ్రీకృష్ణునకుఁ బాండవులయందును నభిమానమెక్కుడు. ఈయభిమానముల కతమున నేకదా! ఆపెండ్లి కన్ని చిక్కులు ఘటించినవి?

చ॥ "పరమదరిద్రుఁడే నొసఁగఁ బట్టిని ఫల్గునమౌళి" కంచు సం
బరపడి సీరి లక్ష్మణ కుమారకు నేరి యొసంగెఁ బెండ్లికిం
దరలితి మావివాహపు విధానము లేమనఁ! జావుఁదప్పి వ
చ్చిరి దార, లాఘటోత్కచుఁడు చేసె వివాహము పార్థసూతికిన్.

ద్వివేది॥ వెనుక సుభద్రమ్మగారినిఁ గూడ బలరాముఁడు దుర్యోధనునకే యీఁదలంపఁగా గృష్ణుఁడు పార్థునకుఁ బెండ్లిచేసె నని విందుము.

వృద్ధు॥ అవును మొదలనుండియుఁ గృష్ణునకుఁ బాండవులయందే పక్షపాతము.

ద్వివేది॥ నాకు సెలవిండు త్వరగ భుజించి మరల సభాముఖంబున కీఋషుల నందఱిని వెంటనిడుకొని పోవలయు.

వృద్ధు॥ రాయబారపు సభయేనా! భీష్మాదికులవృద్ధులును ద్రోణకృపాశ్వత్థామాది గురుపరంపరయు శకుని మొదలగు బంధువులును కర్ణవికర్ణాదిసామంత రాజులును దుర్యోధనాదికుమారులును గొలువఁ బుట్టినది మొదలాంబికేయుండు

జేయు నోలగంబులలో నిదియే నిండోలగంబు (తనలో) నేనుగూడ మెల్ల
మెల్లన నేగుదునా (ఆలోచించి) కననా! విననా!

గీ॥ సుదుకుమారు పల్కులాలించెద నటన్న, నతనిరూపుచూతునా! యటన్న
కనులు కానలావు వినరావు కర్ణంబు, లేమిచేయువాఁడ నేగినేను.

ద్వివేది॥ అయ్యా! నాకు సెలవిండు నేనుమరలవచ్చి సర్వము వినిపించెద.

వృద్ధు॥ మంచిది నేనును రవంతసేపు విశ్రమించెద. (నిష్క్రమింతురు)

ఇది విష్కంభము.

(పిదప భీష్మద్రోణులతో గాంధారీసహితుఁడైన ధృతరాష్ట్రుఁడు ప్రవేశించును)

ధృత॥ (తనలో)

క॥ దుర్యోధను నంపితి శుభ చర్యన్ శ్రీవాసుదేవు సభకుఁ బిలువఁగన్
మర్యాదగఁ బిలుచునో యీ, యార్యేతరుఁడతనిఁజెనకి యవమతి గనునో.

(అంత విదురసాత్యకుల చేయూతఁ గొని శ్రీకృష్ణుఁడును వెనువెంట దుర్యోధనాదిదుష్టచతుష్టయమును కృపాశ్వత్థామవికర్ణులును బ్రవేశింతురు. భీష్మాదులందఱును లేచి నిలుచుందురు.)

భీష్మ॥ వాసుదేవా! నీవాయాసనము నధిష్ఠింపుము. (చేతఁజూపును.)

కృష్ణ॥ (చేతఁజూపి) ఈ సభావిశేషములఁ దిలకింపఁగోరి నానాదిక్కులనుండి మహామును లనేకులు వచ్చియున్నారు ముందు వారికాసనము లేర్పఱిచి పిదప మనము కూర్చుండుట యుక్తము. (ఆకాశమువంక జూచి) మఱియు

క॥ నాకమునుండి వచ్చిరి, లోకైకనుతుల్ మునీంద్రులోకము వారిన్
జేకువమై నర్చించి క, దా! కూర్చుండుటకు మనకు నవకాశ మగున్.

(నారదాదులు ప్రవేశింతురు అందఱును గూర్చుందురు. కర్ణదుర్యోధను
లొకటేయాసనము నధిష్ఠింతురు.)

కృష్ణ॥ (చిఱునవ్వునవ్వుచు) మామా! సత్యవతీపౌత్ర! ధార్తరాష్ట్రులకును బాండవులకును సంధిగావించి యీరాజలోకము నెల్లఁ గాపాడుమని నిన్ను యాచించుటకై పాండవదూతనై నీయొద్దకు వచ్చితిని.

క॥ తమ్ముని కొడుకులు సగపా, లిమ్మని రటు లిష్టపడవ యేనియు నైదూ
ళ్లిమ్మని రైదుగురకు ధ, ర్మమ్ముగ నీతోఁచినట్లు మనుపుము వారిన్.

క॥ తనయుల వినిచెదవో యీ, తనయులతో నేమియని స్వతంత్రించెదవో
చనుమొక దారిని లేదే, ననియగు వంశక్షయంబు నగుఁగురునాథా.

మ॥ చదువున్ నీతియు శాంతి దాంతియు విశేషఖ్యాతియుం జాతురీ
కదనాటోపములుం గలట్టి నృపలోకంబెల్ల నగ్గించుసం
పద సొంపారుకులంబు మీకులము, మీవారందఱున్ నిత్య స
త్యదయాశాలులు కీర్తి నిల్పుకొనవయ్యా! పాండురాజాగ్రజా!

చ॥ పతితులు గారు నీయెడల భక్తులు, కుంతలుగారు విద్యలం
జతురులు, మంచివారు, నృపసంతతికిన్ దలలోనినాల్కలు, అ
చ్యుతునకుఁ గూర్చువారు. రణశూరులు, పాండవు లట్టివార లీ
గతి నతిదీనులై యడుగఁగా నిఁక నేటికి సంశయింపఁగన్

ఫలితార్థంబుఁజెప్పితి నట్లుచేయఁదలంపనిచో వారేగురును ద్రౌపదియు వేర్వేర నీతోఁజెప్పుమనిన మాటలు ప్రకృతానుపయోగంబు లగుటంజేసి విరమించితి.

ధృత॥ అల్లుఁడా! వాసుదేవ! సర్వమెఱింగియు నన్ను నెపపెట్టుచున్నావు.

ఆ॥ గ్రుడ్డినగుటచేతఁ గొంతకాలంబేలెఁ, బుడమిఁ బాండురాజు; కొడుకు లిప్పు
డేలుకోఁ దొడంగిరీకారణంబున, గ్రుడ్డిదయ్యె మాటగూడ నాకు.

క॥ కొడుకులు తండ్రుల మాటల, కడుగైనను దాఁట రనెడియశమున కీభీ
ష్ముఁడె చిట్టచివర మావం, గడము జనించినది మొదలు కంసధ్వంసీ!

విదు॥ (జనాంతికము) అన్నా! నిన్న శ్రీకృష్ణుని రాకవిని పరమానందంబునంది యయ్యవసరమున "కదియిచ్చెద నిదియిచ్చెద" నని యుప్పొంగితివికదా! యీ యైదూళ్లను నతనికే యిచ్చితి నతఁడొని యీకయ్య మాపరాదా! మనకిట్టి సమయము మరలఁ దటస్థింపదుసుమా! యోజించుకొనుము.

ధృత॥ (వినీవిననియట్లూరకుండును)

కృష్ణ॥ (తనలో) ఈముదుసలి యప్పుడే తనవాచాకౌటిల్యమును జూపించుచున్నాఁడు (ప్రకాశముగా) ఎఱుఁగుదు నైనను బెద్దవాఁడవని విన్నవించితి.

ఉ॥ అట్టికులంబునం బొడమి యట్టి మహాత్ముఁడు పాండురాజుతోఁ
బుట్టిన నాఁడుగాఁ బుడమిఁ బొంపిరివోఁకఁగ నేలినట్టి నీ

కట్టిన పాపమెట్టిదియొ కష్టము రానయియుండెఁ బుత్త్రులం
బట్టి, యి దెట్టు లీఁగఁగవొ పార్థివసత్తమ! నీతివిత్తమా!

నీయోపినకొలఁది చెప్పిచూడుము, కార్యము దుర్భరంబు కావున నింతగా నీతోఁ గూడఁ జెప్పవలసివచ్చినది. వారిచే శుశ్రూషనే చేయించుకొనెదవో సంగరమునే చేయించుకొనెదవో యది నీయం దున్నయది. ఇందులకును నందులకు వారు సంసిద్ధులై యున్నారు.

ధృత॥ వాసుదేవా! నాయోపినంత నీయెదుటనే యుపదేశించెద.

కర్ణు॥ నందనందనా! అతఁడు పాపమే గట్టెనో పుణ్యమే గట్టెనో ప్రకృతము మన కది విచార్యము కాదు అధికప్రసంగము గావించుటకుఁ బ్రాజ్ఞులొప్పరు దూతవైవచ్చినవాఁడవు నీవక్తవ్యాంశ మేదో చెప్పుకొనుము.

భీష్మ॥ (కోపముతో) ఓయీ! సూతపుత్త్ర! నందనందనుని మాటటుంచుము నీకీయధికప్రసంగమునకై యెవ్వరధికారమొసంగిరి?

క॥ చెప్పనొరకొన్న విషయం, బాపో! తప్పో! ముగింపకుండఁగ నడుమం
దప్పనుట తగునె సభలో, నెప్పుడు గుఱునంత వానికేనియుఁ గుమతీ!

ద్రోణు॥ రాధేయా! శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రుని పాపమునకుఁ గారణము చెప్పనే చెప్పినాఁడు, మఱియుఁ జెప్పవలసినఁ జెప్పఁగలఁడు, నడుమ నీకీదుండుడు కెందులకు!

చ॥ సరసముదారి శోకదరిశక్తియెఱుంగక పాడిమాలి భూ
వరునకుఁ గూర్చువాఁడనని వా యెటు వచ్చిన నట్లు పేలఁగా
నురు వరు దెంచునో! యెటు లహో! యని మెత్తురొ! సూతపుత్త్ర! న
ల్వురు చటతోఁ బ్రేలఁగా నడువఁబోవిది యెచ్చటి పాపకర్మమో.

దుర్యో॥ (ఊరకుండు మని కనుసన్న చేయును)

కర్ణు॥ (ఏకసక్కెముగా) ఓకుంభసంభవా! ముదిమిచే మది తప్పిన గాంగేయుని తోపాటు నీకును మతి పోయినాయేమి.

శా॥ కూడుం గుడ్డయొసంగి పోషించువిభు నొక్కం డెవ్వఁడో వచ్చి దూ
ఱాడం జూచిన నూరకుండుటకు ద్రోణాచార్యుఁడో భీష్ముఁడో

కాఁ డీకర్ణుఁడు; లోన నొండుఁబయి నొక్కం డూహ లేకుండ నీ
మోడం బ్రాణములైన వీడుటకు వీఁ డున్నాఁడు సిద్ధంబుగన్.

ద్రోణు—క॥ అతినివృద్ధత్వమ్మున, నీతారుణ్యంబు మాకు నీకును ధనువున్
జేతఁగొను వారికెల్లఁ బ్రఖ్యాతనగురుఁడైనఁ బరశురాముఁడె యెఱుఁగున్.

అశ్వ—ఓయీ రాధేయా! సుయోధనదయాసంపాదితాంగదేశసామ్రాజ్యధౌరేయ! సేవకుఁడ వగు నీకుఁ జితంబులగు ధర్మంబులు భీష్మాదులకుఁ గూడ నుపదేశించుచున్నావు. న్యాయపక్షపాతులకుం బ్రభుచిత్తానుసరణం బనావశ్యకము.

ఉ॥ గొంటుతనంబుచేఁ దలఁపఁగూడనిచెయ్యులు చేసె రాజు నీ
యంటున నిక్కుమంచు సభనందఱకున్ విశదంబు చేసె నీ
కంటెన మూర; పల్కుబడి కందువచందము లేకయున్న నీ
వింటరపాటుఁ జెందుటకు హేతువు చెప్పుము సూతనందనా!

వికర్ణ—ద్రోణాత్మజా! న్యాయపక్షపాతులకుం బ్రభుచిత్తానుసరణం బనావశ్యకం బని కదా! యిప్పుడుగ్గడించితివి. కాని యిది యీ గాంగేయాదులయెడలం బ్రయోగింపఁ దగనిది యేమంటివేని.

మ॥ అభిజాతత్వము కల్గుచాన సతి యంతై యుండఁగా దుర్మదా
రభటిం గొల్వున కీడ్చి తెచ్చి కటివస్త్రం బొల్వఁగా "దాసి వీ
సభలో నిందు వసింపు" మంచుఁ దొడ యాస్ఫాలింపఁగాఁ జూచి రా
జభయంబుం దిగఁద్రావి యేని కిది దుష్కార్యం బనం జాలిరే.

అశ్వ—ఓయీ! వికర్ణ! అదియొకగొప్ప కార్యమని సుయోధనాదులం బ్రశంసించిరా? నీవు నాలుగు ధర్మవాక్యములు నాఁడు నుడివినంతనే వారికన్నఁ బెద్దవైతివా! దాని కంతకుం బ్రథమకారణంబు నీతండ్రియే కదా!

క॥ మోహితులు కన్నుఁగానక, సాహస కృత్యములు చేయుసమయంబున ని
ర్వ్యాహకములగునె వలదని, బాహిరముగఁ జేయు ధర్మవచనములెందున్.

కావునఁ దులువలొనరించు దుష్టచేష్టలు నివారింపఁ బూనుకొంటేఁ బెద్దల కూరకుంటదురయె! పరమధర్మము. "అత్యుత్కటైః పుణ్యపాపైరిహైవ ఫలమశ్నుతే" యని శాస్త్రంబులు వాకొనుచున్నవి.

చ॥ చెనఁటులు చేతఁగాని పనిచేసి కొలంబునకెల్లఁ గీడు మూఁ
డునటులు మించినందుల కిటుల్ చనుచెంచె ఫలంబు తోడుతో

జనకుఁ గొల్వ వచ్చిరి కుతూహలి నేఁటికిఁ బాండు రాజవర
దనులు చలంబు మీఱఁ గదనంబునకుం గురురాజుమీఁదికిన్.

దుర్యోధనుండు సకుటుంబముగా నశించు నుపాయంబులంగరాజనకుం దప్పఁ దక్కిన వారికిం దెలియవు. లేదేని.

ఉ॥ కచ్చయ మాన్పి కౌరవులఁ గాచుతలంపున సంధి సేయఁగా
మచ్చిక నేగుదెంచి హరి మంచియుఁ జెట్టయుఁ జెప్పుచుండఁగా
నచ్చపురాజభక్తి గల దంతయు వెల్లడి చేయుభంగి నీ
మచ్చరి సూతపుత్త్రుఁ డభిమానముచేఁ గలహింప నేఁటికిన్.

కర్ణ—(ఎక్కసక్కెముగా) నిరభిమానబ్రాహ్మణకులసార్వభౌమ! లక్షులమాత్రపరిజ్ఞాత ధనుర్వేదపార! ఆచార్యపుత్త్ర!

చ॥ కదనము సేయ వచ్చిరని కంది ముకుందుని మాటచొప్పునం
బెదరి సుయోధనుండు తనబీరము నీరముపాలు చేసినం
బెదరఁగ సూతనందనుఁడు పేఁదుబు గాఁడు చతుస్సముద్రముల్
చదరముగల్గు నీపుడమి శాత్రవశూన్యముఁ జేయకుండఁగన్

అశ్వ—(పట్టరానికోపముతో) ఓరీ అలీక వాచాల! రాధానందనా! ఇంకెన్ని నాళ్ళు బీరములు పల్కెదవురా?

మహాస్రగ్ధర—విలయాంభోదాంబుధారావిసరమువలె నుర్వీవియన్మధ్యభాగం
బులు నిండన్ వేలుబాణంబులను వదలు విల్కాని గాండీవి ''కర్ణా!
నిలుమోరీ! పాఱఁబోతా! నిలునిలు'' మనుచున్ నిన్ను వెన్నాడఁజూడం
గలకాలం బేగుదెంచెం గ[illegible]ము వల దుగ్రింపుయుద్ధంబునందున్.

ధృత—తండ్రీ! గురునందన! మనముందఱముం గార్యార్థులమై వచ్చినవాసుదేవు నావలకుం బంపు యోజ యోజింపవలయునుగదా! మీ కీ యకారణపరస్పర కలహము లేల? రాధేయా! నీవిఁక సమాధేయవాక్యంబులకై ప్రయత్నింపకుము. పెద్దవాఁడ ననియయిన మీ రెల్లరు నావిన్నపము చెల్లింపుఁడు (చేతులు సాచి వెతకుచు) సుయోధనుఁ డెక్కడ? నాయనా! దగ్గఱకురమ్ము.

దుర్యో—(తనలో) ఇతఁడేమేమో కొఱగాని పలుకు లుపదేశించును. కానీ! విందము (తండ్రియొద్దఁ గూర్చుండును.)

ధృత—కుమారా! (చేతులతో దగ్గఱకుఁ దీసికొని)

మ॥ ఇంద్రియ దుర్మదంబు మొదలేఁదగఁ ద్రుంచి మనంబు వంచి ని
ష్ఠం ద్రిగుణంబు వాపెడు విచారము సేయుమునీంద్రు లేదయా
పాండ్రునిరూపుఁ జూచుటకుఁ జాలక కుందుదు రట్టివాఁడు వ
చ్చెం ద్రుహిణేంద్రవందితుఁడు చేరువకుం బని గల్గి దూతయై

కావున నయ్యనఘుమాటలు నిరాకరింపక ప్రత్యుత్తరము చెప్పుము.

దుర్యో—నేఁడు క్రొత్త లేమున్నవి? వెనుక సంజయుఁడు చెప్పినమాటలే యాతఁడును జెప్పును. అందులకు నేనంగీకరింపనని యెఱుఁగనివా రెవ్వరు?

ధృత—తండ్రీ! అట్లుకాదు భీష్మ ద్రోణ కృపాశ్వత్థామప్రభృతు లగుమనమహారథికు లందఱును సంధి కొడంబడుటయందు కృతనిశ్చయు లయి యున్నారు. వారైనను—

శా॥ ''ఐదూళ్ళిచ్చినఁ జాలుమా'' కనిరఁట న్యాయంబుగా నేల దా
యాదద్వేషము? మేటిసంగరము సేయం జాలుదే? నీకుఁ ''గ
ర్ణాదుల్ గల్గ భయంబికేల'' యను ధైర్యంబుండెఁ గాబోలు నే
డేదీ! తెల్పుము కవ్వడిం బొడువ వారెవ్వారొ నాయుందరన్.

గాంధా—కుమారా! మీతండ్రిగారిమాటలు వినుము పెక్కుదేశంబు లుండఁగా నైదూళ్ళు వారికిచ్చినంతనే నీకుఁ గొదవ యగునా! పెద్దలమాటలేల నిరాకరించెదవు? చిరకాలమునుండి తలఁచుగా నీకురువంశమున రాజ్యము కనిష్ఠకుటుంబమందే నిల్చుచున్నది. యయాతి సుతులలో జ్యేష్ఠుం డగుయదునృపాలుఁడు మదోన్మత్తుఁ డగుటంజేసి యతనికి రాజ్యంబు రాక పితృభక్తిరతుం డగుపూరునరపతి కయ్యది సం[illegible]చె. పదఁపడి మీ ముత్తాతలు దేవాపిబాహ్లికశంతనులు మూగురలో రోగగ్రస్తుండగుకతన జ్యేష్ఠుఁడు ప్రజాసమ్మతుండు గామింజేసి కనిష్ఠుండయ్యును శంతనుండె పట్టాభిషిక్తుం డయ్యె. పిమ్మట దేవవ్రతుఁడు జ్యేష్ఠుం డయ్యును మీతాత యగువిచిత్రవీర్యునకు రాజ్యంబు సంక్రమించుటయు మీతండ్రిసమక్షమ్మునఁ బాండు నరపతి రాజ్యం బొనర్చుటయు నీ వెఱుఁగనివి కావు కావున లోభం బుడిగి మీరును మీఁతును బంచి కుడుచుట శ్రేయస్కరంబు. మమ్ముఁ బుట్టినదకు దిక్కుమాలిన వారిఁగా నొనర్పకుము. పెద్దలమాట విని బ్రతుకుము.

ధృత—పుత్రికా! ఇంకొక విశేషముఁ జెప్పెద నాలకింపుము.

గీ॥ లోకములు భస్మమగు సర్వలోకనుతుఁడు
ధర్మరాజగ్రసేని యతఁడు కుదురు
ధర్మమున; కాడి బొంకఁడు దారచరితుఁ
డగడువడకుము యుద్ధంబు తగదు కొడుక!

(జనాంతికము) తండ్రీ! మీయమ్మమాట నిజము.

ఉ॥ వెనుకటినుండి రాజ్య మది పెద్దకుటుంబములోన నంట యీ
మనకులమందు లేదు కనుమా! మును శంతనుఁ డెట్టివాఁడో! మ
జ్జనకుని చంద మెట్టిదియొ! సజ్జన మాన్యుఁడు పాండురాజు తా
జనపతియౌట యెట్టిదొ! విశాంపతి ధర్మజుఁడౌట యట్టిదే.

కావున నీవృద్ధాచారంబతనినే రాజుగా నాకుందోఁపించుచున్నది. నీవు మాఱు మాటాడక సంధికొప్పుకొనుము. లేనిచో సర్వమ్మును గోలుపోవుటయు లోనగు ననేక కష్టములకు లోనగుదువు.

గాంధా—ఆర్యా! వారు తమభాగంబునకై పెనంగువారుగాని యధర్మవర్తనులుగారు ధర్మమే జయించునందురు. అదియునుంగాక పితామహగురుకృపాచార్య ప్రభృతులందఱు న్యాయపక్షపాతులు, న్యాయంబున కొడంబడి పండ్రెండువత్సరంబులు వనవాసంబును నొకయేడజ్ఞాతవాసంబును సలిపి తపఃఖండిత్రపాలైకై పోరాడఁ జాలియు బంధునాశనంబునకుం జంకికదా? "ఐదూళ్ళిచ్చినఁజాలు" నని మురారి నంపించిరి, అట్టి ధార్మికుల యెదుటఁ ద్రిశూలధారి యగుశంకరుండును నిలువనోపఁడు పద్మాక్షుండు గూడ వారి పట్టైయున్నవాఁడు కావున నీ నూర్గురు తమ్ములంగాదికొని పాండవసహితుండవై జగంబు నిష్కంటకముగ నేలికొనుము.

దుర్యో—తలిదండ్రులారా! మీరు చెప్పవలసినవారు కావునఁ జెప్పిరి గాని

క॥ ఐదూళ్ళిచ్చినఁ జాలును, లేదే నని సేఁత నిజము లెండనుచుఁ దా
యాదులు గబురంపిన నే, నీఁదలఁచుట వారికోడుటే! యగుఁగాదే.

ఐనను పెద్దలమాటలు నిరాకరింపక యిచ్చితినే యనుకొనుఁడు,

గీ॥ మొదటనుండియు మేము మేమును బరస్పరాపకార మొనర్చుకొన్నట్టివార
మైతి, మొగతిఁగలియు నన్యోన్యమైత్రి, లోనిపగలును బయలిచెల్ములను గాక.

వారు బలయుతులై మమ్ముం జెనకుదు రని కలనైనం దలంపకుఁడు.

ఉ॥ సమరము సేయరే బలము చాలిన! నట్లెట్లుఁ జూచుచుండఁ బెం
డ్లము కైఁ అవారిచేఁ గటకటం బడఁ జూచుచు నూరకుండురే?
మమతయుఁ గొంకు మాన మవమానము సిగ్గును లేనివారిసా
య్యము తగునయ్య! భూమిపతు లందఱు నవ్వరఁటయ్య! చేసినన్

శా॥ రాధేయుండును నేను దమ్ములును సంగ్రామంబులో నిల్వ నా
ఖాధీశుం డరుదెంచుఁగా కెదుర శక్యంబే! వృథాభ్రాంతి గా
నీ! ధర్మంబని కాన కేగుదురె పండ్రెండేండ్లు తేజోబల
ప్రాధాన్యంబు గలట్టి రాచకొడుకుల్ పౌరవ్యవంశాగ్రణీ?

అదియునుంగాక.

క॥ తమ్ముని తనయులకుం బా, లిమ్మ నెదవయో! యమానిలేంద్రాశ్విసులో
తమ్ములు! పాండునృపాలుఁడో, తమ్ముఁడు! వివరింపుమయ్య తండ్రీ! నీకున్!

గాంధా—నాయనా! నీకాయప్రస్తుత ప్రశంసయేల! తీఁగకదిపిన డొంకయంతయుఁ గదలును. ధర్మశాస్త్రప్రకారముగ వారలకుం బాలులేదంటివేని యావచనములు చెప్పి యీసభాసదుల నొప్పింపుము.

జమదగ్ని—(జాబాలితో జనాంతికము) చూచితివా యీగాంధారిచాతుర్యము! పాండవులం గుండులని యాక్షేపించినఁ దనకుమారుల నెవ్వరేని గోళకులని నిందింతురేమో యని యా ప్రస్తావన ముగింపు మనుచున్నది కానిమ్ము. సభాముఖంబునఁ బతివ్రతల నవమానపఱచుట మనకేల?

జాబాలి—అగును తొల్లి యీ గాంధారిం బరిగ్రహించినవాఁడు మృతుండగునని కార్తాంతికులు నిర్ణయింప గాంధారధరణీపతి ముందుగాఁ దనకూఁతు నొక యజపోతమునకుం బెండ్లిచేసెనఁట! పిదప నాంబికేయునకుం బరిణయము చేసెను. ఎందుఁ జూచినను మహాత్ముల చరిత్రములు విచిత్రములు అందుఁ గౌరవుల చరిత్రము మిగులవిచిత్రము.

దుర్యో—తల్లీ! నీవు ధర్మశాస్త్ర మని యెత్తుచున్నావు. అట్లైన రాజ్యము శ్రేష్ఠకుటుంబములోనిదే గాని కనిష్ఠకుటుంబములోనిది కాదు, తండ్రిగారియవివేకమువలన మొట్ట మొదట వారి కట్లో యర్ధరాజ్యము వచ్చినది, కావున వారిప్పుడు నాపై

చూడిపెడలుచున్నారు. ఇది కేవల మధర్మము నీవుచెప్పిన చొప్పున ధర్మమే జయించుననిన నాకే జయ మబ్బుఁగాక (యోజించి) నా కాధర్మశాస్త్ర పరిశీలనమేల? రణంబున జయంబొండెఁ బరాజయంబొండెఁ గానీ నానిశ్చయంబు వినుము!—

గీ॥ పగఱ గెలిచితినేని యీజగతి నేలు, కానియెడ ననుజన్ములనుఁ గొడుకులనుఁ గొల్వ
శత్రువులు గెల్చిరేనియు సపరివార, మనుభవించెద నాకలోకానుభవము.

ఉ॥ "శౌరివచించుమాటలకు జంకినమీయుపదేశ మేను వి
న్నారము కా" యటంచు మది నాన వహింపకుఁ డమ్మరో! నవ
స్ఫారము "రాజరాజ" యనుచు సార్థకభావము దాల్చినట్టి నా
పేరు జగంబున న్నిలుప వేఁడెద నట్టుల నాగ్రహింపుఁడీ.

ధృత—కుమారా! నీవుయుద్ధమందుఁ గృతనిశ్చయుఁడవై యుంటివిఁ తోఁకత్రొక్కిన మహానాగంబులకరణి నీపయి కుబుకఁదలంచుచున్న పాండవుల బలపరాక్రమంబులు నాకడుపుం జేయి పెట్టి కలఁచుచున్నవి.

ఉ॥ "భరతకులంబు పేరు నిలుపం దగురా!" యని తల్లి వేఁడ వ్యా
సఋషి మహామనీషి మనసంతతి నిల్పెఁ గదయ్య! తాత సం
సరణము దోసియుం బరవసంబునఁ బెంచెఁ గదయ్య! దాని నే
లరమరలేఁ గుటుంబకలహంబున ద్రుంచెదవయ్య పుత్రకా.

గాంధా—తండ్రీ! వాయునందనుండు జరాసంధహిడింబకీచకులం జంపెనని విన్ననాఁటనుండియు నాకడుపు బగ్గుబగ్గుమనుచునే యున్నది. మీసహోధ్యాయు లైదుగురలో నొక్కనిచేతం దక్కిననల్వురుం జావఁగల రని మీగురుండు శపించె నని కూడ వినియుంటిని. అందుభీమసేనునిచేతం బతుటకు నీవొక్కఁడవ మిగిలియుంటివి గావున సంధిగావించుకొని నీప్రాణంబులు నిలుపుకొని మమ్మీదుఃఖపారావారముం దాఁటింపుము.

దుర్యో—తల్లీ! కుడిచికూర్చుండక యేల యిట్లమంగళవాక్యంబు లాడెదరు?

గీ॥ భరతకులమున కెలలోపంబు రెండు, తెగలవా రనిఁ జచ్చు టెందేనిఁ గలదె
సంధి చేసినఁ దప్పదే చావు; గురుని; శాపవచనంబు నిజముగా జరుగునేని.

మ॥ చన దే నిట్టిఁడ నంచుఁ జెప్పికొనకే మీసందేహమున్ దీర్పఁజె
ప్పవుకుల్ నా యువి; ద్రోణునిన్ గృపుని భీష్మున్ ద్రౌణి నాట్టెట్టి లీ

వనిలో నెంచెదో నన్ను నంత కధికుం డంచుం చెంచుమీ? యస్త్రశ
స్త్రనికాయంబులపట్ల బాహుబలధైర్యస్థైర్యశౌర్యంబులన్

మీ రింతసేపు చెప్పినను పిచ్చిసంజయుని మాటలు విన్నదిమొదలు వారికి దేవతలు గూడ సహాయు లగుదు రని చెప్పుచున్నారు అది కేవలము పొరపాటు కామక్రోధములకు వశులై గీర్వాణు లెప్పుడును వర్తింపరు అట్లువర్తించిరేని వారికి దేవత్వమే నిలువదు. కావున వారును మనుజులు, మేమును మనుజులము. సర్వవిధముల మాబలపరాక్రమంబు లెక్కుడు. భవితవ్యము నేనుమున్నే నిర్ణయించియుంటి దాని పాలించి స్వస్థతఁ గైకొనుడు.

చ॥ అనిఁ బెగటార్తుఁ బాండవులనందఱినిన్ ద్రుపదాత్మజాతుతో
వనరుహనేత్రుతో నృపతివర్గముతో నచిరంబ, స్వాస్థ్యమున్
గని పొనరింతు యజ్ఞములు, కాంచనముల్ మణు లగ్రహారముల్
ఘనులకు నిత్తు విప్రుల కఖండపదాన్యులు నన్ను మెచ్చఁగన్.

ధృత—(తనలో) అమంగళము శాంతించుఁగాక వాగ్దేవత భావికాలానుసారిణియై ప్రసరించును గాఁబోలు.

కర్ణ—తల్లీ! గాంధారరాజనందనీ!

ఉ॥ తాపసికిం జనించిన కతంబునఁ గోరికె వెన్కఁదీయునా
లాపము లాడుఁగాక వికలంబుగఁ బుత్రులతోడఁ బోఁడు; నీ
వే పెడలఁ గుమారకుల కిట్టిదుర్యుక్తులు చెప్పఁబూని తె
ట్టో పరువైన క్షత్రియకుటుంబములోపలిదాన వక్కటా.

ధృత—(తనలో) ఈ సూతనందనుని మైత్రియే నాకులంబున కింత చేటుపాటు తెచ్చినది (కోపముతో ప్రకాశముగ) ఓరీ! కురుకులకాంతారదవానలాభిధేయా! రాధేయ! ఇఁకేమి చేయించెదవురా!

సీ॥ కలసి నీరక్షీరములభాతిఁ దన రారఁ దగుబిడ్డలకుఁ బగ ల్దాపి తీవు
ధర్మరాజును మాయదారివై రావించి వంచించి జూదమాడించితీవు
ద్రుపదమహారాజదుహితను రచ్చ కీడ్పించి పుట్టంబు లొల్పించితీవు
కూడుగుడ్డకు దూరగులఁ జేసి పాండవవీరుల నడవి కన్పించితీవు

గీ॥ సంధి పొసఁగింప వచ్చిన శౌరితోడ, నడ్డదిడ్డంబు లాడించి యంపుచుంటి
విప్పవచ్చినరీతిఁ జేయింపు మాత!, భరతవంశంబు బ్రిమకు నీపాలఁబడియె

గాంధా—మహారాజా! మనసంతోషమును మందలింపఁ జాలక యొరుల దూషించినం బ్రయోజనం బేమి? మీ యన్నమాటమాత్ర మసత్యము కాదు పాండవమధ్యమునిం గెలువఁ జాలమనుచుఁ గర్ణప్రగల్భములే సుయోధనుఁ డిట్లు తెగుటకుం గారణములు.

వికర్ణ—కురుకులేశ్వర! నీకుమారునితో మైత్రి గావించిన రాధేయునకుం దగిన బిరుద మిప్పించితివి.

గీ॥ దొరవు నీకన్న కొడుకులతో సమముగఁ, బెంచితివి మాకుటుంబముఁ బేర్మి మీఱ
నీదుమాటల కెదురాడరాదు గాని, యీ వెఱుంగనిపని చేసి రెవరు చెప్పుమ.

పాండవులయందంతగా నీకు నిక్కమగు వాత్సల్యము న్నయెడల—

మ॥ పతులం దూఱఁగ నేల! వారి నిటు పిల్వం బంచి యీవేళ యు
ర్వర సర్వంబును ధారవోయఁగ స్వతంత్రత్వమ్ము లేకుంటివో!
ధరణీనాయక! యేల యిట్లతిథిచేతం బాముఁ జంపించు నే
ర్పరిచందంబున మెచ్చులాడెదవు? మీవారంద ఱాలింపఁగన్.

అదియునుం గాక—

చ॥ ఇలఁ గలసర్వరాజుల జయించిన వీరులు పాండురాజపు
త్త్రుల సిరి చూచి యోర్వమి విరోధము పూని సుయోధనుండు వా
రలయెడఁ జేసినట్టియపరాధము లన్నియు సూతపుత్త్రు నా
దలఁ బడవేయు టే నృపతిధర్మము? కౌరవవంశభూషణా!

దుర్యో—కుమారా! వికర్ణ! ముదిమిచే మతితప్పిన యీమహారాజుమాటల కభిమాన పడెదవేల (తండ్రితో) అయ్యా! నాకుఁ బ్రాణం బగు కర్ణు ననుట యొకటియు నన్ను నట యొకటియునా? ఇఁకొకసారి యిట్టికర్ణదూషాలాయమానంబుగ దుర్భాషలాడితివేని,

గీ॥ అంబికావంశశాఖ కీ వగు నొకండు, కట్టకడదాఁక గాంధారికడుపుమండు
నవని యంతయుఁ గైవసం బగుచుఁ బాండురాజసుతులకు, నీమనోరథము నిండు

కర్ణ—(చెవులు మూసికొని) పాపము శాంతించునుగాక! మిత్త్రమా! ఈమహారాజువాక్యములు విని నామనసు విఱుగు ననియా! ఇట్టి యశ్లీలవాక్యంబు లాడుకొనుచున్నావు, చాలుఁజాలు, ఇన్నాళ్ళు మైత్రి గావించితివి గాని కర్ణుని మనోనిశ్చయంబు గుర్తింప లేకపోయితివి.

ఉ॥ అర్ణవసప్తకం బొకటియై ధర ముంచిన మిన్ను వంగినన్
స్వర్ణగిరీంద్రముం బగులువాఱిన లోకము తెల్లవాఱినం
బూర్ణదయాసహాయుఁ డయి పోఁకివచ్చి పురారి యడ్డినం
గర్ణుని మేనఁ బ్రాణములు గల్గినఁ బార్థులచావు తప్పునే॥

ధృత—(నిట్టూర్పువుచ్చి జనాంతికముగా) దేవీ! గాంధారరాజపుత్త్రీ!

గీ॥ కుంతికొడుకులు కుద కింత కూడొసంగ
బ్రతుకుమని వ్రాసెఁ గాబోలు బ్రహ్మ నొసట
బ్రతుకనీయఁడు వీఁడొక్క సుతుని నేని
ముసలివాండ్రకుఁ గేలూఁత యొసఁగుకొఱకు॥

(గాంధారితోడ పై మూర్ఛిల్లును)

గాంధా—(పైటకొంగుతో విసరుచు) తండ్రీ! దుర్యోధన! కుమార! దుశ్శాసన! కుడువనా! ముడువనా! కాలముతీఱిన ముదుసలులకు మాకేమి కావలయునురా? ఏమి చెప్పినను మీబాగుకొఱకే గదా! మీ శుభోచ్ఛ్రయముఁ జూచుచు నింకఁ గొన్నిదినంబులు బ్రతుకఁ దలచిన తల్లిదండ్రుల నేఁడే గతాసులం జేయుచున్నారా. (ఏడ్చుచు మూర్ఛిల్లును)

విదు—సుయోధనా! నీవు విన వని యెఱిఁగియు నుపదేశపూర్వకంబుగాఁ నా మనస్తాపంబుఁ గూడఁ గొంత యుపశమింపఁ జేసికొనియెదను.

ఉ॥ తల్లికిఁ దండ్రికిం బ్రజకుఁ దప్పని తోఁచిన చేఁత సేయ నీ
యుల్లము తల్లడిల్లదు తమోభవమైన దురాగ్రహంబునం
గల్లరిమూఁక మాట చెవిఁ గట్టుకొనం దగునయ్య? తమ్ములుం
బిల్లలుఁ జల్లఁగా దగు వివేకముఁ జెప్పిన నేరవక్కటా.

పెద్దలమాట వినుట యట్లుంచి సభాముఖంబునం గార్యాకార్యవిచారంబు సేయునపుడు పెక్కుర కనుమతం బగు కార్యంబు చేయం దగునని తొల్లి శుక్రాచార్యుఁడు చెప్పిన తెఱంగైనఁ బాటింపుము.

చ॥ భవదనువర్గ మేకద! సభాసదులందఱు శౌరి దక్కఁ బాం
డవుల తెఱంగు నీతెఱఁగు నల్వురకు న్విశదంబ కాన నిం
దెవరితెఱంగు మంచిదని యెక్కువమంది వచింతు రట్లు కాఁ
దవు నని యొప్పి యిచ్చటి సదస్యులు చెప్పినరీతిఁ జేయుమా.

దానికి నంగీకరింతువేని సంకుమరణంబు తప్పుటయు నీమనోరథంబు సఫలంబగుటయుఁ గూడఁ దటస్థించు నింకొకవిధానంబు చెప్పెద, తొల్లింటివారు పరస్పర కలహంబులు సంప్రాప్తించు నెడ నిరుతెగలనుండి యిరువురు బలిష్ఠులకుఁ దులారణంబు సమకూర్చి వారి జయాపజయంబులచే రెండువీళ్ళవారును జయాపజయంబులు నిర్ణయించుకొనుటయుఁ గలదు. కావున—

ఉ॥ వాసవితోడఁ బోరఁగలవాఁడని కర్ణునియందు నీవు పే
రాస గలట్టివాఁడవు కదా! యిపు డిర్వురఁ బోరఁ జేసి యం
దోసరివట్టినవాని తెగ యోడినటు ల్మనమెంచుకొంటిమే
నీసమరంబు మాను జగమెల్ల రహిం గడుసంతసం బగున్.

భీష్మ—దుర్యోధనా! విన నేర్చితి వేని యీవిదురుని పలుకులు లెస్సపలుకులు; అందును
దులారణంబుమాట మిగులం గొనియాడఁదగినది. ఏమంటి వేని—

ఉ॥ కవ్వడితోడి పోరితము కర్ణున కిష్టము, వానిచేత నా
కవ్వడి నొవ్వఁజేసి రణకార్యము దీర్చుట నీమనోరథం
బివ్విగుసన్ ఫలించుఁగద! యిర్వురకోరుకు, లెల్ల రాజులుం
జివ్వకుఁ బాసి సంతసముచే మని చూచెద రాలుబిడ్డలన్.

అది యట్లుండె నింకొక్కటి వినుము.

క॥ ఎన్నఁడు జన్మించితిమో, యెన్నఁడు పెరిఁగితిమొ యుద్ధమేటికి మాకో
యన్నా! ముదుసళ్ళము భగ, వన్నామముఁ దలఁచుకొనుచు బ్రదికెదమిర్వున్.

దుర్యో—శాంతనవా! ముదుసలివి కాకపోయినను నీవు మాకు సహాయుఁడవగుదు వను
కొంటిమా యేమి? తులారణంబునం బార్థమధ్యము నుక్కడఁగించిన మాకుం
బ్రయోజనం బేమి! నేఁడు రాజ్యమంతయుఁ గైవసంబు గాకుంటిమా.

ఉ॥ చచ్చినకీర్తి చచ్చినను జావనివార్విరు "మాకు నాలు గూ
ళ్ళిచ్చినఁ జాలు నంచనుగరే? యపు డందఱు మీరు చెప్పరే?
యిచ్చక మేల యాడె దపు డెల్లరుఁ జూడఁగ జూదమందుఁ గో
ల్పుచ్చిన భాగము న్మరల లోఁగొనఁ జూడరె నేఁడు వీరలై.

అదియుం గాక—

గీ॥ అయిదుగురు మాకు శత్రువులంతె కాక, క్రిదియొక్కఁ డొనర్చిన కీడుగలదె
బ్రదికియుండిన నేగురు బ్రదుకవలయుఁ, జచ్చిరేనియు నేవురుఁ జావవలయు

ద్రోణా—(చిఱునవ్వునవ్వి). వెఱ్ఱివాఁడా! సుయోధన! తులారణంబున నంగరాజప్పుడే
విజయు నోడించెననియే యనుకొనుచున్నావా! అతనిపరాక్రమములు నీ వె
ఱుంగుదువు.

ఉ॥ పాశుపతంబు చేకొనఁగ రే భర్గుని యుద్ధములో నెదిర్చి నా
కేశుని లోక మేగి యతఁ డెక్కిన గద్దియ నెక్కి సర్వభూ
మీశులఁ గెల్చి చేసెఁ బృథివీశ్వరు నగ్రజు నశ్వమేధి; నీ
వాశయ కాని యాలమున నర్జును దాఁకును కర్ణుఁ డద్దిరా!

క॥ విరటుని పశువులఁ బట్టినఁ దరుణమ్మున నాతఁ డొకఁడు దాఁకినఁ మన యె
ల్లరగతి యేమయ్యెనో! రే, తెరువున నడచితిమో మఱచితే కురునాథా.

దుర్యో—ఆచార్యవర్య! సర్వజ్ఞులు మీరు సయితము మట్లే సెలవిచ్చిన నే నేమని విన్న
వింతును.

ఉ॥ పాండవపక్షపాతము భవన్మతము న్మరలించెఁ గాక యా
ఖండలనందనుండు తమకంటెఁ బరాక్రమశాలియే! యద
ట్లుండఁగ నెన్నఁడో యయిన యుద్ధముమాటఁ దలంతురయ్య? కా
నిండు మహాత్మ! మీకుఁ గృప యీగతివచ్చిన నేమి చేయుదున్.

భవాదృశులు పాండవులతో సంధి చేయుమనుటకంటె సర్వంబు వారి కొసంగి మమ్మ యరణ్యంబునకు లేచి పొండనుట ధర్మము. అనుల్లంఘనీయంబగు మీయానతి చొప్పున సంధియే కావించితి నేని—

క॥ ఇరుగురు స్వతంత్రు లొకకోశ మేలఁగలరె?
యొకకుడినె రెండు మూఁడిరిన యువనిజమ్ము?
నినుడు నే రెండుకత్తు లెందేని నొక్క
యొఱను? నిమిషింపఁజూచిన గురువరేణ్య.

ద్రోణా—గాంధారేయప్రథమ! ఏము పాండవులయెడఁ గాని మీయెడలఁ గాని భిన్నాభి
ప్రాయులము కాము. భీమార్జునుల బలంబు లెఱిఁగియున్న వారమగుటచే నిట్లు
చెప్పుచుంటిమి.

క॥ ముదిసితిమి భోగముల, సం, పదలుం గుడిచితిమి యేమి బ్రదుకఁదలఁచి యీ
కదనము వలదంచుం జె, ప్పెదమే! క్షితిఁ జివిగాక వీరమ్మన్యా.

దుర్యో—(సాష్టాంగముగా నంజలిబంధించి) ధనుర్నిగమపారావారపారీణ! కుంభసంభవ!

శా॥ తల్లిం దండ్రియుఁ దాత నీరు మొదలాప్త శ్రేణియుం జెప్పుట
స్మల్లాభంబునకే, యెటుల్ రిపులతో సంధింతు సిగ్గేది; చా
వెల్లంబ్రాణుల కున్నదే యెటులనో యేవేళనో యుండదా! భీ
తిల్లం బాడియె! మానహానియును గాదే! చావు విప్రోత్తమా.

క॥ చచ్చెదమో! రిపువీరుల, వ్రచ్చెదమో! యెవ్వఁ డెఱుఁగు? రాఁదలఁచినచో
వచ్చియని నేసి ధైర్యం, బెచ్చించుచుఁ బగఱనోంచు మిదె ప్రార్థింతున్.

(నమస్కరింపఁబోవును)

కర్ణ—(దుర్యోధనుని లాగుచు) మిత్రమా! మిత్రుఁడనగు నాకుఁ గూడ లజ్జాకరంబగు పని చేయుచున్నావు. బ్రాహ్మణుఁడని కాని గురువని కాని నమస్కరింతువు గాక.

మ॥ "అనికిం దోడ్పడు" మంచుఁ బాఱు నొకనిం బ్రార్థింపఁగా వచ్చునే?
కనకక్ష్మాధరధీర! రాని సువు సంగ్రామాంగణం బందు; నీ
యనుఁగుం గర్ణుఁడు చచ్చెనే! యిటుల దైన్యంబంద నీకేల? యా
వెనుకన్ దైన్యము చెందెదో! రిపులతోఁ బెంపేది సంధింతువో.

అశ్వ—(అహంకారముతో) ఓరీ సూతచండాల! అట్లయిన నిదిగో నేఁడే చచ్చితివిరా! (మీఁది కుఱుకఁబోవును)

కృష్ణ—(అడ్డుపడి) ద్రోణాచార్యపుత్ర! త్రిదివసేనానీసమధామ! అశ్వత్థామ! కోపింపకుము. రణచక్రమంతయుఁ దన చేతిమీఁద నే త్రిప్పవలయు నను కర్ణుని మనోరథమే చెల్లింపుము.

శా॥ సేవాధర్మము సూతధర్మమును రాశీభూతమై యొప్ప వా
చావాత్సల్యముఁ జూపెఁ గర్ణుఁ డిటు మాత్సర్యంబు మీకేల! రా
జేవేళ న్మిముఁ గోరునో! యఁకే నాఁడే పాండు పోరాడ, లే
దా! వర్జింపుఁడు కర్ణుచావుపఱకో యత్యంతమో యుద్ధమున్.

కర్ణ—కృష్ణా! నివారింపకుము రాని మ్మేమి చేయఁగలఁడో చూతము.

అశ్వ—(కోపముతో) ఏమి చేయుదునా! యీ పిడికిలితో నీ తల వేయివ్రక్కలుగావించెదను. (కృష్ణుం దప్పించుకొనుచుఁ బైకుఱుకఁ బోవును)

దుర్యో—(వచ్చిపట్టుకొని) తమ్ముఁడా యేల యింత తొందర?

శా॥ కోపజ్వాల రగుల్పఁ బోకుము దయాకూపార! మాకెల్ల నీ
తాపాయంబగుత్రోవఁ బోవుము రణవ్యాసంగివై, కార్ముక
వ్యాపారంబు విరోధివర్గముల పైపైఁ జూపి చెండాడు మ
య్యా! పోరాటము పాడియే మనకు నన్యాయం బిటన్యోన్యమున్?

అశ్వ—(కన్నులింతలు చేసికొని) ఓయీ మూఢదుర్యోధన! ఇంకను సిగ్గులేక యనునయింపవచ్చితివా? చాలుజాలు.

మ॥ అనికిం దోడగుమంచుఁ గోరఁదగడే యాచార్యుఁ; డీ సూతనం
దనుఁడా నీకు నియామకుండు? ధరణీనాథుండ వాచార్యపా
దనమస్కారము గూడఁ గూడ దనుచుం దా నీకు బోధించి మా
న్పిన మానండగువాఁడవే కులమతీ! విశ్వాసశూన్యాకృతీ.

ద్రోణా—కుమారా! ఏల రాజదూషణము? కులుఁడైనను రాజుం బరిత్యజించుట తగవుగాని దూషించుట తగవుకాదు.

కృష్ణ—మహాత్మా! అట్లు పరిత్యజించుటమాత్రము ధర్మమా.

కర్ణ—ఇట్టివారు పరిత్యజించిన నేమి పరిగ్రహించిన నేమి (దుర్యోధనునితో) హస్తిపురసార్వభౌమ!

శా॥ చాలుంజాలును బేరు చూడ ధనురాచార్యాంక మాలంబులో
నేలోపంబు ఘటించినం జెడుఁ గదా! యీ పెద్ద కేరంచు ని
ట్లాలోచించె నెపంబు సంగరపరిత్యాగంబు గావింప; నిం
కేలా! పోరికి వీరు తోడుపడువారే యంచు నాశించితే?

అశ్వ—దురహంకారపరీతవిస్మయాణ కురుకుల తూపథేయ! రాధేయ!

శా॥ మీఱంబోకుము పొల్లుమాట; లనికి న్మీరాజు రండంచు మ
మ్మారాధించిననాఁడె వచ్చెదము లేరా!

(ద్రోణాచార్య కృపాచార్యులం జూచి)

తండ్రీ! రావయ్య, మా
మా! రా పోదము, పోరికై యెవరి నీక్ష్మాపాలుఁ డాసించెనో
వారే గెల్తురు వారివారల బలావష్టంభము ల్చూచెదన్.

(దిగ్గన లేచి పోఁబోవును)

కృష్ణ—కుంభపాత్రీ! కృపాచార్యభాగినేయ! కించిత్కాల మోపిక చేయుము అందఱము పోవచ్చును. (దుర్యోధనునితో) బావా! నీకొల్వుకూటము క్రమముగా రణకూటమగుచున్నది పదుగు రుండఁగ నే నాచెప్పఁబోవు పల్కులు గూడ నాలింపుము.

ఉ॥ చెల్లియొ చెల్లకో తమకుఁ జేసిన యెగ్గులు సైఁచి రందఱుం
దొల్లిగతించె నేఁడు నను దూతగఁ బంపిరి సంధి సేయ నీ
పిల్లలు పాపలుం బ్రజలు పెంపు వహింపఁగఁ బొందు సేసెదో!
యెల్లి రణంబు గూర్చెదవొ? యేర్పడఁ జెప్పుము కౌరవేశ్వరా.

చ॥ అలుఁగుటయే యెఱుంగని మహామహితాత్ముఁ డజాతశత్రుఁడే
యలిగిననాఁడు సాగరము లన్నియు నేకము గాకపోవు క
ర్ణులు పదివేవురైన నని నొత్తురు చత్తురు రాజరాజ! నా
పలుకులు విశ్వసింపుము విపన్నుల లోకులఁ గావు మెల్లరన్.

శా॥ జెండాపై కపిరాజు ముందు సితవాజిశ్రేణియుం గూర్చి నే
దండంబుం గొని తోలుస్యందనము మీఁద న్నారి సారించుచుం
గాండీవమ్ము ధరించి ఫల్గుణుఁడు మూఁకం జెండుచున్నప్పు డొ
క్కండున్ నీ మొఱ యాలకింపఁడు కురుక్ష్మానాథ సంధింపఁగన్.

శా॥ సంతోషంబున సంధిచేయుదురె? వస్త్రంబూడ్చుచో ద్రౌపదీ
కాంతం జూచిననాఁడు చేసిన ప్రతిజ్ఞల్ దీర్ప భీముండు నీ
పొంత న్నీ సహజన్ము రొమ్ము రుధిరమ్ము న్ద్రావునాఁ డైన ని
శ్చింతం ద్వద్గదయుం ద్వదూరుయుగమున్ భేదించునాఁ డేనియున్.

దుర్యో—(విననియట్లు నటించుచుఁ దనలో) నోటికివచ్చినట్లెల్లఁ బేలుచున్నాఁడు ముందు వీని మదమడఁచినం గాని యీపాండవుల మదమడఁగదు, ఇప్పుడే వీనికిం దగిన ప్రాయశ్చిత్త మొనర్చెదఁగాక.

భీష్మ—కుమారా! జగంబు లన్నిఁటికిని విశేషంబుగ మనకును జుట్టం బగు నీయాదవ పట్టభద్రుని మాటలయిన మన్నింపుము.

క॥ విని చెడితివి మున్నీక, ర్ణునిపలుకులు బంధుజనులు నుడువఁగ నున్నన్
వినక చెడుచుంటి వీవె, న్ననిపలుకులు నేఁడు నీవు నూర్గురుతమ్ముల్.

దుర్యో—(సాభ్యసూయముగా) తాతా! మీకందఱకుఁ గర్ణునిపై నింత చూపేల.

ఉ॥ బంధువులైనవారుఁ దినవచ్చినవారును "పొందు సేయుమీ!
సంధి యొనర్పుమీ" యనుచు శంకివచించుచు నుండఁగా దయా
బంధురుఁడై మదీయ మగుపద్ధతికిం దలచూపెఁ గాన నా
బంధువు కర్ణుఁడే యతనిసాటియె తక్కిన వేవురేనియున్.

క॥ నాతండ్రి పేరుగా దా, నీతనయుం డింతదనుక జేసెఁ బ్రభుత్వం
బీతడె నా పేరుగ నీ, సూతతనూజాతుఁ డేలుఁ జుండి రాజ్యంబున్.

కృపా—కురునాథా! నీరాజ్యమ్మును నీవు సూతతనూజాతునిచే నేలించుకొన్నను మఱియొకనిచే నేలించుకొన్నను సమ్మతమే కాని నీవెంత రాజవైనను దిన వచ్చినవారని యింత యెల్లిదముగా మాటలాడకుము నీసొమ్ము తినియుండుట చేతఁగదా మావంటివారికిట్టి పోటుమాటలు తటస్థించినవి. కానీ యింకెన్ని నాళ్ళులే.

చ॥ కదనము వచ్చె దాఁపునకుఁ గాలము తీఱినవారికెల్ల; నీ
మదిగలకోర్కి తీర్చుటకు మార్తురఁ దాఁకన కూర కీఁగతిం
బ్రదుకుచు నిష్ఠురోక్తులకుఁ బాలగువారమె రాజపుత్త్ర! నీ
చదివిన విద్యకుం దగినచందము గంటిమి వేయు నేటికిన్.

యుద్ధసన్నద్ధుండవై పదుగురు బలవంతుల సహాయము కోరవలసినదానికి బదులుగా నీవనవలసిన మాటలే నాయివి! బుద్ధికర్మానుసారిణి యగుచున్న దిన్నన నేల

ఉ॥ చక్కనిరాజవంశమున జన్మము నొందినవాఁడ వయ్యయో!
యెక్కడనుండివచ్చె జగతీశ్వర సూతునికొల్వు నీకు? నీ
యక్కఱ యేమి యంచుఁ జెడనాడుదువే? కులవృద్ధు భీష్ము; మా
దిక్కని వేఁడ కిట్లుచెడఁ దీసెదె? ద్రోణుని ద్రోణపుత్త్రకున్.

నార—కురుకుమార! యీ కృపాచార్యుల మాటలు నిరాకరింప వలసినవి కావు. నీతండ్రి యంధుఁడగుటచే దాసీతనయుఁడైనను సర్వవిధముల లోకోత్తరుం డైనవిదురుఁడు రాజ్యమ్ము శాసించెనిఁక నన్యుఁ డిప్పుడేల యేలవలసివచ్చును! వచ్చెఁబో!

క॥ ఉన్నారు తమ్ములాపై, నున్నారు మహానుభావు లుజ్జ్వలతేజుల్
మిన్నంటువారు పాండవు, లెన్నటికిని గర్ణుఁ డేలఁ డిభపుర మధిపా.

బహుశాపదగ్ధుఁడగు నీకర్ణుని చెలిమికిం బ్రయోజనంబు భీష్మాదులతోడి విరోధంబ గాని యొండు గాదు వీనికిం గలిగిన శాపములు వినుము.

గీ॥ మాఱువేసంబుతోడ బ్రాహ్మణుఁడనఁచుఁ, జేరి యాజమదగ్నికుమారునొద్దఁ
జదివినట్టి దివ్యాస్త్రములన్నమరమున స్ఫు, రింపఁబోవనితుదను శపింపఁబడియె.

అదియునుంగాక—

ఉ॥ చిన్నతనంబునం బ్రధమశిక్షఁ దూపులవేఁత నేర్చుచుం
జన్నపుటావుపై విడిచి చంపిన దానిమహీసురుండు సి
ఖ్ఖిన్నమనస్కుఁడై యిటు శపించె "రణం బొనరించు వేళ నీ
యున్నరథంబు క్రుంగఁబడు నోరి దురాత్మ! ధరిత్రిలోపలన్,

సహజంబులగు కవచకుండలంబు లున్నఁ దనకుమారున కజేయుఁ డనికదా! త్రిలోకపతియగు దాదేవేంద్రుఁడు కూడఁ బరప్రార్థనాదైన్యం బంగీకరించి వీనిం గోరలూడ్చిన పన్నగంబుఁ జేసినను వీనిబలం బెఱుంగకున్నావు. ఇది యిట్లుండ నింకొకటి వినుము.

ఉ॥ అందఱు నాకుఁ బేరు కలహప్రియుఁ డందురు నిశ్చయంబుగా
సందడి యున్న నాకుఁ గడుసంబర మెవ్వరికేని మీఁదికిం
గ్రిందికిఁ బెట్టి పోరు పొసఁగింపన చూచెద నట్టివాఁడ నీ
కుం దగదంటి నాపలుకుఁ గొంచెము నీమది విశ్వసింపుమా.

భీష్మ—(తనలో) అతఁ డంధుఁడు గాని యితఁడు దుర్మదాంధుఁడు ఇరువురలో నతఁడే మెఱుఁగుఁ (ప్రకాశము)

మ॥ అరయ న్నేరవు సుంత; నాయదియ రాజ్యంబెల్ల; నే నొల్లమిన్
ధరకున్ బాండుఁడు నీదుతండ్రియును భర్తల్ సుమ్ము, నే నుండ ను
ర్వరకున్ మీరెవ! రేరు పాండవులు! పోరం గారణం బేమి! యు
ర్వ్యరు నాసమ్మతికల్మి నేలుకొను టొప్పున్ మెప్పు వాటిల్లఁగన్.

విదు—పితామహా! నీవేల యుపేక్షించెదవు

తే॥గీ॥ చిత్రకారునిభగిది విచిత్రవీర్య, నందనుని నన్ను రాజ్యమ్మునందునిల్పి
తీవు మును; పిప్పు బొమ్మన్న నేగువార, మంతియే కానినిన్నవఁడడ్డఁగలఁడు

క॥ ఈవు పితామహుఁడవు తా, నేవిధిని బితామహుండు సృష్టించి తగన్
బై వృద్ధి చేసి లయమున్, గావించునొ యట్లు మమ్ముఁ గడకనుపఁదగున్.

ద్రోణా—సుయోధనా! యిదివినుము.

శా॥ గాంగేయుండిది చెప్పె నయ్యది తగన్ గైగోలు సేమంబు గూ
ర్పం గార్పణ్యముగాని వేఱొకట నీకుంగాని నా కుంకి యా
సంగాతమ్మున కియ్యకో మ్మనఁ జుమీ! సర్వమ్ము భీష్ముండె నా
కుం గూర్చున్ మఱి జీవనమ్మునకు నేఁ గోర న్నినున్ బార్థులన్.

క॥ ఇరుతెగయు నాకు శిష్యులె, యిరుతెగకున్ గురుఁడ నేన యిందెందును నా
కెరు సింత లేనిదైనను, నరుఁ డశ్వత్థామవలెఁ గనం బడుఁ జుమ్మీ.

క॥ ఏవనియు భీష్ముఁ డని వే, త్రే నీ వనుకోకు మాతఁ డెం దే నంగే
భూనాధ! ధర్మ మెండే, దా నిలుచునొ జయము నందె తప్పక నిలుచున్.

జను—సుయోధనా! వృథా దురహంకారంబునం జెడకుము యయాతియు గరుత్మంతుఁడును మున్నగు తొల్లింటి పెద్దలు చెడుట కిదియే ప్రథమకారణము.

క॥ కులవృద్ధగు గాంగేయునిఁ, గులగురువగు ద్రోణునతని కొడుకుం గృపునిం
దలిదండ్రులఁ బరికింపక, బెళుచులనఁగ నీకునీవు పెద్దవె చెప్పుమా.

ఉ॥ మక్కువతోడ నిన్ను బతిమాలుచునున్న కొలంది కర్ణుఁడే
దిక్కని వీరిపల్కులు మదిం జొరనీవు దురాత్మ తంత్రతన్
వెక్కలి వింతయేమిటికి! భీష్ముఁడు పెట్టిన భిక్షగాదె నీ
కెక్కడి రాజ్య? మయ్యనఘుఁడే ధరయేలఁగ సమ్మతించినన్.

(భీష్మునిదిక్కు మొగంబై) భాగీరథీనందనా! ఈభూమియంతయు నీది గాని యి చెవుగులది కాదు.

ఉ॥ రోసితి వెల్ల నీవని యెఱుంగుదు మైనను సుంతయేని వి
శ్వాసములేని మోఱకులపైఁ గరుణారసమేల! యేల వి
శ్వాసము నీకు? నీమనసు వచ్చినవారి కొసంగు మయ్య! నీ
శాసన మాను గాదనఁగ జాలినవాఁ డెవఁ డుర్విలోపలన్.

కర్ణ—(నవ్వుచు) జమదగ్నిమునిచంద్రమా! తపోనిష్ఠాగరిష్ఠులగు శుద్ధశ్రోత్రియుల రాజకార్యప్రసంగ మేల? అంబాంబాల్యంబికలను మువ్వురు రాచకన్నియలం దెచ్చి యందిరువుర విచిత్రవీర్యునకుం బెండ్లిచేసి యంబ నుభయభ్రష్టురాలిం జేసిన నపుంసకునకు రాజ్య మెక్కడిది? ఏది! మనసు వచ్చినవారి కిప్పింపుము

ఉ॥ వచ్చినవాఁడు వచ్చె బలవంతముగా ననిఁ బంచపాండవుల్
వచ్చినదాఁకఁ గర్ణునిపరీచారము పోదిపు డెవ్వరేమి వా
క్రుచ్చిన రాజరాజు గయికోఁడు నిజం బెవ రెంతమాట రా
నిచ్చినఁ గొంగుఁబట్టితి మునీశ్వరులార! బహూక్తు లేటికిన్.

జమ—ఓరీ బాలిశా! శుద్ధశ్రోత్రియులమా? యిపుడు మా పరశురాముఁ డిక్కడనున్న మాశుద్ధశ్రోత్రియత్వము కనఁబడును రా!

భీష్మ—స్వామీ! సైరింపుఁడు మీకుమారుఁ డిటులేఁడన నేల యీశిష్యపరమాణు వెవరు? అయినను నికృష్టులతోఁ బ్రసంగించుట తగదనియే కదా! యేను మిన్నకుంటిని.

జాబా—రథకారకులీన! ఎవరెంతమాట రానిచ్చినఁ గొంగుపట్టితివిగా! ఇదిగో రానిచ్చుచున్నాను.

ఉ॥ ఒక్కనిఁ జంపునంచుఁ బురుహూతుఁ డొసంగినశక్తి ఫల్గునుం
డొక్కఁడుఁ దక్కఁ దక్కఁగలయోధుల నొక్కనిఁ జంపుఁగా కతం
డొక్కటి ఖాండవంబు దహియించుచు నున్నపుఁ డొక్కనాగు నీ
దిక్కన డాఁగెనే! యది యదృష్టముచే గుఱితప్పుగావుతన్.

కర్ణ—(తనలో) అకటా! ఈముసలిజడదారి శాపవచనములచే విజయవిజయసాధకంబులైన నా సాధనంబులు రెండునువ్యర్థములగుంగాఁబోలును (ఆలోచించి) ఒరులపైఁ బక్షపాతమునఁ గినిసి పలికినవి ఋషివాక్యములైనను బాటి తప్పకమానవు (ప్రకాశముగా నిర్లక్ష్యముగా దుర్యోధనునితో) మిత్రమా! యీఋషి యిట్లు పలికెనని బెదరుచుంటివా యేమి! చిన్ననాఁటనుండియు నిట్టి తిట్లనేకములు వడితిని అవియన్నియు నిజములైనచో నే నిదివఱకే లేకుందును.

దుర్యో—(వినయముతో) మునీంద్రులార! మీకు మే మేమియపకార మొనరించితిమి?

ఉ॥ బాలిశవృత్తి మీజపతపంబులు పాడొనరింప లేదు మీ
జోలియుఁగాని మీఋషులజోలియుఁగాని తలంపలేదు మీ
కేల దురాగ్రహంబు? నృపులెల్లరకుం భువి ధర్మమైన మా
యాలముతోన మిమ్ముఁ దగవాడఁగ రండని పిల్చినార మే!

దుశ్శా—(జనాంతికము) సహోదరా! యీఋషులందఱు నూరక దురాగ్రహంబున శపింప మొదలిడినారు భీష్మాదులందఱుఁ బాండవపక్షపాతమున ధర్మాధర్మములు తలంపక మాటలాడుచున్నారు వీరందఱును దమమాట విననిచో నిన్నుం గృష్ణునకొప్పగించవలెనని తలఁచుచున్నట్లు నాకు నూహింపనయ్యెడి.

ఉ॥ ఒప్పరికింప కిప్పగిది నొప్పులో తప్పులో పల్కి వీరు నీ
యొప్పమిఁ జేయఁగా దలఁచి యుండిరి కావున నీవు కొల్వులోఁ
దప్పినఁ దప్ప కీడ్వడుట తప్పదు నాపలు కాలకింపుమా!
యిప్పుడ లేచిపోదము మహీపతి మూర్ఛ తొలంగ కుండఁగన్.

దుర్యో—(తనలో) బళిరా! తమ్ముఁడ! సమయానుకూలమగు నుపదేశము నొనర్చితివి
(కర్ణదుశ్శాసనాదులతో నిష్క్రమించును.)

ధృత—(మూర్ఛదేఱి యార్తియుతో) ఓరీ దురాత్మ! నే నే మనుకొంటినో యంత పనియుఁ జేసితివిరా! (గజగజ వడఁకుచున్నాఁడు)

విదు—మహారాజ! ఏల భయపడుచున్నావు. మఱేమియు నత్యాహితము రాలేదు మనదుర్యోధనుఁడు సభాసదులు వచించు మాటలు వినఁజాలక కొలువులోనుండి లేచిపోయెను.

ధృత—అంతియకద! నిజముగాఁ జెప్పుము దుర్యోధనదుశ్శాసనకర్ణశకునులు నల్వురుం గలసి పరాత్పరుండగు శ్రీకృష్ణుని మహత్త్వ మెఱుంగక యతని బంధింపఁ దలంచినట్లును నతండు తనవిశ్వరూపముఁ జూపించినట్లు నొక స్వప్నముం గంటిని.

విదు—అది యింతవఱకు జరగలేదు. ముందేమగునో ఒక్కొకప్పుడు స్వప్నములు భావికార్యముల సూచించుచుండును.

కృష్ణ—మామా! విచారింపకుము, అట్టిపనియేల జరుగును! జరుగుఁగాక నాకేమిభయము

గీ॥ వినిన వినవచ్చు వినకున్న వినకపోవ, వచ్చుఁ గాకిస్సిరో! మనవాఁడు కొల్వు
వెడలిపోవునె యీరీతి వెఱ్ఱియగుచు, ననుచు వగచుచునుంటి ధరాధినాథ.

గాంధా—(మూర్ఛదేఱి) నాథా! యేమి యీకోలాహలము.

ధృత—దేవీ! నీకొడుకు చేసిన వేఁదుఱుపని.

భీష్మ—ఆంబికేయ! గడచినదానికి వగచినఁ బనిలేదు కలియుగము ప్రవేశించినది యుద్ధంబు కాక మానదు.

ధృత—దేవీ! నీవొకసారి మరల సుయోధనుని రప్పించి చెప్పిన వినునేమో,

గాంధా—మహారాజ! మొదటినుండియు దురాత్ముండగువానికి రాజ్యమిచ్చినదానికిఁ దగిన ఫలమనుభవింపఁబోవుచున్నారము వానిదుష్టచేష్టలకు మనమే కారణము రాజ్యప్రదానము సులభముగాని దుష్టకార్యనివర్తనము కష్టముగదా! పలువుర పరిహాసమునకుఁ బాత్రులమైతిమి! అయినను నాకోపికగలందాఁకఁ జెప్పెద.

ధృత—(విదురునితో) నీ వేగి మీయమ్మ పిలుచుచున్నదని సుయోధనునిం దోడ్కొని రమ్ము,

విదు—చిత్తము (పోయి దుర్యోధనునితోఁ బ్రవేశించుచున్నాఁడు)

దుర్యో—(వచ్చి) తల్లీ! నమస్కారము నన్నుఁ బిలిపించిన పనియేమి?

గాంధా—తండ్రీ! దుర్యోధన! సహానుజుండవగు నీకు శ్రేయస్కరం బగు నీతండ్రి మాటలు వినుము గాంగేయ కుంభసంభవ కృపాచార్య విదురాదులు నీక్షేమము కోరనివారు కారు ఐశ్వర్య మదృష్టమూలముగాని బుద్ధిసాధ్యంబుగాదు జితేంద్రియుండును మేధావియుఁ గానివానికి బ్రజాపరిపాలనము సుకరంబుగాదు నీకుఁ గామక్రోధములు శత్రువులుగాని పాండవు లని తలంపకుము మొదట నీవారికే యిష్టుండవు గానిచో రిపులకెట్లు సాధ్యుండవగుదువు! కన్నులుతెగిన వలలోఁ జేఁపలు చిక్కనిపగిదిఁ గామక్రోధములచేఁ దూఁట్లు పడిన మహీపతి వలలో శత్రువులు చిక్కరు కావున రిపుషట్కంబు జయించి రిపుపంచకంబని తలంచుచున్న పాండవులతోఁ గలసి నీరాజ్యము సుఖముగాఁ బాలించుకొనుము కుటుంబకలహమునకు జంకి కదా మీతాతయుఁ దండ్రియు వారిభాగము వారికీయఁ దలంచిరి నిష్కంటకముగఁ బృథివియంతయు నేలఁదలంచితివేని వారడిగినట్లయిదూళ్లయిన వారికిమ్ము నాయుపదేశము పిష్టపేషణప్రాయమని యెఱింగియుఁ గన్నకడుపుగావున మరలఁ జెప్పుచుంటిని మీయందును బాండవులయం

దును సమప్రీతి గలశాంతనవాదులు తమ యావచ్ఛక్తితో సమర మొనర్పకుండుటయే నిక్కము కాన బంధుమరణంబునకొడిగట్టకుము.

దుర్యో—తల్లీ! ఐశ్వర్యం బదృష్టసాధ్యంబయి మరణము మాత్రము బుద్ధిసాధ్యమగునా!

ఉ॥ పాండవులైన నుండవలె భారతవంశము నిల్వఁ లేక మే
ముండవలెం ద్రుపదీయుసహితోక్తికి నిక్కము మాటలు పల్కఁ బ
ల్కుండఁ గుటుంబనాశకుఁడ ధూర్తుఁడఁ బుట్టితి సైఁపు మమ్మ నీ
ఖండన మాచరింతు బలవంతపుదీవన యిచ్చి పంపుమా.

విదు—మహారాజ! విచిత్రవీర్యనందన!

గీ॥ సభ్యులకు నెల్ల సెలవిచ్చి సరసిజాక్షు, నంపకము చేసి నిజగృహాభ్యంతరంబు
నకుఁ జనుఁడు భావికార్యంబునకు వగచుచుఁ, దొలఁగి చని రాజ క్రియమ్ములఁ
గొలువుకుండి.

ధృత—నాయనా! జనార్దనా! దగ్గఱకు రమ్ము (కౌఁగిలించుకొని)

క॥ సుతుల నొకనూఱుగురఁ గాం, చితి జగముల సీడులేని సిరి వెంచితి యే
గతి కానున్నదొ! మాకుం, జితవిధి పాండవులచేతఁ జేయించెదవే!

చ॥ కడుపెఁడుబిడ్డలం గనియుఁ గాలము తీఱిన వార్ధకంబునం
గొడుకుల నెల్లఁ బాసి తమకొంపకుఁ గూటికిఁ జేరు బన్న మే
ర్పడినను బ్రాణగొడ్డములు పల్కక మాదెసఁ గీడు గొంతితోఁ
గొడుకులతో సహింపు మని కోరితి నంచు వచింపుమా హరీ.

కృష్ణ—మామా! అట్లనబోకుము. నీకొడుకులు మాత్రము బలహీనులా? కుంతికే నీ యింటికిఁ బొట్టకూటికయి వచ్చునవస్థ తటస్థించునేమో?

మ॥ గెలువ న్శక్యమె కర్ణుఁడేమి భుజశక్తిం జూడ సామాన్యుఁడే!
బలవంతు ల్గురుఁ డాపగాతనయుఁ డశ్వత్థామ మున్నైన యో
ధులు నీపుత్రుల కాజిఁ దోడ్పడక యెంచుం బోదురే! యాఁగినం
గల నాపింపఁగఁ జూచి రిందఱుక పక్షంబున్న చందంబునన్.

ధృత—వాసుదేవ! చక్రధారివగునీవు చక్రరక్షకుండవై యుండఁ బాండవుల కేమి కొదువ.

ఉ॥ సవసవగా శరంబులను జార్చెద రంతియ కాని వీరిలో
నెవరికిఁ జేతులాడు వధియింపఁగఁ బార్థుల! వారిలోనఁ గా

రవశతకంబు ఘోరసమరంబునఁ జిక్కినఁ జంపకుండఁగా
నెవరు పరిత్యజించి దయయుంతురు! చెప్పుము నాకుఁ గేశవా.

కృష్ణ— శా॥ లేదా! యింతవివాద మేల? యిచటన్ లేరా? మహాప్రాజ్ఞు ల
య్యా! దుర్యోధనుఁ డింత దుష్టుఁ డగునే? యోగ్యేతరుల్ వోలె మీ
రీదుశ్శాసనుశాసనంబు గొనఁగా నేమంత వచ్చెన్? విడన్
రాదో! చంపఁగ రాదో! దుర్మదుని నిర్మర్యాదు లోకాగ్రసున్.

భీష్మ—(జనాంతికముగ) వాసుదేవా!
ఉ॥ చెప్పితి నీవు మేలురక చెప్పితి మేమి యొనర్తు మింక! వా
తప్పులకుప్ప యోఁడు మన దాఁకి రాక తొలంగె వానికే
తిప్పలు లేవు సంధి యొనరింపుమిచే మనబోటి వారికి
న్నప్పు ఘటించె నీచెనుగు మూలముగా యదువీర! నేఁటికిన్.

అయినను గాలగతికిఁ దప్పువారమె! కుప్పగూరలుగ రణశకునంబులుప్పతిల్లుచున్నవి మాకు సెలవిమ్ము ధర్మము దప్పకుండఁ గర్ణధారుఁడవై యీయోడనడపింపుము

సాత్య—(తత్తఱపాటుతో నిష్క్రమించి ప్రవేశించి కృష్ణునితో జనాంతికముగ.) అన్నా! ఇంతకు మున్ను దుర్యోధనాదులు చేసిన దురాలోచనము నేను గనిపెట్టితిని నీవు కడు జాగరూకుండవై యుండవలయు నిన్నీసభ నుఱుఁగకుండఁ బట్టుకొని బంధింప వలయునని యోజించుచున్నారు (చేతఁజూపి) అందులకు సూచకముగా నదిగో! సుయోధనునియొద్ద నొకరజ్జు వున్నది కనుఁగొనుము.

కృష్ణ—(అలక్ష్యభావముతో) తమ్ముఁడా! అవ్వఁగాక నన్ను వీ రేమియుఁ జేయఁ జాలరు సంశయింపకుము.

సాత్య—అన్నా! అట్లని యుపేక్షింపఁ జనదు
ఉ॥ ఏ నొకరుండనే చాలఁ గల నిచ్చటి దుష్టులకెల్ల; నింకఁ బై
పైఁ జనుదెంచు నేఁ గృతవర్మ వధింపఁగలాఁడు ద్వారమం
దానరసింహుతోడ నిది యంతయుఁ జెప్పితి నందు నిల్పితిన్
వీని వధించి నేఁడె పృథివిన్ మనపార్థుల కిత్తు మగ్రజా.

దీనికి భీష్మ ద్రోణ కృపాశ్వత్థామలును సమ్మతించువారే, ఇందుల కేమందువు?

(అంతఁ గర్ణశకునిదుశ్శాసనులు పగ్గములు చేతఁబట్టుకొని వేఱువేఱు దిక్కులనుండి ప్రవేశింతురు)

కృష్ణ—మన మిప్పుడు వీరిని వధింప రాదు దానికిం గతము సావకాశంబుగా వచించెద నీ వూరక చూచుచుండుము వీర లెల్లరు పటాపంచలై పోవున ట్లొనరించెద

సాత్య—(సన్నద్ధుఁడై యుండును)

భీష్మ—(తేటపాటుఁజూచి తనలో) ఓం! చేటుకాలము! ఈధార్తరాష్ట్రాగ్రజుం డు మున్న దానన్న దుస్తంత్రమెల్ల నడిపించుచున్నాఁడు కానిమ్ము ఏవఁడు త్రివ్వుకొన్నగోతిలో వాఁడే పడుఁగాక.
క॥ పదిలక్షలుకర్ణులు తోం, బదిలక్షలుశకునులును నృపాలకు లొకయ
ర్బుదముం గదిసినఁ గృష్ణుని, పదరేణువ చాలు లీలఁ బరిమార్పంగన్.

సాత్య—(సంరంభముతో) ఓవిదురగాంగేయాదినీతి ధురంధరులారా! ఇది వినుఁడు.
చ॥ అదె కనుఁగొండు దుర్మదు లహంకృతిశాలులు కౌరవుల్ సుదు
ర్మదు లయి యగ్నిపై నతికి మ్రిగ్గెడికీటము లట్టు లన్నఁ "బ
ట్టుఁడ" యని యుంచి పొంచుచుఁ గనుం గడు నక్కుచునున్నవారు చ
చ్చెద రిదె వీర లెల్లరు "నిసీ!" యని రోయుచుఁ జూచుచుండఁగన్
(దుర్యోధనాదులు వేఱు వేఱుగా నిష్క్రమింతురు)

విదు—(అదరిపడి చూచి) అన్నా! వైచిత్రవీర్య!
మ॥ శిశుపాలాంతకుఁ గంసమర్దను ద్విషత్సింహున్ మహారంహు దు
ర్దశపాళిగఁ దలంచి నీసుతులు గాంధారేంద్రుతోఁ గూడి స
ద్యశునిన్ గట్టఁ గడంగినారు విలయంబై పోవు నీనాఁడె, యీ
పశువుల్ హేతువుగాఁగ నీకులము విధ్వస్తంబు నీనాఁడె యా.

ధృత—(నిశ్చేష్టుఁడై యుండును)

కృష్ణ—(భీష్మునిదిక్కై) తాతా! మఱున్నదీవందన!
శా॥ నాపైఁ గోపము పూని నీమనుమ లున్మత్తులంబుమై వచ్చునా
టోపం బెంతయు నొప్పఁగాక నను గట్టుంగాక రారాజు; మే

తే పోని యొక్క సుంత యాజ్ఞ యిడుమీ, వీగోపశాలుండు దా
నాపన్నుండగునో! మహితుఁడగునో! యాద్యంతంబు వీక్షింపుమా.

ధృత—(తత్తఱపాటుతో) తమ్ముఁడా! తక్షణము నీ వరిగి యయ్యవినీతుల నెల్ల నిక్కడికిఁ దీసికొనిరమ్ము.

విదు—(నిష్క్రమించి దుర్యోధనాదిసహితుఁడై ప్రవేశించును.)

ధృత—కుమారా! యేమి యీదుర్నయము.

మ॥ అనుజుల్ నీవునుఁగూడి చావఁగఁ దలం పావిర్భవం బందెనే?
దనుజారాతి నెఱుంగవే? యతనిపై దర్పంబు వాటించెదే?
చెనఁటీ! యొక్కఁడిదుండగం బిది! యశశ్శ్రీప్రాణమానాపహం
బనఘాత్ముం డతఁ డగ్గెనేని భువనం బల్లాడి చల్లాఱదే.

విదు—గాంధారేయప్రథమ! నామాట కొంత యోజింపుము.

క॥ ఎంద ఱెఱుఁగని యేగతి, నందఱ శ్రీకృష్ణుఁ డనఁగ నందఱిలో నె
న్నం దగుమనుజుఁడె! చెలిపో, వందలఁపూనకుము గోడువడకుము వృథగా.

కృష్ణ—(దరహాసముతో) బావా! ధార్తరాష్ట్రాగ్రజ! యిటు చూడుము.

ఉ॥ ఒక్కఁడనే యిసి నన్నిచట నక్కడఁగింప దలంచినావె! నే
నెక్కడఁ బోఁ గలాఁడ? నిఁక నిక్కడఁ జిక్కితిఁ బిక్కకైవడిన్
దక్కితి నీకుఁ, బట్టు మిఁకఁ దక్కకు మిట్టిటు చేర రమ్ము బల్
చక్కనియీహ పుట్టె ననుజన్ములతో సరుదెమ్ము పార్థివా.

(అట్టహాస మొనర్చును)

(దుర్యోధనాదులు కృష్ణునివంకఁ జూడలేక కనులు మూసికొని యతిభయముతో గడగడ వణఁకుదురు)

కృష్ణ—ఆ॥వె॥ దివ్యదృష్టియొసంగితిఁ జేతిపాఱఁ, జూడుఁడనఘాత్ములైన సంశుద్ధులెల్ల
నిదె నిజమ్ము నిజాకృతి యిదియ ముక్తి, దమితపశ్శాలులకును వదాన్యులకును

(మునులును భీష్మవిదురద్రోణులును నానందపారవశ్యము నటింతురు.)

ధృత—(తనలో) శ్రీహరి తననిజరూపంబు ప్రదర్శింపం బోలు! అక్కటా! యీ పాపాత్ముని కిది దర్శింప రాదు గదా? అయినను నడిగి చూచెదఁగాక
(ప్రకాశము)

క॥ దేవా! దేవరయడుగులు, భావించి కనుఁగొనంగ వాంఛించెద నీ
సేవకుఁడ నాకు దర్శన, మీవే! యీవేడ్క దొరకు టీవేళఁ గదే!

కృష్ణ—నీకును దివ్యదృష్టి యొసంగితిని కనుఁగొనుము.

ధృత—(తేఱి పాఱఁ జూచి)

చ॥ ఒకట నజుండు నొక్కయెడ నుగ్రుఁ డొకంటను విష్ణుఁ డొక్కడన్
సకలసురుల్ మఱొక్కయెడఁ జంద్రదినేంద్రులు నొక్కకంట భూ
పకుల మొకంట యాదవులుఁ బాండవులున్ గనుపట్టుచున్న వా
రకటా! యిదేమి చోద్యమొకో! యద్భుత మీతనిరూప మియ్యెడన్.

(అంజలి ఘటించి) దేవా! విశ్వరూప!

మ॥ విలయాగ్నిప్రతిభ లెల్లెడన్ వెలిఁగెఁజూ విశ్వేశ! విశ్వాత్మ! యే
వెలుఁగున్ దీనికి దీటుగాఁదగ వహో! వీక్షింపఁగా నెర రీ
వెలుఁగున్ సర్వసుపర్వపూర్వహులు, పృథ్వీభారనిర్వాహ! మ
మ్ముల సైరింపఁ గదయ్య! దుష్టమతులన్ మూఢాత్ములన్ గేశవా.

(ఆశ్చర్యముతో తనలో) ఏమీ! వాసుదేవుండు నాప్రార్థనము మన్నించి సర్వలోకభీషణం బగు తన విశ్వరూపము నుపసంహరించినాఁడే (నలుదెసలు పరికించి) ఈమహామహు నీక్షించిన యీదృష్టితోఁ బాపపుఁబ్రపంచ మేల చూడవలెను (ప్రకాశము) వాసుదేవా! మహానుభావ!

మ॥ ద్రుహిణాదుల్ గన లేని నీదయిన చిద్రూపంబు గన్గొంటి నే
బహుపాపాత్మకుఁ డైనపుత్రకతనన్; భావత్క మారూపమున్
రహి నీక్షించిన కన్నులన్ బరుల నర్హంబౌనె వీక్షింప! నీ
వ హరింపన్ గదవయ్య నీ విడిన దివ్యజ్ఞానమున్ గేశవా!

కృష్ణ—మామా! నీ వెట్లభిలషించితివో యట్లే యయ్యెడుఁగాక! (భీష్మాదులదిక్కు)

శా॥ మేలున్ గీడును జెప్పి చూచితిరి మీర్క్రమీయథాశక్తి నేఁ
డాలం బందెఁ గుతూహలంబు గలవాఁడై యుండె ముమ్మాటికిన్
గాలుం దాఁకొనియుండఁ బోలు! నిఁక రాఁగన్ జాలువాఁ డింక! నా
కేలా యిచ్చట జాల, మాజ్ఞ యిడుఁడా! యిందున్న వారెల్లరున్.

(లేచును)

(భీష్మాదులు వెంబడిని లేచి నిల్తురు)

కృష్ణ—(ప్రయాణోన్ముఖుఁడై కొంతవఱకు నడుచును)

దుర్యోధనాదులు (సాగనంపుచు నిష్క్రమింతురు)

కృష్ణ—(భీష్మద్రోణుల దిక్కై) నాకు ననుజ్ఞ యిండు.

భీష్మ—మంచిది, నా కీవిచారము మాత్రిను బాధించుచున్నది.

క॥ గురులకు భక్తుఁడు శాంతుఁడు, నరుఁడు నిరతసత్యవాది నానాసుగుణ
స్ఫురణుండు వానితోడఁ, దురమొనరుచుకన్న నొండు దుఃఖము కలదే.

ద్రోణు—వాసుదేవా!

ఉ॥ నాకరుణావిశేషము ధనంజయునిన్ బొనరించె సర్వలో
కైక ధనుష్మదగ్రణిగ నర్జునుతో నెవఁ డేని జాలఁడ
ప్రాకృతమూర్తి శాంతమతి వానియెడన్ బ్రియ మగ్గలంబు సూ!
నాకొమరుండు గాఁడటులు నాకుఁ బ్రియుం డెటు సేతు నాలమున్

కృష్ణ—ఏమిచేయుదుము. అతనికిని నిదియె సంశయము, కాల మనివార్యము.

భీష్మద్రోణులు—(నిష్క్రమింతురు)

కృష్ణ—(పరిక్రమించి నలుదెసలు పరికించి) ఈనిని నగరివఱకంపి కర్ణుఁడు తన యవసథమునకుఁ నేగుచున్నాఁడు కావున నితనితో మాటలాడుట కిదియే తగినసమయము.

కర్ణు—(ప్రవేశించును)

కృష్ణ—(కర్ణుని చేసన్న చేఁబిలిచి) రాధేయ! ఏకతంబుగ ముహూర్తమాత్రంబు నీతో మాటలాడ నాకవకాశ మొసంగుదువే?

గీ॥ ఎల్లి సూర్యోదయంబున నేగువాఁడ, నిటవసించెద విదురునియింట నాప్త
ఈ వటకు వత్తువో? లేక యింటికేను, వత్తునో? యానతీఁగదవయ్య కర్ణ.

కర్ణు—(తనలో) ఇతఁడు నాజననరహస్యముం గూర్చి మాటలాడఁగలఁడు (ప్రకాశము) తప్పక నీ వగుగుసమయమునకు వచ్చి కలసికొనియెదను.

కృష్ణ—మంచిది. (ఉభయులును నిష్క్రమింతురు)

గద్య

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వరులచే రచిం
పఁ బడిన పాండవోద్యోగమునందుఁ
దృతీయాంకము.

పాండవోద్యోగము.

చతుర్థాంకము.

—:0:—

(కుంతియుఁ గృష్ణుఁడును బ్రవేశింతురు)

కృష్ణ—అత్తా! ఇఁక నాకు సెలవిమ్ము కౌరవసభావిశేషము లన్నియు వినిచితిని గదా!

చ॥ బవరము డాయవచ్చెఁ గురువంశ మడంగుట నిశ్చయంబు పాం
డవబలమే జయించు నన నావశమా! గుహుఁ డాదియైన యో
ధవరులతో నెదుర్క్రన సుధాకరశేఖరుఁడైనఁ జాలఁ డా
హవ మొనరింపఁగా వలయునా? వలదా? వివరించి తెల్పుమా.

గీ॥ కొడుకుకొడుకులుఁ గోడండ్రుఁ గొమకు లీవుఁ
గూడికొని పోయి పెనుగొండ గుహాలలోన
దాఁగి యుండుఁడు బ్రదుకఁగాఁ దలఁతురేని
బ్రతికియుండినఁ దినవచ్చు బలుసుఁగూర.

కుంతి॥ దేవకీనందన! నీతల్లి చతురిమయంతయుఁ జూపింపుచుంటివి! నామనోగతం బెఱుఁగఁదలఁచి కాని నీవెఱుఁగవే! కొండగుహాలలోన యుండుదురో! ప్రాసాదమందిరంబులలోన యుండుదురో! సుక్షత్రియు లనిపించుకొనుటయే నాతలంపు. కుంతిభోజునకు దత్తపుత్రినై చతురుదధి వేలావలయితం బగు ధరామండలం బేలిన పాండుభూపాలునకుం బత్నినై బలవంతులని పేరు గాంచిన యేగురుకొడుకులకుఁ దల్లినై దాయాదులయింటఁ బదుమూఁడేడులు కుడుచుచు బ్రదికియుండుటకంటె వనంబులలో నుండుట తక్కువ గాదు అయినను నిర్భాగ్యురాండ్రకుం దార్కాణగాఁ గుంతి నొనర్పవల దనియుఁ గార్యాలోచనంబుపట్లఁ బాంచాలిని గారవింప వలసినదనియు ధర్మరాజుతో నొక్కవక్కాణించి నేనింతకుమున్న వచించిన విదులాసంవాదంబెల్ల బోధించి యొవని జన్మము క్షాత్రవగర్వనిర్వాపణాసమర్థమో అట్టి పుత్రునిఁగన్న తల్లి యొకతల్లి గా దని నే నన్నట్లుపదేశింపుము.

కృష్ణ—మంచిది నీవు నిలువుము.

కుంతి—(నిష్క్రమించును)

కృష్ణ—(పరికించి) ఏమీ! కర్ణుఁడు రాడక్క్యూనే!

తే॥ గీ॥ అన్నమాటకుఁ దప్పఁ డెట్టైనవచ్చి, తీరవలెఁగాని వేఱొండుతీరు గాదు

(ఎదుటఁజూచి)

సూర్యుఁడుదయించెనదిగో! తత్సుతుఁడు కర్ణుఁ,డరుగుదెంచెనిదె చాయనున్నన్నపగిది

కర్ణ—(ప్రవేశించును)

కృష్ణ—(కర్ణునిం దనచేతులతో దగ్గఱకుఁ దీసికొని) బావా! నీకొక పరమరహస్యంబు వినిచెద సావధానముగ వినియెదవా?

కర్ణ—(చిఱునవ్వుతో) నీసంబోధనమువల్లనె తెలియుచున్నది. అయినను దెల్పుము.

కృష్ణ—తే॥ గీ॥ కన్నెప్రాయంబునందు భాస్కరుని కరుణఁ
బడి నెలలు మోసి నినుఁ గన్న పడఁతి కుంతి
చేరఁగాఁ దీసి నిన్నుఁ బెంచినది రాధ
నీవు రాధేయుఁడవు గావు నిశ్చయముగ.

నీ వెఱుంగని ధర్మశాస్త్రంబులు లేవు కానీనునకును సహోఢునకును దల్లిని బెండ్లియాడినవాఁడె తండ్రియని చెప్పుదురు కావున ధర్మరాజాదులవలె నీవును బాండవుఁడవే, దుర్యోధనుఁడు సంధికొడంబడఁడని యెఱింగియు నీయుదంతంబుఁ దెల్పి నిన్నందోడ్కొనిపోఁదలంచుటయే నారాకకుం బ్రథమకారణము.

ఉ॥ అంచితులైనబందుగుల యందఱిముందఱఁ జెప్పి నిన్ను మె
చ్చించెదఁ గుంతిచేత రవిచేత నిజం బని నీకు సాక్ష్య మి
ప్పించెద ఫల్గున ప్రముఖవీరులు గొల్వఁగ నెల్లభూమి నే
లించెద నచ్ఛకీర్తివిమలీకృతసర్వదిగంతరంబుగన్.

గీ॥ మాతృపక్షము మేమెల్ల మమ్ముఁ జూడు, మనకు! పితృపక్షము యుధిష్ఠిరాదులెల్ల
వారిఁజూడుము నావెంటవారికడకు, రమ్ము మీయమ్మయలర రాజ్యమ్ముగొమ్ము.

మఱియు నీకు ధౌమ్యులు వేదోక్తంబుగఁ బట్టాభిషేకంబు నెఱపునట్లొనరించెద

మ॥ వ్యజనంబున్ ధరియించు ధర్మజుఁడు; దివ్యచ్ఛత్రముం బట్టు వా
యుజుఁ; డశ్వంబులఁ దోలుఁ బార్థుఁ; డభిమన్యుం డంకమం దుండు భూ
ప్రజలెల్లన్ జయవెట్ట నీకు జరుగున్ బట్టాభిషేకంబు; నా
నుజ! మాద్రేయులు ద్రౌపదీయులును నేనున్ యాదవుల్ వెంట రాన్.

ఇదియును గాక యొక్కవిశేషంబు చెప్పెద నాలకింపుము.

ఉ॥ ఏసతి వహ్నిలోన జనియించెను జన్నమొనర్చువేళ; ను
న్నేసతి పెండ్లినాఁడు నృపులెల్లఁ బరాజితులైరి క్రీడిచే;
నేసతిమీఁదిమోహమున నింతలు చేసిరి రాజు నీవు; ని
న్నాసతి పెండ్లియాడఁ గలదాఱవభర్తగ సూర్యనందనా!

కర్ణ—వసుదేవకుమారా! నాయందలి సౌహార్దంబున శ్రేయస్కామివై తెలిపిన యీరహస్యము నాసహజకవచకుండలంబు లింద్రున కిచ్చువాఁడు సూర్యుని వలననే కొంచె మెఱింగితిని నీవలన సమూలంబుగాఁ దెలిసెఁ గాని—

ఉ॥ సూతునిచేతికిం దొరకి సూతకళత్రముపాలు ద్రావి యా
సూతునియన్నముం గుడిచి సూతకులాంగనయందు నందన
వ్రాతముగాంచి నేఁటి కొక రాజకుమారుఁడ నంచుఁ దెల్ప నా
చేతము సమ్మతించునె? యిసీ! యెవ రేగతి సిగ్గుమాలినన్.

క॥ లాలాస్వేదాదులఁ దా, నోలిన్ భరియించి నన్ను నోమినతల్లిన్
శీలవతి నంత్యకృతికిన్, బాలొనరింపకయమున్నఁ బాడియె వినుమన్.

ఉ॥ కామముచేతఁ గాని భయకంపితచిత్తముచేతఁ గాని యీ
భూమి సమస్తమేలుకొనువానికచేతనె గాని నేను నా
నేమము గోరి చుట్టముల స్నేహితుల న్విడనాడి నేఁడు మ
త్స్వామి సుయోధను న్విడిచి వత్తునె! వచ్చిన మెత్తురే జనుల్?

చతురుదధివేలావలయితం బగు నీధరామండలంబున కంతకుఁ బట్టము కట్టుకొందమను వేడుకయును నాకులేదు.

శా॥ నానేస్తంబును నాబలంబు మఱియున్ నాపెంపులో నమ్మి యే
భూనాథుండు దిటంబుగా రిపులతోఁ బోరాట మూనించె నా
భూనాథు న్విడనాడఁగాఁ దగునె! రేపో మాపో చానుంటి మే
నానం జెప్పెద నింతమాత్రమున కేలా యిట్టివా దచ్యుతా!

గీ॥ "అర్జునుం డోడుఁ గర్ణునకనుచు జంకి
పన్నె నీపన్నగడ" యంచుఁ బ్రజలు నిన్ను
నన్ను "సూతసుతుండు పాండవుఁడనంచు
రోయ కేగె" నటంచు దూఱుదురు కృష్ణ!

పదుమూఁడు సంవత్సరములనుండి సుయోధనుండు పేరుగా నేకచ్ఛత్రింబుగ నీభూమండలం బంతయు నేనే యేలితిని కావున విషయసుఖంబులమీఁదియాసయుఁ దీఱిపోయె, కాకున్నను ఇంకొకవిశేషంబు గల దాలకింపుము.

ఉ॥ నాదుహితంబు గోరియె జనార్దన! తెల్పితి వింతవట్టు వా
రాదృతిమై నమం గనుట యుబ్బరమే భుజదాజ్ఞ, రాజ్యసం
పాదన మే నొనర్చినను పార్థివుఁ డాధృతరాష్ట్రిమూతియే
కాఁ దగుఁ గాని యేనగుట కల్ల; భటుం డిటు లేలి కయ్యెడిన్.

నా కెట్లును రాజ్యాశ్వరత లేదు నేను దనకగ్రజుఁడ నని తెలిసినచో ధర్మమూర్తి యగుయుధిష్ఠిరుండు రాజ్యం బొల్లక పరిత్యజించుట నిక్కువము అట్లు జరుగుట లోకులకే కాదు నాకుఁగూడ న సమ్మతమే, యే మంటివా?

గీ॥ నిత్యసత్యవ్రతుం డన నెగడు ధర్మ,
తనయుఁడే నేల నేలఁగఁ దగినవాఁడు
కురుపతిని గెల్తురే కలుంగుదురు నిక్క
వముగ నీదయచేతనే పాండుసుతులు.

మ॥ అతయక్ నేరనివాఁడఁ గాను విను కృష్ణా! యుద్ధయజ్ఞం బొగిన్
జరుగున్, దానికి హోత యర్జునుఁడు; స్రుక్సంపత్తి గాండీవ; మ
క్కురురాట్సైన్యమదంబ యాజ్య మగుఁ దక్కుంగల్గుసర్వంబు నే
ర్పరి వీవే ఘటియింతు వేత్తవును నధ్వర్యుండవున్ గావునన్.

తే॥ గీ॥ అఖిల మెఱిఁగియుఁ బార్థుల ననఘమతుల
నట్లు సభ నాఁడు నే దూఱ నాడు పెల్ల
నలసుయోధనుప్రియమున; కది తలంపు
వచ్చి నామన మష్టప్ప విచ్చి పొగులు.

ఇఁక నాకు సెలవిమ్ము ధర్మతనయున కీయుదంతము తెలుపకుండ నాకు వరమిమ్ము.

కృష్ణ—(తనలో) ఔరా! యీతని మనోనిశ్చయము! (ప్రకాశము) వికర్తనకుమార! సర్వజ్ఞుండ వయ్యును దొల్లి రావణునిగతి ననుకరించుచున్నాఁడవు నా కేవో కొన్ని సుఖప్రీతికరము లగుమాటలు చెప్పి నుఱిఁగి పోఁదలంచు

చుంటివి కాని నీకుఁ బూర్తిగా జయాభిలాష కల్గియున్నదనుట నేఁ గనిపెట్టితిని, ఈమాటగూఁడ విని యరుగుదువుగాక.

శా॥ సేవాధర్మము గాన రాజ్యమును శాసింపంగ నేఁ జాల నం
చీ వాడన్ జనునయ్య! ఏనికయి యెందే నేగి యార్జించు నా
శ్రీ వాలింపఁగ రామి కొప్పఁ జను నీశ్రీయేమ నీకిచ్చు న
ప్డేవాఁ డాధృతరాష్ట్రిమూతి గొనఁగా! నేమందు వీమాటకున్?

ఉ॥ పట్టిభిభీషికల్ సలుపువైఖరి గా దిది; భీష్ముఁ దొట్టి మి
మ్మెట్టుల నేని బట్టి వధియించుట నిక్కువ; మట్టిమాచఁల్
పట్టుఁగఁ బార్థులందుఁ గనుపట్టుచునున్నవి వేనవేలు, నీ
చెట్టతలంపు మాని దయ సేయుము ధర్మజునొద్ద కొప్పఁగన్.

తే॥ గీ॥ అరిగెఁ గృతమును ద్రేత ద్వాపరము జరిగె
నిట్టికదనంబుఁ బార్థునియట్టిజోదు
నెందు నేరుమ జూచి మున్నెఱుఁగ రన్న
పగిది తెలియంగఁ బడుఁ జుమ్ము మగుడు మిటకు

క॥ ఈవే కారణ మింతకుఁ, జావవు నీవొకఁడవే విశాంపతు లెల్లన్
నీవలన మ్రిందుదురు నీ, సేవాధర్మమున కేమి చెడు జగ మెల్లన్

కావునఁ బిదప విచారించిన లాభముండదు మున్నే మేల్కొనుము మాటాడకుము.

కర్ణ—నందనందనా! నీవాక్యంబులం దొక్కటియుఁ బ్రత్యాఖ్యానం బొనర్పఁ దగినది లేదు సర్వము నీ వనినట్లే జరుగును ఇంత గాఁ దెఱిఁగిన నీకుఁ గర్ణునిమనోనిశ్చయము మాత్ర మగోచర మగునా! అట్లెఱిఁగియు నన్నేల నిర్బంధించెదవు.

చ॥ ఇపుడు తటస్థమైనపృథివీందిర మహాప్రళయంబుపట్ల భూ
మిపతియుఁ దమ్ముఁడున్ శకుని మిత్త్రుఁడు నల్వురు వీరు కారకుల్
కపటము లేదొకింత యిటఁ; గౌరవనాశన సూచనల్ నిజం
బపరిమితంబుగాఁ గనఁగ నయ్యెడు నాకును నేమి సేయుదున్.

మ॥ మన దుష్పార్థులవంకకున్ జనము కర్మం బెట్టిదో! పారి చె
ప్పిన లాభం బిఁక లేదు, కీర్తి కయి పృథ్వీనాయకుల్ పోరి చ

చ్చినఁ జాని, మ్మిది భారతావనికి సుశ్రీ దెచ్చి దృష్టాంతమై
చనుఁగా కల్లెడ మేటిసత్కవులవాచాశుద్ధికిన్ మూలమై.

కృష్ణ—(నైరాశ్యమును సూచించుచు)

గీ॥ పృథివికి వినాశనము సమీపించఁబోలుఁ, గానిచో నానుడుల్ మది నూననేర
నంతటిని కృష్ణుఁడే కర్ణుఁడు! (తలపంకించి పెదవి విఱచి)
ఆగువినాశ, కాలమునఁ జెడ్డ బుద్ధిగాఁ గానిపించు.

కర్ణ—(వినియు విననియట్లు నటించి) బావా! వసుదేవనందన!

క॥ సకలక్షత్రకులవినా, శక మగునీసమరభరము సడలినపైఁ దీ
రికమై నిను దర్శించెద, నోకా! స్వర్గమునందుఁ జూతు నోకా! లేకున్నన్.
నాకాజ్ఞ యొసఁగుము.

కృష్ణ—మంచిది.

కర్ణ—(నిష్క్రమించును.)

కృష్ణ—(తనలో) ఇఁక సంగర మెట్టును దప్పదు యావచ్ఛక్తిని వినియోగించితిని గావున నన్ను లోకులు నిందింపరు (పరిక్రమించి వెనుకఁ జూచి యోజించి) అవునవును కుంతి యొకసారి యీతనికి నిక్కము బోధించినచో నితఁడు వెట్టి కుదురునేమొ (పెదవివిరచి) వినఁడు

క॥ జనని వచించిననిక్కము, జనకుండు వచించినను "యశమొ చచ్చుటో త
క్కనితర మీతఁడొల్లఁడు, కనుఁగొనఁబ్రాణంబు తృణము గా దీతనికిన్

కానిమ్ము ఇచ్చట సభావిశేషములను విశేషించి కుంతి బోధించిన నీతులును ధర్మజాతున కెఱింగింతుఁ గాక (నిష్క్రమించును.)

కుంతి—(ప్రవేశించి తనలో) అకటా! నేనేమిసేయుదును. కర్ణుఁ డర్జునుచే మడిసినను నర్జునుఁడు కర్ణుచేఁ దెగినను నాకొకవిధ మైనదుఃఖమే కావున నెట్లోఁ బోయి బోధించి పాండవులం జేర్తుఁ గాక (యోజించి) ఇది గాక యితఁడు తప్ప దుర్యోధనుసేనలోఁ బాండవులకపకృతి చేయఁ దగువారు గల యోధు లంతగా లేరు భీష్మద్రోణకృపాశ్వత్థామ లెన్నఁడును నాసుతుల యెడఁ బ్రేమదప్పి వర్తింపరు కావున వీని నెట్లేని ద్రిప్పి సుఖ ముండెదఁ గాక (పరిక్రమించి) అదె భాగీరథీతీరమున కృతస్నానుండై నాయగ్రితనూజుఁడు సూర్యోపాస్తి యొనరించుకొనుచున్నాఁడు. (సమీపించును)

కర్ణ—దేవీ! అతిరథసుతుండును రాధేయుండును నగు వసుషేణుండు నమస్కరించుచున్నాఁడు.

కుంతి—(కౌఁగిలించుకొని) తండ్రీ! నీవు కౌంతేయుండవుగాని రాధేయుండవు కావు, కుంతిభోజునింట నేను కన్ననై యుండి దూర్వాసుం డొసంగిన వరంబు పరీక్షింప దివాకరుం దలంచిన నతని ప్రసాదంబు నాకు నిన్నను గ్రహించె. నేనును గౌలీనంబునకు జడిసి నిన్ను గంగా జలంబుల విడిచితిని. సహజంబు లగుకవచకుండలంబు లుండుకతంబునఁ దండ్రికంటె వేయి మడుఁగులు కాంతియందు మిన్నవై యున్న నిన్ను వదలిన మహాపాపాత్మురాల నగు నాయపరాధంబులు మన్నించి నీతమ్ములతోఁ గలిసి రాజ్యమేలుకొనుము. (ఆకాశమునందు)

చ॥ నిజము కుమార! కుంతికి జనించిన మాట నిజంబు భాస్కరా
త్మజుఁడవు తల్లి చెప్పినవిధంబునఁ జేయుము రాజు లందఱుం
బ్రజయు ముదంబు నొందఁ గురుపాండవయుద్ధము మాన్పించి ధ
ర్మజునకుఁ బ్రీతి గొల్పి యసమానయశోభరము వ్వహింపుమా.

కర్ణ—పాండుమహిషీ! ఏను గుంతీనందనుఁడ ననుమాట నీవెకాక యాకాశవాణి కూడ స్పష్టపఱచెఁ గదా! అయినను.

ఉ॥ కూటికి గుడ్డకై పరులకొంపకుఁ జేరి త్రయోదశాబ్దము
ల్నాటిన దుఃఖముల్మది కలంపఁగ నుంటివిగాని "యిట్టిదీ
మాట" యటంచుఁ దెల్పితివె మానిని! యాత్మహితంబుఁ గోరి యీ
నాఁటికిఁ జెప్పవచ్చితివి నాపయిఁ బ్రేముడి కల్గుపోలికన్.

ఉ॥ ఇంచుకయైన లోఁ గరుణ యెంచక కన్నకుమారు గంగ క
ర్పించిన గొడ్డురాల విఁకఁ బ్రేముడి యెక్కడిదమ్మ నీకు! నా
యంచిత మైన రాచకొల మాఱడివుచ్చితి సూతధర్మము
ల్గాంచితి వీటిఁబుచ్చినకులం బిఁక వచ్చునె! సంధిఁ జేసినన్.

పంచపాండవులనుమాటను వేఱుచేయుట నాయభిమతముగాదు. అదియునుంగాక

ఉ॥ చిన్నతనంబునుండి దయచేసి రమావిభవం బొసంగి నా
యున్నతిఁ గోరి ప్రాపయి జయోద్ధతిఁ బూన్చిన రాజుకన్న నా

కన్నలుఁ దమ్ములుం గొడుకు లాప్తులు నెక్కువ కాదు వాని దీ
యన్నువప్రాణి వానివిడ వాడుట నాపని గాదు మానినీ.

కుంతి—కుమార! పంచపాండవు లనుమాట వేఱుచేయుట నాయభీష్టము కాదంటి
వే! కానిమ్ము అట్లే నాకు వర మిమ్ము.

కర్ణ—పాండవజననీ! నీయభిమతం బొసంగితిని. నీవచ్చిన కార్యము సఫలమాయెఁ
గదా! యిఁకఁ జనుము.

గీ॥ సమరమునఁ జేతఁబడినను జంప నేను, ఫల్గునుఁడుతప్పఁ దక్కిన పాండుసుతుల
నేనుమడిసిన నున్నవారేగు రుందు, రతఁడు మడిసిన నాతోడ నైదుగురము.

కుంతి—(తనలో) అర్జునుఁడు వీనిచేతఁ జిక్కువాఁడు కాఁడు.

కుంతి—కుమారా! ఉపపాండవు లేవురపైఁ గూడ దయ యుంచుము.

కర్ణ—కురుకులవధూమణీ! ధర్మపుత్త్రాదులతోఁ గలియుమనుట తప్పఁ దక్కిన
నీయభిమతమ్ములన్నియు నెఱవేర్చెదను.

క॥ వారితోనరుదెంచెడి నరు, నరిసి భయం బంది నట్లె యపార్థులతో
నరుదెంచెడి నన్నుఁగని, పాఱఁబోరి నవ్వుదురు శత్రుభూపతులెల్లన్.

(నిష్క్రమింతురు.)

గద్య

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వరులచే రచిం
పఁ బడిన పాండవోద్యోగమునందుఁ
జతుర్థాంకము.

పాండవోద్యోగము.

పంచమాంకము.

—:0:—

(పంచపాండవులును శ్రీకృష్ణుఁడును ప్రవేశింతురు)

ధర్మ! కృష్ణా! వసుదేవనందన!

ఉ॥ ఇంతకు మున్ను నీనుడువు లెల్ల విశేషము లాలకించితిన్.
జింత నశించె సాహసము సేయఁ దలం పుదయించెఁ గౌరవ
ధ్వాంత మడంచి భూపతిపదంబు వహింపఁగ నిచ్చ పుట్టె స
ర్వాంతము కాక తీఱ దకటా! యెవ రాఁగఁ గలారు దైవమున్.

భీమ—అన్నా! దైవ మేమి చేసె! అన్నిటికిని నక్కురుకులపాంసనుం డగు
సుయోధనుఁడే కారణము.

ఉ॥ వానిమదం బడంచి బలవంతుల వైరులఁ గొల్ల దుంచి యున్
బూనుప్రతిజ్ఞలన్ దెలిపి భూమికి నిన్ బతిఁ జేసి యయ్యర
ణ్యాని వసించుచున్ గుడిచినట్టి మహావ్యథ లెల్లఁ గల్ల గా
మానవతీలలామ కభిమానము నిల్పెద యాజ్ఞసేనికిన్.

(పటాక్షేపమున నొకపురుషుఁడు ప్రవేశించును)

పురు—దేవా! జయము జయము, తమ యాజ్ఞానుసారమ్మున స్కంధావారమెల్లఁ
జూచి వచ్చితిని, ఇరువాఁగును సర్వసిద్ధముగా నున్నారు మఱియొకమనవి
కురురాజేంద్రులకో గాని యులూకు నిచటి కంపునను వార్త నొకఫణిహారి
వలన వింటిని, ఇంతట నంతట నతఁడును రావచ్చును.

కృష్ణ—నీవు పోయి యాఫణిహారి నిట కంపింపుము.

పురు—చిత్తము (నిష్క్రమించును)

ఫణి—(ప్రవేశించి) జయము జయము

భీమ—కౌరవసేనయందలి విశేషము లేమి

ఫణి—సుయోధనుఁ డమఁగఁ గాఁ గురువృద్ధుఁ డగు గాంగేయుం డుభయసేన
లందును నతిరథమహారథనిర్ణయ మొనరించునప్పుడు—

అర్జు—ఏమి జరిగెను.

ఫణి—కర్ణు నర్ధరథులలోఁ బరిగణించెను.

ధర్మ—ఈవిషయమునఁ దాతగారిదే లోప మనక తీరదు.

తే॥ గీ॥ అతఁ డర్ధరథుండైన నన్యుఁ డెవ్వఁ, డతిరథ మహారథాభిఖ్య లందువాఁడు
తాతగా రేలకో! యంత చేతఁగాని, వానిఁ గాఁ గర్ణుఁ గాంచిరనూనబలుని

శ్రీకృ—ఓయీ! అర్జును నేతరమునఁ బరిగణించిరి?

ఫణి—క॥ నరుఁ డీతరమున వాఁ డని, తరమే వర్ణింప నతఁ డతిరథ మాతఁడౌ తా
నరయంగ లేఁ డనిన నొం, డొరు లెవ్వరు నిర్ణయింతు రుర్వీస్థలిలో.
అని చెప్పిరి.

అర్జు—తాతగారియెడల సూతపుత్రునిమైత్రియే కాక నన్నుఁ గూడఁ బూర్తిగా నవమానించినారు.

క॥ పార్థుఁడఁట! కర్ణుతోఁ దా, నర్ధరథునితోడఁ బోరునఁట! యని మింటన్
స్వర్థాము లాడుపలుకులు, వ్యర్థమనోరథునిజేయవా! నన్నాజిన్.

కృష్ణ—దానికేమి! రేపటినుండి నిన్నెదుర్కొను వారందఱును నతిరథమహారథ సమరథులే యగుదురా!

క॥ కొందఱుమహారథులు మఱి, కొందఱు సమరథులు మఱియుఁ గొందఱతిరథుల్
కొందఱు నర్ధరథులు నీ, సందడి కార్యమున నుండ్రి జనవరు లందుర్.

నకు—అన్న తాత్పర్య మది కాదు వ్యంగ్యార్థ మటునది సర్వవిధముల సమానులకే యేర్పడినది కాని, తదితరులకుఁ గాదు కావున నిది విచార్యమే.

కృష్ణ—భద్రా! కర్ణు నర్ధరథులలోఁ జేర్చుటకు గాంగేయుం డేమి హేతువులు చూపెను?

ఫణి—ఇతని కింతకు మున్ను దటస్థించిన గురుశాపాదికము నాధారపరించి తన మాటను దాను సమర్థించుకొనెను.

కృష్ణ—(ధర్మజునిదిక్కు) శాంతనవునినిర్ణయము కడు న్యాయ్యముగా నున్నది.

ఉ॥ అర్జునుఁ డన్నచో శివుని యాహవమందు జయిఁ జూచినట్టిదో
ర్గర్జుఁడు నిర్జితాసురుఁ డఖండుఁడు; కర్ణుఁడు బాహుసంపదన్
దుర్జయుఁ డైన నీయనఘుతోఁ దుల యే! గురుశాపదగ్ధుఁ; డ
ధూర్జటిజిష్ణు లైనన్ విజయ మొందరు సూ! గురుశాపదగ్ధులన్.

ధర్మ—ఏమైనను దాతగారి యశశ్చంద్రునం దిది యొక కళంకముగా లోకు లనుకొనక యుండ రని తలఁచెదను, (ఫణివంకదిక్కు) కురుపితామహుఁడు తన్నర్ధరథులలోఁ జేర్చినందులకుఁ గర్ణుఁడు సమ్మతించి మిన్నకుండెనా?

ఫణి—అతఁడేల యూరకుండును తోకత్రొక్కిన త్రాఁచువలె నిట్టూర్పు నిగుడించుచు "నోయీ! పితామహా!

మ॥ వినుమే నర్ధరథుండనైన నగుదున్ వీరుల్ విచారింప నం
దునకు న్నిక్కముగా వటందురి గడువృద్ధుం డంచు నిన్ జూడు మ
న్ననమైఁ జూచి వినిర్ణయంపుఁబదవిన్ దాఁకొల్పుటే తప్పుగా
ని, నినున్ జెప్పఁ బటన్న యప్పు డగుఁగా! నీయిష్టమే యిష్టమై.

క॥ నీఁ డెట్టిఁ డైన నను నీ, వోడిమి యాలమున నడఁగి పోవుదనుకఁ బో
రాడుటకు రాను నీపస, చూడ గలరు వీరులెల్ల శూరమ్మన్యా.
అని యస్త్రసన్న్యాసము గావించెను.

కృష్ణ—ఇది పునరుక్తి, అతనియస్త్రసన్న్యాసము మాట కేమిగాని

ఉ॥ ముందుగ భీష్ముఁ డీల్గు నని మోఱకుఁ డీతనిపోక చెప్పె దీ
నం దెలియంగ నయ్యె ఘటనం దనుఁ డాపయి నీల్గు నంచు; మి
న్నందినవాఁడునుం బలె దురాగ్రహమున్ బ్రకటించు నీతఁడా
మందక యుండువాఁడు; సుగమం బఖిలం బని తేలె వారికిన్.

ధర్మ—అగుఁగాక సూతపుత్రుని దురాలాపములకుఁ దాతగారే ఘనిరి.

ఫణి—అనుట కేమున్నది తత్కాలోచితముగఁ దనకున్ జనించినకోపావేశము నెల్లఁ జెఱుపవ్వుగా మార్చికొని "ఓయీ! రాధేయ!

చ॥ నృపతి సమీకభార మిది శక్తిని మోపినవాఁడు గాన నీ
చపలత నీదునీచతయు సాఁగుటకున్ దఱి యయ్యెఁ గాని చోఁ
దపతపలాడునీపటుచుతప్పును పౌరుష మేమి యౌనొ! వి
నిపలితభావ మేమగునొ నీ కెఱుఁగన్ బడకున్న యింతకున్.

క॥ నీ వెంత! నీకుఁ గల్గిన, చేవయు నది యెంత! నీవు సేయుసహాయం
బావంత గాదు నాకుఁ ము, దావహమే! నీవు రామి యాహవమునకున్.

ప్రతీహారి—(ప్రవేశించి) జయము జయము శకునిపుత్త్రుండగు నులూకుండు వచ్చి యున్నవాఁడు.

ధర్మ—శీఘ్రముగఁ బ్రవేశ పెట్టుము.

ఉలూకుఁడు—(ప్రవేశించును)

ధర్మ—(చేతఁ జూపి) ఆయాసనము నధిష్ఠింపుము.

ఉలూ—(కూర్చుండి)

మ॥ వినుమా! కౌంతేయ! యజాతశత్రువ! మహావీరుండు దుర్యోధనుం
డనుపంగా నిట కేగుదెంచితి, నతం డాడంగ శాసించి పం
చినమాటల్ గల వొక్కకొన్ని, యవియే చెప్పన్ బడున్ బెక్కి నీ
సును బో నాడి వినంగ బాడి యగు నీసోదర్యులున్ నీవునున్.

ధర్మ—దూతవై వచ్చిన నీపైఁ గనలుటకు నే నేమి సుయోధనుఁడ ననుకొంటివా! నీధర్మమును నీవు సంపూర్ణముగ నెఱవేర్చికొనవచ్చును.

క॥ చేయఁ గలకార్య ముండినఁ, జేయన్ వలె ధార్తరాష్ట్రు శిక్షింపవలెన్
న్యాయముగ రణమునం ద, న్యాయముగాదొక్కొ! దూతవగునిను నొంపన్.

ఉలూ—దానికేమి యది విచారణాంతరము ప్రకృత మనుసరింతము నామొగమున సుయోధనుం డనిపినపలుకు లివి.

చ॥ సలుపు ప్రతిజ్ఞలన్ నిలుపఁ జాలఁ బ్రియత్న మొనర్పుఁ డూరకే
పలికిన లేదు లాభము, సభాసదులందఱు మున్ వినంగ నీ
వలలుఁడు పేరెల నాతొడలు వ్రచ్చెద నంచును దుస్ససేను పే
గులు మెడఁ దాల్చి శోణితము గ్రోలెద నంచును జ్ఞప్తియున్నదే.
(ప్రత్యేకించి పాండవులను గేలఁ జూపుచు)

ఉ॥ జోగితనాన నొక్కరుఁడు, సూపుఁడు గానొకరుండు, పేడియై
బోగపువిద్దె నేర్పుచు నపుంసకతాభర మూని యొక్కఁ, డు
ద్యోగము వాజిశాలఁ గొని యొక్కఁడు; వేఱొకఁ డాలమందలోఁ
బా గతి యూడిగంబు గొను బాలిశు లొక్కొ! నరున్ జయించుటల్.

ఉ॥ ఎవఁడొ పితామహుర్ దొడరు! నెవ్వఁడు ద్రోణు నెదుర్చు! నెవ్వఁ డా
భావవిదుఁ గర్ణు నోర్చు నెవఁ డాఁగుఁ గృపున్ గురుపుత్త్రుతోడఁ డా
నెవఁ డని సేయునో సరిగ నిప్పుడ చొప్పడ నేర్పరించుకొం
డవల విచారమంది ఫల మందరు రే పని మ్రిందుఁ డందఱున్.
(భీమాదులొకరి మొకము లొకరు చూచుకొనుచుఁ గోపావేశము నటింతురు)

కృష్ణ—(నివారించును)

ధర్మ—ఇంకను జెప్ప మనిన వున్నవా! సమాప్త మయ్యెనా!

ఉలూ—కలవు వచించుచున్నాఁడను అప్పుడే నీతమ్ములకు నాపై నాగ్రహ ముద యించుగుఱుతులు కనుపట్టుచున్నవి ఇఁక ముందు వీరు బొత్తిగా వినఁ జాలరుకదా !

అర్జు—(చిఱునవ్వుతో)

శా॥ బావా! నీపయిఁ గోప మేమిటి కహో! బ్రహ్మాస్త్రమున్ దీయునే
యేవాఁడేనియుఁ జాటకైరముపయిన్! హేయాతిహేయంబు గా
కే! వీరుం డటు చేసినన్; కడమ సందేహంబు లేకుండ నా
చావైదగ్ధ్యమెలర్పఁ జెప్పి కురురాజప్రీతి సంధింపుమా!

ఉలూ—(తనలో) అర్జునునిమాటలు నాకుం బోటులకన్న మిన్నలై నాటుచున్నవి అయినను నిందుఁ గోపంబు కర్తవ్యంబు గాదు ధర్మజాంకుశంబునకుఁ దక్కిన మూఁడుగజమ్ములును లొంగినట్లు భీమమత్తేభంబు లొంగదు. (ప్రకాశము) శేషము నాలకింపుఁడు.

ఉ॥ ఈ రొక రాజపుత్త్రికుల రేని ధ్రువంబుగ నాజి సిల్పి మీ
బీరము చూపుఁ డర్జునుని పెద్దధనుస్సును వాసుదేవు నే
మారసి భాగ మిత్తు మని యాత్మఁ దలంచితి రేమొ! భీష్మునిన్
జేరిన యుత్తరక్షణము చేరెదఁ గవ్వడి కాలుప్రోలికిన్.

మ॥ సభలోఁ బెండ్లమునాథపోల్కె వగపన్ శౌర్యంబుఁ జూపింపలే
నిభవాదృగ్రిపుసంతతిన్ రణములో నే నెట్లు సంధింతు! కూ

రథువుల్ తాదృశకాలమందుఁ దమధైర్యస్థైర్యగాంభీర్య భూ
ర్విభవంబుల్ ప్రథ దక్కి నమ్రముఖులై భీపెంపు వాటింతురే

(భీమాదులు మరలఁ దలలు వంకించుచుందురు)

(కృష్ణుఁడు మరల వారించును)

ధర్మ—(తొందరగా) అయినదా! యింకను నడువవలయునా! భయము లేదు దూతవుగదా! తుట్టతుదవఱకుఁ గానిమ్ము.

ఉలూ—ఇఁకఁ గొంచెము మాత్రమె యున్నది వినుండు.

ఉ॥ మాయలమారి, కొంపలను మాపునుపాయము లెన్నియెన్నియో
నేయఁ గలాఁడు జ్ఞాతు లని సేయఁగఁ బన్నినవాఁడు మాధవుం
డే యిఁక మీకు దిక్కగుతఁ; గృష్ణులు జిష్ణులు కొంద ఱొంద ఱే
మాయలు పన్నినన్ భయము మా కుదయింప దెఱింగి రం డికన్.

అవి సూత్రప్రాయముగా మీయెల్లరకున్ జెప్ప మనిరి.

భీమ—(పండ్లు పటపట గొఱికి మండిపడి) ఓయీ! దుర్ద్యూతరతలోక! కాశికాపరపర్యాయాఖ్యాక! ఉలూక!

ఉ॥ దూతవు గాన నీపలుకుదుండగముల్ సయిరించినాఁడ నీ
నేతమదం బడంచుకొడ నీవును దంత్రియు గ్రుడ్లనీటితోఁ
జాతుకుగాక యప్పటికి శూరుఁ డెవండును మిమ్ముఁ జంపి దు
ర్ద్యూతము దుంపఁ ద్రుంపి జయప్రోలికిఁ దోలక యూరకుండినన్.

ధర్మ—తమ్ముఁడా! యొరులకు బోధించుటకు బదులు నీవే కోపవశిన ఁకఁ గవలా! సైరించువారు.

కృష్ణ—(భీముని దనవెనుకకుఁ దీసికొని సకోపస్మితముతో) గాంధార రాజతనూజ! మీ తండ్రితో నామాటలుగా వచింపుము.

ఉ॥ చావు ధ్రువం బటంచు చెడిఁగి చావును శూరులు మెచ్చునట్లు; లీ
చేవ రణాంగణంబు దయ చేసినయప్పుడు మాపు టొప్పఁ గా
కీవిధి నూరకే మొఱఁగ కెవ్వరు నవ్వరె! చివ్వ యెల్లియే
కావుర దత్తఱంపడుట కర్జము! గర్జలు దుర్జయంబులే.

మ॥ ఖలుగన్ గొట్టుట నిక్కమే యెఱుఁగు ముర్వీనాథ! నీయారువుల్
సరిగాఁ గాపానరించుకొ మ్మనజవక్షస్స్వము కౌక్షేయకా
క్షురధారన్ విదలించి శోణితము నాస్వాదించు నీభీముఁ; డె
వ్వరు మాన్పం గలవారొ వారి నిపుడే ప్రార్థించి కాపుంచుమా!

ఉలూ—(తనలో) ఈమాటలు విని యూరకుండుటకన్న మానికిఁ జావు కడు మేలు గదా! దీనికంతకును నెల్లి రణమ్మున నాయస్త్రశస్త్రములే ప్రత్యుత్తరం బొసంగుఁగాక (ప్రకాశము) నే నిఁక నరుగ వచ్చునా?

ధర్మ—ఇదిగో! నరుగుదువు గాని యెవఁడురా! అక్కడ, చందనతాంబూలాంబరాభరణాదులఁ దీసికొని రమ్ము, ఈ గాంధార రాజతనూజుం గారవింప వలయు,

భటు—(తత్సహితముగాఁ బ్రవేశించును)

ధర్మ—(అవి యిచ్చి గౌరవించును)

ఉలూ—(పరిగ్రహించి ప్రయాణోన్ముఖుఁ డగును)

అర్జు—ఓయీ! కవ్వడి యిట్లు చెప్పె నని మీరాజునకున్ జెప్పుము.

శా॥ వా రున్నా రని వీర లుండి రని దుర్వారంపుగర్వోక్తులన్
నో రారన్ వ్యయ మేల చేసెదవు? నిన్నున్ బట్టి గాంగేయునిన్
ఘోరన్ జంపక మాన, మ్మఱి గురులన్ బోకార్తు, మామీఁద ని
ప్పారున్ గర్ణని దోలు లెంతపని! వాచాశూరునిన్ భీరునిన్.

ఉ॥ వీర లవధ్యు, లందు గురువీరుఁడు భీష్ముఁ డవధ్యుఁ, డందులో
ధీరుఁడు గుంభజుం, డతనిదీ టగువాఁడు తదాత్మజాతుదో
స్సార మపార, మల్లకృపుశౌర్య మవార్య, మటంచుఁ బొంగెదో!
పారసనేతృఁ డండఱిఁ జక్కఁగఁ బెట్టఁ గలాఁడు లేఁడొకో?

క॥ ఒరులభుజసార మేకద!, శరణము నీ! కాత్మబాహుశౌర్యౌదార్య
స్ఫురణంబు సున్న నీకై, కురువృద్ధున్ గూల్పవలసె గురువృద్ధులతోన్

ఉలూ—(కోప మడఁచుకొనుట నటించుచు నిష్క్రమించును)

ధర్మ—(కృష్ణునితో) బావా! వసుదేవనందనా!

క॥ సుమ రుక్మి విరూపునిగా, నొనరిచి రుక్మిణిని గొన్న యుక్తిపరుఁడవీ
వని తోఁడఁటె! నీరూపును, గను నరి నొనరించి లక్ష్మిఁ గైకొన లేమే.

భీమ—బావా! మహానుభావ!

ఉ॥ ఏమనుచుఁ జెప్పి తేఁడు? తనయొక్కెడుటన్ సహజాల్ దనూభవుల్
పోడిమి దక్కి యాలమున బూడిద పాలయి పోయి సైన్యముల్
గూడ నశించి తాఁ బిలువఁ "గో" యను లెంకయు లేక సర్వమున్
గాడయి తోఁచినప్పుడు వికావికలై యెద తల్లడిల్లఁగన్.

కృష్ణ—ఇంతయును నీభారతరణమునకు సూచనయే, అమాయకుఁడ వగు నీ నోట వెలువడిన యక్షరములే నిక్కము గాకున్న మాయికుఁ డగు భగవంతుని మాటలు వేదములా నిక్కములు!

ఉ॥ ఎవఁడు దురాగ్రహమ్మునఁ బయిం బడుచెట్టఁ దలంపఁ బోక కా
దవు నను చింత సుంత మది నానఁగ లేక కృతఘ్నతాగతిన్
దవిలి మహోపకారు లగుతమ్ముల నన్నను ధిక్కరించె న
య్యవినయపుంగవున్ దెలుపఁడా! భగవంతుఁ డయో! సుయోధనున్.

ఆ॥వె॥ నాఁడుఘోషయాత్రఁబోడిమిచెడిచచ్చు, వాఁడెకాఁడె! తానుబాండవాగ్ర
జుం డేమాయికుండు సుంత తమ్ముఁ డటంచు, బలిమిఁజేసి పార్థుఁబంపకున్న

ప్రతిహారి—(ప్రవేశించి) జయము జయము రుక్మి యనువిదర్భదేశాధిపతి దర్శనము నకై వచ్చియున్నాఁడు.

ధర్మ—(కృష్ణునితో) బావా! యేమనియెదవు

కృష్ణ—(చిఱునవ్వుతో) శీఘ్రముగ రమ్మనుము.

ప్రతి—(నిష్క్రమించును)

రుక్మి—(ప్రవేశించును)

ధర్మ—(సగౌరవముగా) ఆయాసన మలంకరింపఁ బడుఁగాక.

రుక్మి—కూర్చుండుట కేమి! కూర్చున్నను గూర్చున్నట్లె కూర్చుండకున్నను గూర్చున్నట్లె! (అర్జునుదిక్కు)

చ॥ విజయుఁడ! నన్ను నీ వెఱుఁగవే! విజయమ్మగువిల్లు నాది; మూఁ
డు జగము లేక మైనను జెడున్ జమి వేల్మిడి దానిచేత, నీ
గజగజ కొంత నేను విని కయ్యమునన్ గెలిపింప వచ్చితిన్
బుజములతీఁట నోఁగ రిపుపుంజముఁ ద్రుంచెద నిన్ భరించెదన్.

చ॥ భయపడి తీర్థయాత్రకు నెపంబిడి పోయెను బెద్దగొల్ల; నీ
కయి యితఁ డెట్టులో యనికిఁ జనుదెంచినవాఁడు గాని యే
మి యగును! నిట్టిగొల్లల కమిత్రులు జంకరు జంకితేని ని
శ్చయముగఁ జెప్పుమే పనికి సాయముఁ జేసెద నిన్నుఁ గాచెదన్.

భీమ—(మండిపడి గద గైకొని) అరే! కృతఘ్న! యేమంటివి?

క॥ ఈకృష్ణుఁడు నీశిరమున్, బోకార్పఁ దలంపఁ గరుణ పొంపిరివోఁ నిన్
జాకుండఁ జేసినందుల, కా! కృతమున్ మఱచి కారు లఱచెద విట్టుల్!

తే॥ గీ॥ యీఁడు లోకమ్ము లేకమై యెనయుఁ గాక,
యాలహాలాయుధునకు జంకనంగ నెట్టి!
దోయనాత్మజ్ఞ! గురుదూషణోక్తి కొక్క
మాఱు సైఁచితి నిఁక నొక్కమాఱు సైఁప.

కృష్ణ—(వారించి) ఏమి! నీ కీ వెఱ్ఱికోపము.

క॥ పిచ్చుకపై బ్రహ్మాస్త్రము, ప్రచ్చేడి వెఱ్ఱులును గలరె! ముసలాయుధు నీ
పిచ్చివెడంగని యోయన, నచ్చునె లోకులకు వీని నాలుకరయి చెడున్.

ఒక్కమాఱు కాదు పదివేలమారు లన్నను నీకితనిపైఁ గనలకుము నే నెందులకు మిన్నకుంటినో సుంత విచారింపుము.

భీమ—(ఆవేశముతో) నీవు రుక్మిణిం దలఁచి యన్న నొక దెబ్బ నిందించినను విని సైరించిన సైరింతువుగాక.

మ॥ గురునిందన్ విని శిష్యుఁ డెవ్వఁడును శక్తుండైనచో నాజమున్
దురితాత్మున్ బరిమార్ప కుండిన గురుద్రోహంబు వాటిల్లు, నె
వ్వరు వారించిన నాఁగఁ జాలఁడు, రణప్రారంభ మం దీమదు
ద్ధరణున్ జంపి గురుప్రియమ్ము ననుసంధానింతు మున్ముట్టికిన్.

రుక్మి—(తనలో) ఇతనిదురుక్తులు విని సైరించుట కడు భరముగా నున్నయది వీ డొక్కఁడే యైనచో నాకు జంకఁ బనిలేదు గాని తక్కినయైనచో వీరందఱు ము నాపై కలుకవచ్చును (విననియట్లు నటించును)

అర్జు—అన్నా! గురునింద వినఁగూడదని నీవు నొడివినపలుకులు గడు తెన్నుపలుకు
అయినను నితఁడు మనకు సహాయం బొనరించుతలఁపున వచ్చిన వాఁడు గాఁ
నితనిని వధింప నుద్యమించుట యిహపరలోక దూర మగుఁ గాన సైరింపు
(రుక్మిదిక్కై)

చ॥ ఎటులఁగనె! జ్ఞప్తి లేదె! తల నిప్పటికిన్ గలవేమొ నాఁటియా
సురకాలకంట్లు; గడ్డమును జుట్టును మీసలు నాఁడు నాఁటికిన్
బెరుఁగుచు గాని యేరికిని బీరము దాఁ బెరుఁగంగఁ బోదు నీ
తరము నెఱుంగఁ జాల రని ధర్మజుతమ్ముల నాత్మ నెంచితే.

చ॥ ఆరులకు నేను భీతి పడినట్టుగదా! కరుణించి నీవు మా
తురఁ బరిమార్పఁ గాఁ గడఁగి తోడుగ వత్తునటంటి తప్పెఁజా!
తరుణము, నాఁడు ఖాండవము దగ్ధ మొనర్చెడి పట్టునందు న
వ్విరటునకై పెనంగునెడ విస్మృత మయ్యె భవత్ప్రతాపముల్.
నీయిచ్చ వచ్చిన కడకున్ బోవచ్చును నీసాయము మాకుఁ గాఁబట్టదు.

క॥ కలఁ డిటఁ గృష్ణుం డని సి, గ్గులచే టని తెలియ వకట! కొంకక నోర
ట్టులు వచ్చిన నట్టులొకో, పలుకుట యాలోచనంబు వలవదె రుక్మి.

రుక్మి—(తనలో) నే నిప్పుడ పోయి సుయోధను సైన్యాధిపత్యమ్ము వహించి వీర
డిన వ్విల్లదమ్ములకల్ల భల్లమ్ములచే యుత్తరంబిచ్చెదఁ గాక (యోజించి)
అతఁడుఁగూడ నన్ను వలదు పొమ్మనునేమొ! అగుఁగాక నేమైనను "నేను
పాండవులకు భయపడినవాఁడ నన్నుఁ గాపాడు" మని యతఁడు నన్నుఁ
బ్రార్థించిన నే యంగీకరింతును గాని లేనిచో నంగీకరించుట యసంభావ్యమే
(నిష్క్రమించును) (తెరలో)

శా॥ జన్యాగారతపరశ్వతానగరరాజన్యాయుతాధీశమా
ర్ధన్యత్వప్రతిపాదకంబులు నగారాల్ మ్రోయుఁగాఁ జొచ్చె భ
త్రివ్యాయుంబునఁ బత్తు లార్చుచు ధరిత్రీజాతముల్ పేరన
శ్శోన్యంబున్ దెస లాడుచూట లన సైన్యారావ మొప్పారెడున్.

తే॥ గీ॥ ఎల్లి యుద్ధం బటంచు వీడెల్ల కొడలఁ,
జాటుచున్నారు ఫడవాళ్లు స్వనము లెసఁగ

కృష్ణసారథికుం డగు జిష్ణు రేపు
మాకు మనుకొనుచున్నారు సురులు చదల
(అందఱును నిష్క్రమింతురు)

గద్య

ఇది శ్రీ—తిరుపతి వేంకటేశ్వరులచే రచిం
పఁబడిన పాండవోద్యోగమునందుఁ
బంచమాంకము.

పాండవోద్యోగము.

షష్ఠాంకము.

—:O:—

(కృష్ణార్జునులు రథస్థులై ప్రవేశింతురు)

కృష్ణు—(కేలఁజూపి)

ఉ॥ కంటివె! భీష్ము; నల్లగురుఁ గాంచితె! గౌతముఁ జూచితే! ద్విష
త్కంటక! ద్రోణిమోముకళ గన్గొను మల్లదె! సూతపుత్రుఁ డొ
క్కంటఁ గురూత్తమాళిన్ గలసి కయ్యపుముచ్చట లాడెడిన్ సఖా!
బంటులఁ బోటుమానిసులఁ బాఱఁగఁ జూడు మపారసంఖ్యలన్.

అర్జు—(అనుత్సాహమును సూచించుచు) జగన్నాథ! పరాత్పరావతార!

ఉ॥ కొందఱు బంధుగుల్ గురులు కొందఱు కొందఱు తమ్ము లిందులోఁ
నందనులొక్క కొందఱు గనం దగుపౌత్రులు నందువారు రా
జ్యేందిరకై వృథాగ మన మీఁదఁ బ్రిందఁగఁ జేసి యీక్రియన్
డెందము రాయిగా సిరి గడించుటకన్నను బిచ్చ మొప్పదే.

సీ॥ ఏమంచు వాలమ్ము లేయఁగాఁ గలనొక్కొ! గలనొక్కొ పెదతాతగారిఁ
గురువుతో నేమంచు గ్రుద్దులాడుదునొక్కొ! యెదవొక్కొ కింతకాఁకోదఁజదొక్కొ
గురునకుఁ దరువాతగురుఁడైన కృపునితోఁ రిపునితోఁబలె మోహరింతునొక్కొ
ఇష్టమైత్రికిఁ డశ్వత్థామతో మామతో మద్రనృపునితోఁ దొడరుటొక్కొ.

తే॥ గీ॥ పెద్దతండ్రికుమారుల పెద్దనిద్దు, రించుకయుఁ గొంచకితఁడు వీక్షించుటొక్కొ
బాహ్లికాదిమహాకురుప్రభులనెల్ల, భల్లముల నెట్లు డొల్లింపఁ జెల్లునొక్కొ.

కృష్ణు—(తనలో) ఈభీష్మద్రోణాదిగురుపరంపరయు బాహ్లికాదిజ్ఞాతిపరంపరయు నితని డెందమ్మున కిట్టిమందత నాపాదించుట యొకయక్కజము గాదు (ప్రకాశము) అర్జునా!

ఉ॥ ఇంతకుమున్న గాదె! నృప నీవు రణమ్మున కాయితంబుగా
నెంతయు నొక్కి చెప్పితి, వి దేమిటి కింతటిలోనఁ దావకో
దంతము మాఱె! నన్నయును దమ్ములు సిగ్గుఁబడరొక్కొ! వైరు లీ
వంత లెఱింగిరేని గఱవంబులు పల్కరటయ్యొ! కవ్వడీ.

ఉ॥ చంపెడివాఁడు గాఁ డొకఁడు చచ్చెడివాఁడును గాఁ డొకండు దే
హంపుస్వభావ మిట్టిది భవాత్యయముల్ గనుచుండు జీవుఁ డీ
తంపులమారికాయమును దప్పయి నమ్మకసంగుఁడై మనః
జం పొనరింపకే రిపులఁ జంపుము నీవు నిమిత్తమాత్రమై.

ఈరహస్యము నీవును వినుము (చెవిలో నేమో చెప్పును)

అర్జు—తత్త్వవిదోపాధ్యాయ! వార్ష్ణేయ.

క॥ కులధర్మాంతకక్రమణము, కలుషావహ మన్నమాట కడు శ్లాఘ్యమ
యీ యిలకొఱకై బంధుల నా, ర్యులగురులన్ జంప నన్ను మొల్లదు తండ్రీ.

ఉ॥ ఎందఱు రాజు లేలిరి మహేంద్రమహావిభవంబులొంద మున్,
న్నెందఱు రాజు లేలుదురొ! యేరికి శాశ్వత మొక్కొ! దీనికై
బంధుల వంశవృద్ధుల నృపాలుర నన్యుల దేశికాదులన్
మ్రింపఁగఁ జేయుపాపునకు మంచిగతుల్ పరమందుఁ గల్గునే.

క॥ ఏ నొకనిమిత్తమాత్రమ, కాని ధరాజాల మెల్లఁ గడతేరి రసం
గా నామది కెక్కదు యది, సూనృత మెట్లౌనొ తెలియఁ జూపు మనంతా.

కృష్ణు—(తనలో) ఇతని కీసందియము విశ్వరూపప్రదర్శనమ్మునం గాని నివర్తింపదు (ప్రకాశము) అర్జునా! యొకసారి కన్నులు మూసికొని మఱి చూడుము.

అర్జు—(అట్లొనరించి మహాశ్చర్యముతో)

ఉ॥ ఎన్ని మొగమ్ము లున్నవియొ యెన్ని భుజంబులొ యెన్నిరూపులో!
కన్నుల వెన్నియో! యకట! కానఁగ వచ్చెడి భీతి హెచ్చెడిన్
జిన్నలుఁ బెద్దలున్ గలను జేయఁగ వచ్చినవారలెల్ల నా
పన్నులు గాఁగ నీయనఘవక్త్రములన్ బడుచుండి రోలిమై.

దేవా! నాయజ్ఞానంబు నివర్తించినది నీవు లోకక్షయకర్త వగు రుద్రుఁడవు కాని యాదవపట్టభద్రుఁడవు కావు నీచేఁ జంపఁ బడిన యీభీష్మాదియోధులఁ బిష్టపేషణం బొనర్చుట నాయశంబునకుఁ గాని వేఱొండు కాదు ప్రసన్నుండవై యీరూపం బుపసంహరింపుము. (అని కనులు మూసికొని ధ్యానించి తెఱచును)

కృష్ణు—(చిఱునవ్వుతో) బావా! నే నెవ్వఁడ.

అర్జు—(సిగ్గుతో) నీవు యదునందనుండవు మాపాలిటి కల్పవృక్షంబవు శిష్టరక్షణ దుష్టశిక్షణపరాయణుండవు లీలామానుష విగ్రహుండవు, తత్త్వమసీత్యాదివాక్యబోధ్యంబగు నాగమమూలకందంబవు నిన్నిదమిత్థమని నిర్ణయింప నెంతవాఁడను! బంధుక్షయకారణమ్మున వాయొనర్చు నపచార [illegible] న్నిటిని క్షమించి ప్రకృతకార్యాయత్తుండనై నొగ లెక్కుమన్నిచ్చిన [illegible] రంబు నాఱవేర్పఁ బ్రార్థించెదను.

కృష్ణ—(రథము తోలుట నటించి దృష్టినించి) ఫల్గునా! అటు చూచితివా! మీ యన్న నిరాయుధుండును నిస్తనుత్రాణుండును సాంజలిబంధుండునునై కౌరవ బలమ్ములోని కరుగుచున్నవాఁడు వెనువెంటన భీమ నకుల సహదేవ ధృష్టద్యుమ్నాదియోధులు తెచ్చపాటుతో నొకరిమొకము లొకరు చూచుచుఁ బోవుచున్నవారు.

(యథోక్తముగా ధర్మరాజు ప్రవేశించును)

అర్జు—(తెచ్చపాటుతో)

ఉ॥ "ఈనృపుఁ డింత బేలగునె! యిట్టిఁ డెటుల్ సమరావనీస్థలిన్
దా నడుగుంచె! నిందులకుఁ దమ్ములు సమ్మతి నెట్లు చూపి రో"
చాననముల్ నిగుడ్చి నృపు లందఱు వ్రేలిడి ముక్కుమీఁద నెం
తేనియు సంశయాంబునిధి నీఁదఁగ నన్న యదేమి యేగెడున్

కృష్ణ—అందులకున్ దగినకారణము నేనెఱుఁగుదును అజాతశత్రుండన సామాన్యుండు గాఁడు ఈసంశయించునృపాలుర కాతనిమనోవర్తనంబు గుఱుతింప నలవి కాదు మనముఁ గూడ నట కేగుదము రమ్ము (నిష్క్రమింతురు)

భీమ—(అడ్డు వచ్చి)

శా॥ అన్నా! యేమిటి కేడ కేగెదవు! దైన్యం బింద నీకేల! నీ
తెన్నెన్ జూచి రిపుల్ వికావిక నగన్, దేవాసురుల్ వచ్చినన్
బన్నం బందక పోరు మమ్మదిరి; నన్ బాలింగ శిక్షింపుమా!
వెన్నన్ జూడుము! వెన్నుఁ జూపకుము విల్విల్కాఁడ నిల్వెన్నుమా.

ధర్మ—(తప్పించుకొని నిరుత్తరుఁడై పోవును)

నకు—(అడ్డము వచ్చి)

శా॥ ఏ నుండన్ ధనము మేల! [illegible] కసిఁ గానీ! సర్వలోకమ్ములున్
నీ యాజ్ఞాధీను లైన మనకున్ గన్నారు కృష్ణుండు లేఁ
డో? సంగాఁ గొన్నిత్తు, విలుకాండ్రెవ్వాని పేర్విన్నఁ బ్రా
ణానన్ బ్రాణముల్ విడుతు రాధన్విన్ నరున్ జూడుమా.

ధర్మ—(యథాప్రకారము పోవుచుండును)

సహ—(అడ్డము వచ్చి)

ఉ॥ పన్నిన మొగ్గరమ్ములు "పెబాసిది యే"మని ముక్కవ్రేలితో
నిన్నును మమ్మునున్ దెగడ నీకిటు రిత్తఁ జనంగ నేల! యా
యన్న! కవల్ గదన్న మము నాఱడి పుచ్చకుమన్న! యేటికిన్
బన్నఁ బసేఁత వెన్నునకుఁ బార్థునకున్ దలవంపు నింపఁగన్.

ధర్మ—(పోవుచుండును)

(మరల నడ్డమై)

ఏలఁ జెందితివో? ధన్విపతంసగురుండు ద్రోణు వి
ఖ్యాతికి లొంగిపోయితివొ? గౌతముతీవ్రత కోపటించితో?
చేతను ప్రాణిక్రియమవిశేష మశేష మెఱింగి లొంగెనో?
యాతతి నీ తెలుంగు గన నేటికి! నేటికిఁ గొత్తలున్నవే!

భీష్మ—(ప్రవేశించి) ఓసేనానాయకులార!

శా॥ ఈయంచెన్నడి కేనిఁ బోవునదియే కాయంబు వాఁ జెల్ల దే
రేయో! బ్రద్దుకొనో యదోవిధమునన్ రేపేని యెల్లుండి గా
నీ యేలోగను మాడి వచ్చినఫలం బేమున్న! కాలంబులో
నాయుష్కాయము వారు పోయిరఁదు దివం బందుం డనిందార్హులై.

—(యోజించి) సోదరులారా! ఈయనఘు తాత్పర్య మిదమిత్థమని నిశ్చయింప రాకున్నది గురులన్ దర్శించి తదనుజ్ఞ వడయుటకై యరుగుచున్నట్లు లూహింపనయ్యెడిని నేనియ్యనఘుతో నున్నం జాలును గాన మీరియుదంతంబు మారాజకునితో విన్నవించి కర్తవ్యంబు నిర్ణయింపుఁడు.

(నకులసహదేవులు నిష్క్రమింతురు)

ధర్మ—(భీష్ముని సమీపించి)

క॥ పాయకరహాస్యకృతినే, శ్రీయుతకీర్త్యబ్ధిశంభుశేఖరమూర్తే
భూయో భూయోఽపిచ గాంగేయాయ నమో మహోగ్ర గేయాయ సతే.

(నమస్కరించును)

భీష్మ—(గ్రుచ్చి కవుఁగలించుకొని సంతోషముతో)

ఉ॥ వచ్చితి మేలుచేసితి భవచ్చరితంబు సహారతంబు నే
మెచ్చుట కాక దేవతలు మెచ్చుదు రన్యులు మెచ్చకుందురే?
వచ్చిన మేటిమన్నఁడవు నాయన! నీ విటు రాకయున్నచోఁ
జెచ్చెర శాప మిచ్చియె నశింపఁగఁ జేయుదుఁ జుమ్ము మిమ్ములన్.

క॥ పురుషం డర్థమునకుఁ గిం,కరుఁ డర్థము పురుషదాసి గా డెన్నఁడు నీ
తరపున దుర నొనరించుట, తరువాయిగఁ గోరు మిత్తుఁ దగ నేదైనన్.

ధర్మ—(అంజలి ఘటించి)

ఉ॥ కోరుట కేమి యున్నయది! కొండొకగోరిక; వి న్నదుర్వఁగా
నేరికి శక్యమౌ! దివికి నేగెడివారికిఁ దక్కు నాజ్ఞ యి
మ్మా! రణ మాచరించుటకు; నావర మేదుర మైనవృత్తి చె
న్నారఁగ దీవనల్ సలుపుమా! యనిలో జయ మంది తీరఁగన్.

క॥ పెంచితివి పెద్దఁజేసితి, వంచితముగ మంచితివి మహామహుఁడవు నిన్
గొంచక యెదిరించెడి యా, కొంచెపు మానిసుల లోభగుణ మెంచకుమా!

ఇఁక నొకమనవి (చెవిలోఁ జెప్పుట నటించును)

భీష్మ—(చిఱునవ్వుతో)

ఉ॥ న న్నెదిరింపఁగాఁ దగిననాయకుఁ డీభువనత్రియంబునన్
సున్న, వధించు టింక నెటు చొప్పడుఁ? జాపము మత్కరంబునం
దున్నపు డీపనిన్ సలుపనోపుట రుద్రునకేని గాదు నేఁ
డెన్నఁగ దీనిఁ గోరఁ దగ విప్పటి కేగుము రమ్ము క్రమ్మఱన్.

ధర్మ—చిత్తము సెలవిమ్ము.

భీష్మ—పొమ్ము నీకు జయమగుగాక, (దెసలు పరికించి) ఓఁ డెందులకో నావంకఁ
జూచుచున్నాఁడో ఆట కేగదఁ గాక (నిష్క్రమించును)

ధర్మ—(తనలో) ఇట్లే ద్రో[illegible]లంగూడఁ బ్రసన్నులం జేసికొనినం గాని జయంబు
సాధ్యంబు గానేరదు. (పరిక్రమించును)

ద్రోణు—(ప్రి[illegible]) ఓయేకాదశాక్షౌహిణీపతులారా! సేనలారా!

చ॥ సలుపుఁడు యుద్ధ మించుకయు శాస్త్రవిరుద్ధము గాకయుండఁ జే
ర్గలిగి [illegible] డెయ్యెడలం గయ్యపువస్తువు లంది యిచ్చువా
రల రణ[illegible]దరపరంపరలన్ బయిఁ జూడ వచ్చువా
రల [illegible]పఁ బోకుఁడు ధరమ్మగుఁ జుం డపకీర్తి యేనికిన్.

ధర్మ—(తనలో) వీరె ద్రోణులు (సమీపించి సాష్టాంగనమస్కార మొనర్చి)

క॥ ద్రోణాయ శిష్యకోటి, త్రాణాయ ధనుర్ధృదధికదర్పాపహార
ప్రాణాయ శిష్ప్రికల్పిత, బాణాయ నమోఽస్తు దేవ! భవతే గురవే.

ద్రోణు—(లేవనెత్తి కౌఁగిలించికొని)

ఉ॥ వచ్చితి మేలు చేసితి భవచ్చరితంబు నహారతంబు నే
మెచ్చుట కాక దేవతలు మెచ్చుదు రన్యులు మెచ్చకుందురే!
వచ్చిన మేటిశిష్యుఁడవు నాకడ కీ విటు రాకయున్న చోఁ
జెచ్చెర శాప మిచ్చియె నశింపఁగఁ జేయుదు సుమ్ము మిమ్ములన్.

(క॥ "పురుషుండర్థమునకు" అను వెనుకపద్యము చదువును)

ధర్మ—(అంజలి ఘటించి ఉ॥ "కోరుట కేమియున్న యది" అను వెనుకటి పద్యము
చదువును)

క॥ తధ్ధయు ననుగ్రహిమ్మన, విద్దియ నేర్పితిని నేఁడు వీరులమై మీ
రుద్ధతి నేర్చినవిద్దియ, లద్దిరె! మీమీఁదఁ జూపు టది సైఁపఁదగున్.

ఇఁక నొకమనవి (చెవిలోఁ జెప్పును)

ద్రోణు—(చిఱునవ్వుతో)

ఉ॥ న న్నెదిరింపఁగాఁ దగిననాయకుఁ డీభువనత్రయమ్మునన్
సున్న వధించు టింక నెటు చొప్పడు! జాపము మత్కరంబునం
దున్నపు డీపనిన్ సలుప నోపుట రుద్రునకేని గాదు నీ
యున్నతి గోరునాకు నిపు డొప్పు నుపాయము సెప్పి పంపుటల్.

ఏను వినరానిమాట వింటినేని యస్త్రసన్న్యాసంబు గావింతు దానిం జెప్పువాఁడు
సత్యభాషా పారీణుండు గొండై యుండవలెను.

క॥ ఎందులకు గోరెదవు గో, విందుఁడు నీపట్టఁ గలఁడు వెఱ్ఱిపడకు మీ
చందం బయాశస్కర మగు, నెందును విజయంబు మీక యేర్పడి యుండెన్.

ధర్మ—(వినయముతో) దేవరయాశీర్వచనము శిరసావహించితిని. నమస్కారము సెలవిండు, మఱియుఁ గృపాచార్యులను మేనమామ యగు మద్రభూపతినిం గూడ దర్శించి వారలయనుజ్ఞ వడసి యరిగెదను.

ద్రోణు—(తనలో) ఇతఁడు కడునుపాయశాలి. రాజనీతిధురంధరత్వమునఁ గృష్ణుని తరువాత నితనినే చెప్పవలయును. కృపునింగూడ నథోపాయం బన్నుగ నలయు ననియు శల్యునికిఁ గర్ణ సారథ్యంబు ద్రోగ్గలదని యెఱిఁగిన వాఁడు గావున నప్పట్లఁ దోఁచినసాయం బొనరుపు మనియుం గోరఁ దలం పుదయింపఁ బోలు నందులకై యరుగుచున్నాఁడు. ఔరా ధర్మము అగుఁగాక యెట్లును ధర్మమే జయించఁ గలదు, (ప్రకాశము)

ఉ॥ నీమదిఁ గల్గువాంఛితము నీ కొక యింత యెఱింగినాఁడఁ జో
ద్యోమహితాత్మ! గౌతముని గొప్పదు మృత్యువు నీపయిన్ దయన్
గోమలచిత్తుఁ డాతఁ డది గోరినమున్ సమకూర దూరకే
నేమిటి కీప్రయత్న! మిఁక నేఁగి సమీకము నిర్వహింపుమా.

ధర్మ—సర్వజ్ఞుల రగుతా మెఱుఁగని ధర్మములు లేవుకదా!

ఉ॥ అమ్మహితాత్ముఁ డట్టి డని యాత్మ నెఱుంగక కాదు శాస్త్రధూ
ర్వ్యమ్మగుఁగాన నొజ్జ యగునయ్యనఘున్ బ్రణమిల్లి యాజ్ఞ యా
కిమ్మని వేఁడి దీవనల నిట్టులె కైకొని యేగువాఁడ ద్రో
హమ్మది యొజ్జపట్టున జయమ్మగునే! తగునే! కృతఘ్నతన్.

ద్రోణు—అట్లయిన నట నేఁగి రమ్ము. (ధర్మజభీములు నిష్క్రమింతురు)

ధర్మ—(మరలఁ బ్రవేశించి తనలో) ఇక్కడికి గురుజనంబుల నెల్ల నారాధించి వారి యాశీర్వచనముల్ బడసితిని ఇఁకఁ గడమయేమున్నది! (యోజించి) ఇట్లగుఁ గాక యుపాయములలో నెల్లఁ దృతీయోపాయము విజయావహమని రాజనీతిధురంధరులు వచింతురు కావున నందులకై గూడ యత్నించి చూచెదఁ గాక (ప్రకాశముగా బిగ్గరగా) ఓ కౌరవపక్షపాతులారా!

శా॥ నాకై యల్లసుయోధనున్ దొడరుసన్నాహంబు వాటించు వా
రీకౌరవ్యబలమ్మునందుఁ గలరే! యెవ్వారలే నన్నుఁ జో
నీకాల మ్మది దాఁటనీకుఁ డిపుడే యేతెండు నావెంటలో
కైకత్రాణధురీణుఁడైన హరిపర్యాదన్ గనం జింపుగన్.

యుయుత్సుఁడు—(ప్రవేశించి)

శా॥ అన్నా! యే నిదె వచ్చుచుంటి భవదీయం బైనపక్షంబు చే
రన్నాకిష్టము మెండు నీ కయి రిపువ్రాతంబు మ్రొందింతు రా
జన్నీవంటిమహానుభావునకునై జీవంబు వో నాడినన్
దన్నున్ మెచ్చెద రెల్లవారు పురుషార్థం బింత కొం డుండునే.

క॥ అవె నా స్వార్థంబులు నీ, యవి చే నీవాఁడ నీకు వాహావమునఁ దో
డవుటకు నోఁచినమాటక, భవ మతిపూతంబు సర్వవంద్యం బధిపా!

ధర్మ—(సబహుమానముగాఁ గౌఁగిలించికొని)

తే॥ గీ॥ తమ్ముఁడా! రమ్ము పాండుపుత్రకులపంచ,
తను దొలంగింపు మార్గరు తనయులింకఁ
గుంతికిని బాండునరపాలునకుఁ గటంచుఁ
జెప్పికొని లోక మిది సంతసించుఁగాక.

(ఇరువురును నిష్క్రమింతురు)

ద్రోణు—(తనలో) ఈధార్తరాష్ట్రులలో నెల్ల నీయుయుత్సుఁడే శేషించువాఁడు, వీని యెడల శ్రీకృష్ణుఁడు సోదరభావము ననుగ్రహించుఁగాక! (చూచి) ఓఁ డెందులకో నాదిక్కు చూచుచున్నాఁడు. (నిష్క్రమించును.)

కృష్ణ—(ప్రవేశించి) ఉపాయశాలి యగు ధర్మజుఁడు విజయసాధనంబులఁ జక్కఁగ సంగ్రహించినాఁడు, కాని కర్ణుఁడు వీరింబలె నే నెంత యత్నించినను నుంతైనఁ జోటిచ్చినవాఁడు కాఁడయ్యె: ఇటీవల భీష్ముఁడు తన్ను గరథులలోఁ జేర్చనమికోపమున నతఁడు యుద్ధమొనరించు దినములలోఁ దాముదాసీనుఁడై చూచుచుండుట కేర్పఱచుకొన్నట్లు వినియుంటిమి కావున నతని నెట్లైన నెఱిచి యీపక్షమున కీదినములలోఁ జేర్చికొంటిమా! యితనిచేఁ గౌంతేయులకుఁ గురుబలము నశించుననుటకించుకయు సందియము లేదు (యోజించి) కాని దుర్యోధనుఁడే తానుగాఁదలంచునటుఁ దీపన్నుఁగడకు సమ్మతింపఁడు (తలపంకించి) అగుఁగాక "యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్ర దోషః" (పరిక్రమించుచు.)

కర్ణు—(ప్రవేశించి) ఓ సేనాధిపతులార! యోధులార!

చ॥ శర భయవారి గాని [illegible] స్వామి భీతిమైఁ
[illegible] గాని [illegible] గాని త
త్పుత్రుల [illegible] గాని శిరోనతిఁ గాని విర్థయుక్
[illegible] పోఁటు [illegible] వారలందురుక్

కృష్ణుడు—([illegible]) [illegible]

కం॥ నీ పుత్త్రరథములోన ము, రన్న తనయుండు చేర్చ రోషించితి వెం
చు న్నిన్న విని గనక్, జిష్ణు! మన్నిని కౌరవగ్రాజ్ఞు
చ॥ జరిగినదాని కేమి! [illegible] నిత్రోవ [illegible] మారకే
యురయుట [illegible] వంతునకు పాలమునఁ గడు సిగ్గు గాక
కరివిజయమ్ము [illegible] నొదరి [illegible] లౌను నీ
కరి యగు భీష్ముని [illegible] దొరనట్టులు [illegible] జనుదెంతువే [illegible]
ఉ॥ ఇంతటఁ దప్ప దెల్లొకటి యుద్ధియౌ లే దిక భీష్ముమీ [illegible]
క్రాంతిని నీవు మాపుటకుఁ; గయ్యము మీ కొటు సంఘటించు: నీ
స్వాంతమునందు సుంగ గనుమయ్య! ధనంజయ తుల్య విక్రమ దు
శ్చింతమఁ [illegible] సయిరించుట యెట్టు మానికిన్.
క॥ గాంగేయుఁడు వచ్చెడిఁ దాఁ, [illegible] గాంగేయులకుఁ దోడు గ మ్మిటు నవా
ప్పం గంటి వేని బుణవిము, క్రిం గందువు తల్లి వట్టి; దీటును బగయుక్.

కర్ణుడు—(తనలో) ఓరా! యీకృష్ణుఁ డెంతటి [illegible].
ఉ॥ ఏ నలభీష్ముచేఁ బడిన నీతని [illegible]; యుద్ధ [illegible] డ
క్షిణి [illegible] జేసి దానిక్
వీనికి సంబరం బెలే! వని వేదముగాఁ దలపోచ నొక్క! యే
మైనను [illegible] వర్ణుఁడు [illegible] సౌరుక్ వధించు [illegible].
(ప్రకాశము)
ఉ॥ [illegible] వుత్తరం [illegible] చెప్పెద [illegible] మున్న మొన్న, [illegible]
[illegible] చెల చోప్పడెకి! [illegible] దూలరో! [illegible]
[illegible]! నీశరీరము [illegible] తీని; కే
[illegible] లోపగించినను బాగిరా యున్నద [illegible] భీష్ముపై

క॥ భీష్ముండు వైరథర, [illegible] దరతంబు గెలువఁడె మీమీ
యుద్ధ్యరులెల్ల, వలయు, భీష్ముండుం [illegible] బూడె చేసిపథంబిక్.

కృష్ణుడు—(ఏకాంతముగా)

తే॥ గీ॥ నేఁడు మొదలు భీష్ముఁడు [illegible], [illegible] కర్ణులును గలసి
వచ్చినను [illegible], కృష్ణుఁడవ [illegible] మంతరయితేఁగి [illegible]
ని [illegible] పార్థ [illegible] చేయఁ దలఁచి [illegible] ప్రియాత్మ
నీయంత [illegible] దక్క నొరు లెఱుంగరు [illegible]
యు వివరించి [illegible], ఇంక [illegible]
[illegible].

(భరత వాక్యము)

మ॥ కలుగుంగాక [illegible] దక్క [illegible]
[illegible] ధర్మ [illegible]
[illegible] భారత [illegible] కావ్యంబు [illegible] నాటకం
బులునై [illegible] నాటకశాలయందు [illegible].

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది శ్రీ శంకర [illegible] విద్వత్కవి బాలకలానిధి
బాలసరస్వతి [illegible] తిరుపతి వేంకటేశ్వరులచే
రచియింపఁబడిన శ్రీ పాండవోద్యోగమునందు
షష్ఠాంకము.

సంపూర్ణము.

శుద్ధపత్రము.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	6	మాందు	మందు
2	10	ఝుర	ఝూర
5	17	కరు	కరు
7	18	శాను	శాను
11	14	ఋతం	యుట
14	18	సహాయ	సమయ
14	17	ల్యాడడం	ల్యార
14	19	వాక్రిత్కాన	వాకిర్వ
14	27	నారకు	పారితు
15	10	నిరశ్రించి	నిరసించి
16	8	మఘు	నఘు
17	4	చెను	చెదను
18	11	దొంగరిక	దొంగతేక
20	6	మాన	మానపు
20	21	యొక్కటి	యొక్కటి
21	1	[illegible]ంచి	గ్రాంచి
22		[illegible]ంచనుండా	కొన్న చనుచాం
22	[illegible]	కలిక	కలిక్
23	[illegible]	ముతే	ముతె
27	[illegible]	విఅచి	వితిచి
32	[illegible]	యొచ్చటి	యొచ్చటి
34	[illegible]	లక్షుల	లక్షణ
36	[illegible]	యుతం	యుతం
40	[illegible]	జాలదు	జాలుదు
40	[illegible]	బుగు	బులగు
40	[illegible]	అబి	అంబి
40	[illegible]	శాఖ	శాఖ
48	[illegible]	తిమో	తిమొ
48	[illegible]	మేమి	మేము
43	[illegible]	ద్వగ్గవ	దగ్గద
[illegible]	[illegible]	నిష్ఠా	నిష్ఠా
[illegible]	[illegible]	కొదువ	కొదవ
71	24	ప్రోత్క	గోలిక
77	2	సురులు	సురలు

END OF
TITLE